# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 20, 2012

పదహారవ సమావేశము, సంపుటము IV, నంబరు. 18

ఖరనామ సం. ఫాల్గుణ బ. 13

**TUESDAY, THE 20TH MARCH , 2012**

**SIXTEENTH SESSION, VOLUME IV, NO.18**

**30 PHALGUN, 1933 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

శ్రీ టి.బి. జయచందర్

శ్రీ ఎస్. దుర్గాప్రసాద్

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్‌కుమార్

**మార్షల్** ః శ్రీ సి.హెచ్.వి. శెట్టి

**చీఫ్ రిపోర్టర్** ః శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## మంగళవారం, మార్చి 20, 2012

## విషయ సూచిక

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

3. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.

4. ఎక్సైజు పాలసీపై ఎసిబి దాడుల గురించి లఘుచర్చ.

5. శ్రీ సి. రామచంద్రయ్య సభానాయకుడుగా ఎన్నిక – అభినందన.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, మార్చి 20 వ తేది, మంగళ వారం**

**పదహారవ సమావేశపు పద్దెనిమిదవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR. CHAIRMAN: The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu and others regarding need to solve the long pending problems of Municipal workers, implementing the orders issued in their favour, payment of wages through 010 head of Account and job security has been disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about the problems of handicapped people in the State like enhancement of pensions etc, has been disallowed.

The third and last adjournment motion notice given by Sri Vitapu Balasubrahmanyam Garu regarding need to discuss about the increase of the age of superannuation to the professors who are working in Universities and also to implement the U.G.C. instructions has also been disallowed.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, విటపు బాలసుబ్రహ్మణ్యం గార్లు తాము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసుల మీద మాట్లాడే అవకాశం ఇవ్వాలని తమ, తమ స్థానాలలో నిలబడి కోరసాగారు)

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలనీ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కారం చేయాలంటూ చాలా పెద్ద ఎత్తున వేలాది మంది కార్మికులు "ఛలో అసెంబ్లీ" కార్యక్రమాన్ని ఈరోజు చేపట్టడం జరిగింది. వారు ప్రధానంగా చేస్తున్న డిమాండ్లు ఏమిటంటే.. 263 జీవోను పునరుద్ధరించి వారి వారసులకు ఉద్యోగవకాశాలు కల్పించాలనీ, '010' పద్దు క్రింద నెలవారీగా వేతనాలు చెల్లించాలనీ, యూనిఫార్మ్స్,బూట్లు, మూతికి కట్టుకునేటటువంటి గుడ్డలు ఇవ్వాలనీ, చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో పనులు చేస్తున్నాం కాబట్టి కనీస సౌకర్యాలను కల్పించాలనీ ఈరోజు వారు ధర్నా చేయడం జరుగుతుంది. దీని మీద ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. వారికి కనీస వేతనాలను ఇచ్చేందుకు కాని, పి.ఎఫ్., ఈఎస్ఐ వంటి సౌకర్యాలను అమలు జరిపించేందుకు ప్రభుత్వం జారీ చేసినటువంటి జీవోలనైనా కనీసం పకడ్బంధీగా అమలుజరపమని వారు చాలా పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరుగుతోంది. హైదరాబాద్ నగరంతో సహా, కార్పోరేషన్లు, మున్సిపాల్టీలకు చెందిన కార్మికులందరూ ఇక్కడకు వచ్చి వారి యొక్క దీన స్థితిని వివరించుకోవడం జరుగుతోంది. ప్రభుత్వం

సానుకూలంగా స్పందించి వారి యొక్క సమస్యలు చర్చించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనీ, ఈ వాయిదా తీర్మానాన్ని చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: (addressing Sri Jalli Wilson). You please come under Rule 70.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) ః అధ్యక్షా, బహుశా రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులందరూ ఈరోజు ప్రదర్శన చేస్తున్నారు. పదవీ విరమణ వయస్సును పెంచాలనేది వారి ప్రధానమైన డిమాండ్. పదవీ విరమణ వయస్సును పెంచితే తప్ప, 2006 వ సంవత్సరం నుండి 2009వ సంవత్సరం వరకు రావలసిన యూజిసీ బకాయిలు వచ్చే పరిస్థితి లేదు. పదవీ విరమణ వయస్సును పెంచితే తప్ప బకాయిలను చెల్లించడానికి కావలసిన మొత్తాన్ని విడుదల చేయం అని కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును పెంచితే రు.800కోట్లు ఇస్తామని కేంద్రప్రభుత్వం చెబుతోంది. వారి పదవీ విరమణ వయస్సును పెంచనందువల్ల ఈ రు.800కోట్లను మనం పోగొట్టుకోవడమే కాకుండా, వాళ్లకు బకాయిలు కూడా రానటువంటి పరిస్థితి కనపడుతోంది. ఇది చాలా బాధాకరం. దీనిమీద ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటివరకు మూడు సార్లు కూర్చున్నది కాని ఇంకా ఎటువంటి నిర్ణయం జరగలేదు. దీనివల్ల అధ్యాపకులు చాలా ఆందోళనకు గురవుతున్నారు. వాళ్లు రిటైరైన తరువాత, ఆ ఖాళీలను భర్తీ చేయడం లేదు. ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు కాబట్టి పదవీ విరమణను పెంచడానికి, యూజిసీ స్కేల్స్‌కు సంబంధించి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించడానికి ఒక చర్చ ఈ సభలో జరగాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Seetaramulu garu.. you have given the notice of Adjournment Motion. నిన్న రామయ్య గారు రూల్ 70 క్రింద ఇచ్చినప్పుడు దీనిని హౌస్ డిస్కస్ చేసింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, నిన్న కేవలం హాస్టళ్లపై కాన్‌సెంట్రేషన్ చేయడం జరిగింది. ఈరోజు వికలాంగులందరూ కలిసి "ఛలో హైదరాబాద్" కార్యక్రమం పెట్టుకున్నారు. దాదాపు 1.40లక్షల మందిని వికలాంగులుగా అనర్హులంటూ పెన్షన్లు రద్దు చేశారు.

శ్రీ వట్టి వసంత కుమార్ ( ఉంగుటూరు )ః అధ్యక్షా, తమరికి తెలుసు. The subject that was discussed once during the Session, cannot be taken-up again in that particular Session. మనం ఒకే సబ్జక్ట్‌పై ఇలా రోజులు తరబడి మాట్లాడుకుంటే ఎలా? తమరు అనుమతిస్తే మాట్లాడటానికి మాకేమి అభ్యంతరం లేదు. But, this is not the procedure. నిన్ననే ఈ హౌస్‌లో వికలాంగుల గురించి చర్చ జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ ః వికలాంగులు, బెగ్గర్స్ గురించి కూడా నిన్న చర్చ జరిగింది.

SRI VATTI VASANT KUMAR: Sir, again, coming through the Adjournment Motion on the same issue is not proper.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, దాదాపు 50వేల మంది వికలాంగులు ఈరోజు జరుగుతున్న ధర్నాకు హాజరవుతున్నారు. వారి చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవి. చర్చకు అనుమతించకపోయినా కనీసం మెన్షన్ చేయడానికైనా అవకాశం ఇవ్వండి.

శ్రీ వట్టి వసంత కుమార్ ః అధ్యక్షా, నిన్న వికలాంగుల సమస్య గురించి అందరూ మాట్లాడారు. ఈరోజేమో మరల హాస్టళ్లలో వికలాంగులు, స్కూళ్లలో వికలాంగులు, కాలేజీల్లో వికలాంగులంటూ డిస్కస్ చేయడమనేది భావ్యం కాదు కదా. Sir, I am leaving it to your discretion.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, నేను చేసేది మెన్షన్ చేయడమే కదా. కనీసం మెన్షన్ చేసే అవకాశం ఇవ్వకపోతే ఎలా? పైగా వికలాంగుల గురించి ఎన్ని రోజులు మాట్లాడినా తప్పు కాదు. ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న 10 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చి ఇప్పుడు 1.40లక్షల మంది అనర్హులంటూ పెన్షన్లను రద్దు చేశారు. ఒక కన్ను లేకపోతేనే 40 శాతం అంగవైకల్యత క్రిందకు రాదని దాదాపు 1.40మందికి పెన్షన్లను రద్దు చేయడం జరిగింది.

శ్రీ కె. పార్థసారథి ( పెనమలూరు ) ః అధ్యక్షా, రద్దు చేశారనడం తప్పు. ఎవ్వరికైనా అర్హత ఉండి, నిబంధనలకు విరుద్ధంగా రద్దు చేస్తే చెప్పమనండి. క్వాలిఫైడ్ డాక్టర్లతో ఏర్పాటు చేయబడిన టీమ్ "సదరమ్" వెరిఫై చేసి వాళ్లకు సర్టిఫికేట్ ఇస్తున్నారు.

శ్రీ మహ్మద్ జాని ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, రోజూ ఈ విధంగా హౌస్ ఉంటే ఎలా? రోజూ వాళ్లకే అవకాశం ఇస్తే ఎలా? ఇంకా మాట్లాడవలసిన మెంబర్స్ చాలా మంది ఉన్నారు. ఇక్కడ మంత్రులు కూడా ఉన్నారు. కారణాలు మేము కూడా చూపిస్తాం. చర్చిస్తారా?

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, 10లక్షల మంది వికలాంగులున్నారు.

శ్రీ మహ్మద్ జాని ః అధ్యక్షా, రోజూ ఈ విధంగా ఉంటే, సభ జరగదు. ఏదైనా ముఖ్యమైన అంశం ఉంటే మాట్లాడాలి. రూల్ ప్రకారం రమ్మనమండి. చర్చిద్దాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : (శ్రీ మహ్మద్ జాని గారిని ఉద్దేశించి) సమస్యలున్నప్పుడు చర్చించాలి కదా.

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క మినిట్...

శ్రీ మహ్మద్ జాని : అధ్యక్షా, సమస్య వాళ్లే ఇస్తారు. వాళ్లే చర్చిస్తారు. వాళ్లకే అవకాశం ఇస్తారు.

మిస్టర్ ఛైర్మన్ : జాని గారు కూర్చొండి. ఈరోజు ప్రొసెషన్ ఉందని అంటున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మా విజ్ఞప్తి ఏమిటంటే.. 10 లక్షల మంది వికలాంగులకు ఎన్నికలప్పుడు ఈ ప్రభుత్వమే పెన్షన్లు ఇచ్చింది. ఇప్పుడు 1.40లక్షల మందిని అనర్హులంటూ తొలగించారు. తీసివేసిన వాళ్లలో మరల 80వేల మంది అర్హులంటూ, న్యాయమే, పెన్షన్ ఇవ్వాలని చెప్పారు. ఆ మాట అని దాదాపు పది నెలలు దాటినా వాళ్లకు పెన్షన్లు ఇవ్వడం లేదు. ఇలాంటి విషయాలు చర్చించకపోతే ఏమి న్యాయంగా ఉంటుంది?

మిస్టర్ ఛైర్మన్ : రైట్ సర్.

వట్టి వసంత కుమార్ : సీతారాములు గారిని ఉద్దేశించి.. నిన్న వికలాంగుల మీద జరిగిన చర్చలో మీరు పాల్గొన్నారు. మరల ఈ రోజున ఫ్రెష్‌గా ఏదో మాటర్‌ను తెచ్చుకున్నాను. మాట్లాడతాను అంటే ఎలా? There is a set procedure to run the House. మనకు సభలో కొన్ని ప్రొసీజర్లు, పద్ధతులు, ప్రాక్టీసులున్నాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సర్, ఇది వికలాంగుల సమస్య.

వట్టి వసంత కుమార్ : సీతారాములు గారిని ఉద్దేశించి.. నేను కాదనడం లేదు. నేను చర్చించవద్దని అనడం లేదు. ప్రొసీజర్ ప్రకారం పోవాలి.

MR. CHAIRMAN: I agree with you. ఏదో ప్రొసెషన్ ఉంది. I want to bring the attention of the House to this issue. సీతారాములు గారూ.. మీరు ఏదో కథలు చెప్పితే వీళ్లంతా వినడానికి వచ్చారా? దయచేసి కూర్చోండి. No, I do not agree that to draw the attention of the House,

this Adjournment Motion notice has been given. అదేదో కట్టలు పట్టుకొని తీసుకువచ్చి రోజుల తరబడి చదివితే ఎలా? వాళ్లు చదవలేరా? మెన్షన్ చేసి వదిలేస్తే చాలు. నీవు ఏదో డిటైల్డ్‌గా పోతే ఎలా? There is a limit for everything. You are testing the patience of the other Members…the Members are also not with you today…

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మీతో గొడవ పడేది కాదు. 40, 50వేల మంది ఈరోజు ధర్నా చేస్తున్నారు.

MR. CHAIRMAN: (Addressing Sri Cherupally Seetha Ramulu) You have not learnt anything during past four years.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మెన్షన్ చేసి వదిలేస్తాను. డిమాండ్స్ వరకు చెప్పి వదిలేస్తాను.

మిస్టర్ ఛైర్మన్ ః మరల డిమాండ్స్. I have to comment on you. Please do not go into the discussions….You are wasting the time of the House…

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, రద్దు చేసిన వికలాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలి. దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ పెన్షన్ మంజూరు చేయాలి. వికలాంగులకిచ్చే పెన్షన్‌ను రు.500ల నుండి రు.1500లకు పెంచాలి. వైకల్య శాతాన్ని 40 నుండి 30శాతానికి తగ్గించాలి. వికలాంగులకు రు.30వేల సబ్సిడీతో రుణాలిస్తామని ముఖ్యమంత్రి గారు గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలి. రాష్ట్రంలో వికలాంగులందరికీ సదరం సర్టిఫికేట్లు ఇవ్వాలి. ప్రతి వికలాంగుని కుటుంబానికి అంత్యోదయ కార్డు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన విధంగా ఇవ్వాలి. స్థానిక సంస్థలలో వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ఆర్టీసీ మెట్రో, హైటెక్ బస్సులలో వికలాంగుల బస్సు పాసులను అనుమతించాలి. వికలాంగుల కార్పోరేషన్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి.

శ్రీ మహ్మద్ జాని ః అధ్యక్షా, సీతారాములు గారు చెప్పిన డిమాండ్లపై రూల్స్ కమిటీ అధ్యక్షునిగా మీరు ప్రొసీజర్ చూడండి. సభ్యునికి కావలసింది ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్ ః జానీ గారూ. నేను చెప్పాను. ఆయన ఫ్లోర్ లీడర్. ఆయన వినడు. చెప్పినా అర్థం కాదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః (శ్రీ మహ్మద్ జాని గారిని ఉద్దేశించి) మీకు ఇంత ఆగ్రహం వస్తే ఎలా? ఈ డిమాండ్లు న్యాయమా? కాదా మీరే ఆలోచించండి?

మిస్టర్ ఛైర్మన్ ః దయచేసి అందరూ కూర్చోండి. సీతారాములు గారూ.. ఈ నాలుగు సంవత్సరాలలో మీరు నేర్చుకున్నది సున్నా. You are testing the patience of the Members. ఎందుకండీ? ప్రొసీజర్ తెలియదు. ఊరికే వచ్చి పోతున్నామంటే ఎలా?

శ్రీ వట్టి వసంతకుమార్ ః అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ ః వసంత కుమార్ గారూ.. చెప్పవలసింది నేనే చెప్పాను కదా. ఇది చాలదా?

MR. CHAIRMAN: Now, we will proceed with the questions.

శ్రీ వట్టి వసంతకుమార్ ః అధ్యక్షా.. మొదటి ప్రశ్నకు సంబంధించి రెవెన్యూ మంత్రి గారు అక్కడ మీటింగ్‌లో ఉన్నారు కాబట్టి దీనిని తరువాత చివరిలో టేకప్ చేయమని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, we will take-up the 2nd question.

## మాధ్యమిక పాఠశాలలలో బోధనేతర సిబ్బంది

ప్రశ్న నెం.6114(68)

సర్వశ్రీ బాలసుబ్రమణ్యం విటపు, కె.ఎస్. లక్ష్మణ రావు, కచ్చా జార్జి విక్టర్, ఎం.ఎల్.సీలు,

గౌరవనీయులైన మాధ్యమిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మాధ్యమిక పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది కోసం సిబ్బంది విధానం ఏదైనా ఉన్నదా; అయితే ఆ వివరాలేమిటి;

ఆ) పలు మాధ్యమిక పాఠశాలల్లో అనేక బోధనేతర సిబ్బంది పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఎప్పటిలోగా వాటిని భర్తీ చేయడమవుతుంది?

**గౌరవనీయులైన మాధ్యమిక విద్యాశాఖ మంత్రి (శ్రీ కె. పార్థసారధి)**

అ) అవునండీ.

| పాఠశాల సామర్థ్యం | సిబ్బంది విధానం |
|---|---|
| 500 లోపల | 1 క్లర్కు<br>1 ఆఫీసు సబార్డినేటు |
| 500-1000 | 2 క్లర్కులు<br>1 ఆఫీసు సబార్డినేటు |
| 1000-1500 | 3 క్లర్కులు<br>1 ఆఫీసు సబార్డినేటు |

| | |
|---|---|
| 1500 పైబడి | 4 క్లర్కులు<br>1 ఆఫీసు సబార్డినేటు |

------------------------------------------------------------

ఆ) అవునండీ.

ఇ) ఆర్థిక (ఎస్ఎంపిసి) శాఖతో సంప్రదించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలను వీలైనంత త్వరలో తీసుకోవడమవుతుంది.

అంతేగాక, జిల్లా పరిషత్ / మండల పరిషత్ పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేసేందుకు పంచాయతీ రాజ్ శాఖ అవసరమైన చర్యలను చేపడుతుంది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మేము బోధనేతర సిబ్బంది అని అంటే క్లర్క్‌లను, సబార్డినేట్ ఉద్యోగులనే తీసుకున్నారు కాని స్వీపర్‌ను కాని, వాచ్‌మెన్‌ను కాని మంత్రి గారు పరిగణలోకి తీసుకోలేదు. అంటే వీళ్ల అవసరం లేకుండానే పాఠశాలలు నడుస్తాయా? నేను స్పష్టంగా, బోధనేతర సిబ్బందికి ఏమైనా విధానం ఉందా అని అడిగితే.. నాన్-టీచింగ్ స్టాఫ్‌లో క్లర్క్, ఆఫీస్ సబార్డినేట్ ఉంటే చాలు, వాచ్‌మన్ కాని, స్వీపర్ కాని ఉండనక్కరలేదనే విధంగా సమాధానం ఇస్తే, ఇక ఆ పోస్టుల భర్తీ గురించి మేము అడిగేది ఏముంటుంది? రాష్ట్రంలో ఉన్న హైస్కూళ్లలో కనీసం 10శాతం హైస్కూళ్లలోనైనా ఈ పద్ధతి ప్రకారంగా నాన్-టీచింగ్ స్టాఫ్ ఉందా అని అడుగుతున్నాను. లేదు. పాఠశాలలకు కంప్యూటర్లు, ఇంకా చాలా చాలా వస్తువులు ఇస్తున్నారు. వాటికి సెక్యూరిటీ కావాలి కదా. చాలా మంచిగా స్కూళ్లను రూపొందింపచేసే ప్రయత్నం చేస్తున్నారు. మంచిదే.

ఇప్పుడున్న పరిస్థితులలో ఈ పోస్టులను భర్తీ చేస్తారనే ఆశ కూడా మాకు లేదు. కనీసం అవుట్‌సోర్సింగ్ పద్ధతిలోనైనా, కంట్రాక్ట్ పద్ధతిలోనైనా ప్రతి హైస్కూల్‌కు ఒక స్వీపర్‌ను, ఒక వాచమన్‌ను, గంట కొట్టే దానికి అటెండర్‌ను ఇవ్వండని కోరుతున్నాం. ఆడపిల్లల స్కూళ్లలో శుక్రవారం పూట వాళ్లు ఏదో డ్రస్ వేసుకొని వచ్చి చీపురు పట్టుకొని మొత్తం స్కూల్‌ను ఊడ్చాలంటే ఈరోజుల్లో అది జరిగేదేనా? దయ ఉంచి దీనిని పరిశీలించండి. చాలా పెద్ద, పెద్ద వాటికైతే ఈ ప్రభుత్వం ఖర్చు పెడుతుంది కాని, చాలా చిన్న, చిన్న వాటికి ఖర్చు పెట్టకపోవడం వల్ల స్కూళ్లలో చాలా ఇబ్బంది అవుతుంది. ఏదో ఒక

పద్ధతిలో వచ్చే విద్యా సంవత్సరం నుండైనా సరే నాల్గవ తరగతి ఉద్యోగిని నియామిస్తామనే హామీని మంత్రి గారు స్పష్టంగా ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. పార్ధసారధి : అధ్యక్షా, మా దగ్గర రెండు కేటగిరీల స్కూళ్లు ఉన్నాయి. ఒకటి ప్రభుత్వ పాఠశాలలు, రెండు, లోకల్ బాడీస్ స్కూళ్లు. లోకల్ బాడీస్ స్కూళ్లలో టీచర్లకు సంబంధించి యూనిఫైడ్ సర్వీసుల గురించి ఇంకా కోర్టులో కేసులున్నాయి. నాన్-టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించిన సబ్జెక్ట్ ఇంకా మాకు బదిలీ కాబడలేదు. అవ్వన్నీ కూడా పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ క్రిందనే ఉన్నాయి. తరువాత, నాన్-టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించి మొత్తం 17,869 ఖాళీలున్నాయి. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 534వరకు ఖాళీలున్నాయి. వీటిని త్వరలో భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికే ఈ విషయంపై ఆర్ధిక శాఖకు నోట్‌ను కూడా పంపించడం జరిగింది. తప్పకుండా చేస్తాం. వాచ్‌మెన్‌కు సంబంధించి కూడా తప్పకుండా సరైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఉ. 10.20

శ్రీ బి. మోహన్ రెడ్డి ( మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, విద్యాశాఖమంత్రిగారు తగిన చర్యలు తీసుకుంటామన్నారు చాలా సంతోషం. నేను అడిగేదేమంటే - పంచాయతీరాజ్ స్కూల్స్‌కు ఎప్పుడైతే గ్రాంట్ ఇన్ ఎయిడ్ మంజూరు అవుతుందో అప్పుడు హెడ్ మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్స్, పి.ఇ.టిలు, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులు మంజూరు అవుతాయా లేదా తెలియచేయవలసిందిగా కోరుతున్నా ను. మంజూరైతే అవి ఎటు పోయాయి? రిటైర్ అయితే ఆ పోస్టులకు కొత్తవారిని అపాయింట్ చేయరా? ఎవరు స్కూలు శుభ్రం చేస్తారు, ఎవరు బెల్ కొడతారు? కంప్యూటర్లు ఇచ్చారు. కానీ, అవి ఉంటున్నాయా, పోతున్నాయా అనే విషయం తెలియడం లేదు. 6,300 పాఠశాలలకు కంప్యూటర్లు ఇచ్చారు. మరి వాటిని కాపాడుకోవాలి కదా! నైట్ వాచ్‌మెన్‌లు లేకపోతే వాటిని ఎవరు కాపాడతారు? 500 గానీ, 1000 మంది గానీ పిల్లలు ఉంటే ఒక సబార్డినేట్ క్లర్క్‌ని ఇస్తామని అన్నారు. ఇన్ని స్కూల్కులో ఏ ఒక్కళ్లన్నా ఉన్నారా? రిజల్ట్స్ రాకపోతే టీచర్లను విమర్శిస్తారు గానీ, ఈ విధంగా పాఠశాలల్లో కనీస అవసరాలు ఉండవు. గతంలో ఇదే విషయం చర్చకు వస్తే పంచాయతీరాజ్ మంత్రిగారు, ఆర్ధిక శాఖా మంత్రిగారిని కలిశామన్నారు, మాట్లాడుతామన్నారు గానీ ఇంతవరకూ ఒక్క పోస్టుకూడా మంజూరు అవలేదు. ఈ విధంగా ఉంటే పాఠశాల పరిపాలన ఏవిధంగా నడుస్తుందో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారి దృష్టికి రెండు విషయాలు తీసుకురాదల్చుకున్నాను. మొదటిది - హైస్కూల్స్‌లో బోధనేతర సిబ్బందిని రేషనలైజేషన్

చేయవలసిందిగా కోరుతున్నాను. కొన్ని చోట్ల ఎక్కువగా ఉన్నారు, కొన్ని చోట్ల తక్కువగా ఉన్నారు దానిని రేషనలైజేషన్ చేస్తారా? రెండవ విషయం ఏమిటంటే – స్పష్టంగా వాచ్‌మెన్‌లు, స్వీపర్లకు సంబంధించి ఔట్ సోర్సింగ్‌లోనైనా సరే నియామకం చేయాలనీ, అందుకు స్పష్టమైన హామీ ఇవ్వాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : మంత్రిగారు సమాధానంలో నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి చెబుతూ, 1500 పైబడి ఉన్నప్పుడు 4 క్లర్కులు 1 ఆఫీసు సబార్డినేటు అని చెప్పారు. మాకు ఈ రేషియో ప్రకారం అవసరం లేదు, కనీసం ప్రతి పాఠశాలకు ఒక క్లర్కు ఉండే విధంగా ఒక కార్యక్రమాన్ని చేపట్టాలి. పాఠశాలల్లో చాలామంది అటెండర్లుగా రిటైరయిన వారున్నారు. పి.టి.ఎఫ్‌లుగా 15, 20 సంవత్సరాలనుండి ఎలిజిబులిటీ ఉన్నవాళ్లు ఉన్నారు. వారికి కూడా ప్రమోషన్ ఇచ్చినట్లయితే ఆయా వేకెన్సీలను భర్తీ చేసినట్లు ఉంటుంది. పి.టి.ఎఫ్ పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని కోరుతున్నాను. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం తరువాత పిల్లలు తిరిగే పరిస్థితి ఉండడం లేదు. దీనిమీద ఏ కార్యక్రమం చేపడతారో మంత్రిగారిని తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. సుధాకర బాబు ( అసెంబ్లీ ) : ప్రస్తుతం పాఠశాలల్లో ఆయాలు ఉండడం లేదు. గతంలో సరిపడినంతమంది ఆయాలు ఉండేవారు. అప్పుడు పిల్లలు సక్రమంగా పాఠశాలలకు వచ్చేవాళ్లు. ఆయాలే పాఠశాలలను శుభ్రం చేసి పిల్లలను పాఠశాలలకు పిలుచుకువచ్చేవారు. వారి వ్యవస్థ ఎప్పుడైతే రద్దు అయిందో, అప్పుడే పాఠశాల వ్యవస్థ కూడా నాశనం అయింది. ప్రైవేటు ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ఎక్కువయ్యాయి. దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని అడిగేదేమంటే, ఖచ్చితంగా ప్రతిఒక్క స్కూలుకి ఆయాలను ఏర్పాటు చేస్తే పాఠశాలలు శుభ్రంగా ఉంటాయి. కాబట్టి, ఈ విషయాన్ని మంత్రిగారు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.పార్థసారధి ( పెనమలూరు ): అధ్యక్షా, శ్రీ బి. మోహన్‌రెడ్డిగారు గ్రాంట్ ఇన్ ఎయిడ్ గురించి మాట్లాడారు. జి.వో. నెం. 473 ప్రకారం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం జరిగింది. అదనపు పోస్టులు కావాలంటే తప్పకుండా ఆర్థిక శాఖ అనుమతి తీసుకుని దానికి కావలసిన చర్యలు తీసుకుంటాము. తరువాత, మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఎక్కడైనా ఒక్కచోటైనా సరే స్ట్రెంగ్త్ ప్రకారం క్లర్కులు ఉన్నారా అని అడిగారు. దానికి సమాధానం శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు చెప్పారు. ఎందుకంటే కొన్ని చోట్ల ఎక్కువ ఉన్నారు. రేషనలైజేషన్ గురించి తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఈ వేసవి సెలవుల్లో చేస్తాము. లోకల్ బాడీ పాఠశాలల విషయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు మరియు అధికారులతో సంప్రదించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటాము. కంప్యూటర్ల గురించి – ఎవరైతే కంప్యూటర్లను సప్లై చేస్తారో వాళ్ల మీదే ఆ బాధ్యత ఉంటుంది. కంప్యూటర్ పోవాలని నా ఉద్దేశం కాదు. ఒకవేళ కంప్యూటర్ పోతే దానిని రిప్లేస్ చేసే బాధ్యత సంబంధిత కంపెనీపైన ఉంటుంది కాబట్టి దానికి ఇబ్బంది లేదు. వాళ్లే చూసుకుంటారు. వాచ్‌మెన్‌ల విషయానికి వస్తే, ఇప్పటివరకూ

1600 శాంక్షన్డ్ పోస్టులు ఉన్నాయి. మిగిలిన వాటికి సంబంధించి ఆర్థిక శాఖతో మాట్లాడి ఔట్‌సోర్సింగ్ ద్వారా గానీ, ఏ విధంగా చేస్తే బాగుంటుందో చూసి తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఎన్ని పాఠశాలల్లో పోస్టులు ఖాళీలు ఉన్నాయి? ఖాళీలు ఉన్నచోట భర్తీ చేస్తారా అని నేను అడుగుతున్నాను. చాలా పాఠశాలల్లో ఖాళీలు ఉన్నాయి. అందుకని నేను అడుగుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, రేషనలైజేషన్‌కు సంబంధించి మంత్రిగారు పంచాయతీ రాజ్ శాఖను సంప్రదించి చేస్తామన్నారు. కానీ, నెల్లూరు జిల్లా పరిషత్ వారు గతంలో రేషనలైజేషన్ చేయడం కోసం పంచాయతీరాజ్ శాఖవారికి వ్రాయడం జరిగింది. అయితే పంచాయతీరాజ్ శాఖవారు ఇందుకు సంబంధించి విద్యాశాఖ బడ్జెట్‌నుండి వారికి జీతాలు ఇస్తున్నారు కాబట్టి విద్యాశాఖవారే రేషనలైజేషన్ చేసుకోవచ్చు అని క్లారిఫికేషన్ ఇచ్చింది. కాబట్టి, విద్యాశాఖవారు మళ్లీ పంచాయతీరాజ్ శాఖకు వెళ్లనక్కరలేదు. వాచ్‌మెన్‌ల సంగతి, స్వీపర్ల సంగతి మంత్రిగారు చెప్పలేదు. ఔట్‌సోర్సింగ్ ద్వారా తీసుకోండి. ఒకవేళ అందుకు సరిపడా నిధులు లేకపోతే ఆర్.ఓ.ఎమ్ నిధులనుండి తీసుకోండి. ఏదో ఒక మార్గం వెతకండి.

శ్రీ కె. పార్థసారధి: వెయ్యి మంది స్ట్రెంగ్త్ కలిగిన ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 1814 ఉన్నాయి. దాంట్లో కేవలం 25 శాతం పాఠశాలల్లోనే శాంక్షన్డ్ క్యాడర్ స్ట్రెంగ్త్ ప్రకారం లేవు. కొన్ని చోట్ల ఎక్కువ ఉన్నారు. గౌరవ సభ్యులు శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు చెప్పినట్లు ఒకచోట 5, 6గురు ఉన్నారు. మరోచోట అసలు లేకుండా ఉన్నారు. దీంట్లో కొంత ఇబ్బందికర పరిస్థితి ఉన్నది. తప్పకుండా ఈ వేసవి సెలవులలో రేషనలైజేషన్ చేస్తాము. పంచాయతీరాజ్ శాఖ వారు వెలిబుచ్చిన అభిప్రాయం గురించి ఇప్పుడు సుబ్రహ్మణ్యంగారు చెప్పారు. ఆ విషయమై కూడా ఈ వేసవి సెలవులలో రేషనలైజేషన్ చేస్తామని మనవి చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ బి. మోహన్ రెడ్డి, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, శ్రీ కె.ఎస్. లక్ష్మణరావుల నుండి సభకు అంతరాయం)

శ్రీ కె. పార్థసారధి: అధ్యక్షా, వాచ్‌మెన్ క్యాడర్ స్ట్రెంగ్త్ విషయంలో 1620 మంది ఉన్నారు. అందులో ఏవైతే ఖాళీలు ఉన్నారో, వాటిని ఔట్ సోర్సింగ్ ద్వారా వెంటనే భర్తీ చేస్తాము. అడిషనల్‌గా శాంక్షన్ కావలసిన వాటి గురించి, మా సహచర మంత్రి శ్రీ ఎస్. శైలజానాథ్ గారితో మాట్లాడి ఎస్.ఎస్.ఏలో గానీ, ఆర్.వి.ఎమ్‌లో గానీ మరెక్కడైనా నిధులు ఉన్నట్లయితే వాటిని ఉపయోగించుకుని ఔట్‌సోర్సింగ్ ద్వారా ఉపయోగించుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, పంచాయతీ రాజ్ శాఖ నుండి వచ్చిన మెమోని కావాలంటే మంత్రిగారికి నేను చూపిస్తాను, అందులో ఎక్కువ సిబ్బంది ఉన్నచోట నుండి తక్కువ సిబ్బంది ఉన్నచోటకు మార్చడానికి వీలు లేదు, డెప్యుటేషన్‌కు వీలు లేదని అందులో ఉన్నది.

శ్రీ కె. పార్థసారధిః అధ్యక్షా, ఇంతకుముందు సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు జిల్లా పరిషత్ స్కూల్స్‌లో నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ శాఖవారు విద్యాశాఖకు ఇచ్చివేశారని చెప్పారు. దాని బట్టి నేను సమాధానం చెప్పాను. పరిపాలనలో ఇబ్బందివస్తుంది, స్కూలు మెయింటెనెన్స్‌లో ఇబ్బంది ఉంటోంది కాబట్టి, ఒకవేళ పంచాయతీరాజ్ శాఖ ఇచ్చిన మెమో ఆ విధంగా ఉంటే దానిని విత్‌డ్రా చేయించేందుకు సంబంధిత శాఖా మంత్రిగారితో మాట్లాడతాను.

**ఇంజనీరింగ్ విద్యపై కమిటీ**

ప్రశ్న నెం.5973 (57)

సర్వశ్రీ కె.ఆర్. అమోస్, కె.వి.వి. సత్యనారాయణ రాజు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యా వ్యవస్థను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు కమిటి చేసిన సిఫారసుల వివరాలు ఏమిటి; వాటి అమలుకు చేపట్టిన చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి **(శ్రీ సి. దామోదర రాజనర్శింహ)**

అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యకు సంబంధించిన వివిధ అంశాలపై సదరు కమిటీ 29 సిఫారుసులు చేసింది. సదరు సిఫారుసులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

ఉ. 10.30

శ్రీ కె.ఆర్. అమోస్ ( అసెంబ్లీ ): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ఇంజనీరింగ్ కాలేజీలలో మౌలిక సదుపాయాలు మరియు ఇతర సదుపాయాలు లేక మన రాష్ట్ర ంలోని చాలా మంది విద్యార్థులు యితర రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవడం జరుగుతోంది. మన రాష్ట్ర ఇంజనీరింగు కాలేజీల స్టాండర్డ్స్ సరిగా లేకపోవడం వల్ల మన రాష్ట్ర ఇంజనీరింగు విద్యార్థులు విదేశాలు వెళ్లి చదువుకోవడానికి మరియు ఎంప్లాయిమెంట్ విషయంలో కూడా వారు చాలా సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని అనేక రిపోర్టుల ద్వారా తెలుస్తుంది. ప్రామాణిక మరియు నాణ్యమైన విద్యను మన రాష్ట్రంలోని ఇంజనీరింగు కాలేజీలు అందివ్వలేకపోవడం వల్ల మన రాష్ట్ర విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. ఆ కాలేజీలను పరిశీలిస్తే చాలా ఘోరంగా ఉంటున్నాయి. మనం ఫీజు రీఇంబర్స్‌మెంట్ కూడా ఇస్తున్నాము. ఆ డబ్బులు కూడా వృధా అవుతున్నాయి, మిస్యూజ్ చేస్తున్నారు. కాబట్టి మన రాష్ట్రంలోని ఇంజనీరింగు కాలేజీలు విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందివ్వడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆ కాలేజీలలో ఉన్న అన్ని సదుపాయాలను పరిశీలించాలని, అనుభవజ్ఞుల సలహాలు, సూచనలు, రికమెండేషన్స్ వీలైనంత త్వరగా అమలు చేయాలని, వచ్చే అకడమిక్ సంవత్సరంలోగా పై సూచనలు, రికమెండేషన్స్ అమలు చేయడం పూర్తవుతుందా అనే నాప్రశ్నకు సమాధానం తెలియజేయవలసిందిగా ఉప ముఖ్యమంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల ( అసెంబ్లీ ) : అధ్యక్షా, కనీస సౌకర్యాలు కూడా లేకుండా తామర తంపరగా వెలుస్తున్నటువంటి ఇంజనీరింగు కళాశాలల ఆట కట్టించడానికి ఈ అకడమిక్ సంవత్సరం నుంచి క్రొత్త ఇంజనీరింగు కళాశాలలకు ఏ విధమైన అనుమతులు ఇవ్వడం జరగదనే మాట వినపడుతుంది. ఆ విషయం ఎంతవరకూ వాస్తవ మనేది తెలియజేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : అధ్యక్షా, త్రిసభ్య కమిటీ 29 సిఫార్సులు చేసిందని చెప్పారు. ఆ 29 సిఫార్సులకు సంబంధించిన నివేదికను సభలో వెల్లడిస్తే మేము కూడా వాటిపై రియాక్ట్ కావడానికి అవకాశముంటుంది. ఆ నివేదికను ప్రభుత్వం పరిశీలించవచ్చు. సభకూడా దానిపై చర్చించవచ్చు. ఇదేమీ అధికార రహస్యాలకు చెందిన వ్యవహారం కాదు. నేను సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీలో ఉంటూ, వ్యక్తిగతంగా రాష్ట్రంలో పర్యటించి, 100 కాలేజీలను పరిశీలించడం జరిగింది. ఈ కాలేజీలలో స్టాఫ్ పాటర్న్ ఫాలో కావడం లేదనేది ఒక విషయం. మరో విషయమేమంటే, జె.ఎన్.టి.యు ఆధ్వర్యంలో నడుస్తున్న 450 ఇంజనీరింగు కాలేజీలలో 50 కాలేజీలలో పది శాతం కంటే తక్కువగా మంచి ఫలితాలు వస్తున్నాయి. ఒక సంవత్సరంలో 12 నెలలూ పూర్తిగా ఫాకల్టీని పెట్టుకోవడం లేదు. వారికి పేస్కేళ్లు ఇవ్వడంలేదు. బోధనేతర సిబ్బంది రేషియో ఫాలో కావడం

లేదు. ఇండస్ట్రీ పార్టిసిపేషన్ లేదు. కనీస సౌకర్యాలు లేని కాలేజీలు రాష్ట్రంలో చాలానే ఉన్నాయి. ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ పథకం రద్దు చేస్తే చాలా కాలేజీలు మూతపడతాయి. ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ పథకం గురించే చాలా కాలేజీలు బ్రతుకుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో శాసనమండలిలో అనేక మంది అనుభవజ్ఞులైన సభ్యులున్నారు కాబట్టి ఈ సమావేశాలలోనే సభలో ఈ విషయం గురించి చర్చ జరపడానికి ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరమా? నా ఈ ప్రశ్నలకు సమాధానం తెలియజేయవలిసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పద్మరాజు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, సాలీనా మన ఇంజనీరింగు కళాశాలల్లో 3,05,000 మంది విద్యార్థులు చదువుకోవడానికి అవకాశముంది. సుమారుగా మన రాష్ట్రంలో 710 ఇంజనీరింగు కాలేజీలు ఉన్నాయి. మన రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగు కాలేజీలలో అడ్మిషన్స్ ప్రక్రియ ప్రతీ సంవత్సరం ఆలస్యం అవుతున్నందున సుమారుగా 25,000 నుంచి 30,000 మంది ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదువుకుంటున్నారు. మన రాష్ట్ర విద్యార్థులు ఇతర రాష్ట్రాలు వెళ్లి చదువుకోవడానికి అవకాశం లేకుండా స్టిప్యులేటెడ్ టైమ్‌లో, జూన్ 15 లేదా జూలై 15 వ తేదీ అని ఒక కటాఫ్ డేట్‌ను నిర్ణయించి, ఇంజనీరింగు కాలేజీలలో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయవలసిన ఆవశ్యకత ఉంది.

త్రిసభ కమిటీ యిచ్చిన నివేదికను మన సభలో చర్చించడానికి అవకాశం కల్పిస్తే సభ్యులు కూడా దానిని అధ్యయనం చేసి, ఆ నివేదికకు తుది రూపకల్పన చేయడానికి అవకాశముంటుందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రతీ సంవత్సరం సుమారుగా 50,000 ఇంజనీరింగు సీట్లు మన రాష్ట్రంలో ఖాళీగా ఉంటున్నాయి. అందువల్ల ఇతర రాష్ట్ర విద్యార్థులు కూడా మన రాష్ట్రంలో ఇంజనీరింగు విద్యనభ్యసించడానికి అవకాశం కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గంగాధర్ గౌడ్, ఉల్లోళ్ల ( అసెంబ్లీ ) : అధ్యక్షా, నిన్న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో జె.ఎన్.టి.యు ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో ఇంజనీరింగు కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసిందనే విషయం వార్తాపత్రికలలో నేను చదవడం జరిగింది. చాలా సంతోషించదగ్గ విషయం. అదే విధంగా నిజామాబాద్ జిల్లాలో కూడా జె.ఎన్.టి.యు ఆధ్వర్యంలో ఇంజనీరింగు కళాశాలను నెలకొల్పాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా అట్టడుగు, బలహీన వర్గాలు, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలలో పేద వర్గాలవారు ఎంతో మంది ప్రయివేటు కళాశాలల్లో చదవలేక చదువును మధ్యలోనే విరమించుకుంటున్నారు. కాబట్టి నిజామాబాద్ జిల్లాలో కూడా జె.ఎన్.టి.యు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాలను నెలకొల్పే ఆలోచన ఏమైనా ఉందా అనే నాప్రశ్నకు సమాధానాన్ని తెలియజేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు ( కృష్ణా, గుంటూరు ): అధ్యక్షా, ప్రభుత్వం ఇంజనీరింగు విద్యపై నియమించిన త్రిసభ్య కమిటీ సిఫార్సులు క్లుప్తంగా పత్రికలలో కూడా ప్రచురించడం జరిగింది. వాటన్నింటియొక్క సారాంశం కూడా ఇంజనీరింగు విద్యలో నాణ్యత లేకపోవడం. కాబట్టి ఇంజనీరింగు విద్యలో నాణ్యతను పెంచడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతోందని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ( స్థానిక సంస్థలు ): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో క్రొత్త కళాశాలల కోసం అనుమతులు యివ్వకుండా నిలిపివేయడం ఇప్పటికే ఆలస్యమయింది. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిర్ణయానికి ఐదారు సంవత్సరాలక్రితమే వచ్చి ఉంటే బాగుండేది. ఇన్ని రకాల సమస్యలు వచ్చిన తర్వాత మనం ఈ విషయం గురించి చర్చించుకుంటున్నాము. మన భారత ప్రధాన మంత్రి కార్యాలయం ఈ దేశంలో టెక్నికల్ ఎడ్యుకేషన్‌పై అధ్యయనం చేయడానికి ఒక కమిటీని నియమించారు. ఈ దేశంలో 70,000 పి.హెచ్.డి.ల కొరత ఉందని ఆ కమిటీ రిపోర్టుని సమర్పించింది. అలాగే ఈ రాష్ట్రంలో సబ్ స్టాండర్డ్ ఇంజనీరింగు కళాశాలలు ఉన్న మాట వాస్తవం. ఈ రోజు సబ్ స్టాండర్డ్ కళాశాలలు ఉండడానికి ప్రధాన కారణం, ఎమ్.టెక్ చదివినటువంటి బోధనా సిబ్బంది లేకపోవడమని చెప్పవచ్చు. గతంలో రూరల్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినటువంటి కళాశాలల్లో పనిచేయడానికి కూడా పి.హెచ్.డి, ఎమ్.టెక్ పట్టభద్రులు సుముఖత చూపడం లేదనేది బహిరంగ వాస్తవం. అందువల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగు కళాశాలలను బ్రతికించడానికి, ఆ కాలేజీలలో ప్రమాణాలను పెంచడం కోసం ప్రతీ కళాశాలలో రీసెర్చ్‌కి ప్రోత్సహించి, పి.హెచ్.డి. మరియు ఎమ్.టెక్ పట్టభద్రులను ప్రోత్సహించి వారిని ఫ్యాకల్టీలుగా అన్ని ఇంజనీరింగు కళాశాలల్లో నియమించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ పథకం నిలుపుదల చేయాలనే ఆలోచన సరైనది కాదని నా అభిప్రాయం. ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంటును అకడమిక్ సంవత్సరం చివరలో యివ్వడం వల్ల సరైన ఫలితం ఉండదు. ఫీజు రీఎంబర్స్‌మెంటు నిధులను సరైన సమయంలో ఆ కళాశాలలకు అందజేయగలిగితే కళాశాలల్లో ఫ్యాకల్టీలు సరైన సమయంలో జీతాలు పొంది కళాశాలలు మంచి ఫలితాలు పొందుతాయని తమ ద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, విద్యా సంస్థలను ఇ.ఎస్.ఐ పరిధిలోకి తీసుకువస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక జి.వో.ను జారీ చేసింది. ఇంజనీరింగు కాలేజీలలో ఉన్నటువంటి ఎంతమంది నాన్ టీచింగు స్టాఫ్‌ను కానీ, టీచింగు స్టాఫ్‌ను గానీ పథకం ద్వారా కవర్ చేశారనేది, నాన్ టీచింగు సిబ్బంది వేతనాలకు సంబంధించిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఏమైనా ఉన్నాయా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఉ.10.40

శ్రీ సి. దామోదర రాజనర్సింహ ( ఆందోల్ ) : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలలు ఏ రాష్ట్రంలో కూడా లేవు. 2007-08 విద్యా సంవత్సరంలో336 ఇంజనీరింగ్ కళాశాలలు ఉంటే, 2011-12 సంవత్సరానికి మొత్తం 707 కళాశాలలు అంటే సుమారు 400 కళాశాలలు పెరిగిపోయాయి. ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను అమలుచేయడం కొత్త కళాశాలలు పెరగడానికి కారణమైంది. గౌరవ సభ్యులు సర్వశ్రీ ఆమోస్‌గారు, దుర్గేష్‌గారు, నాగేశ్వరరావుగారు, రుద్రరాజు పద్మరాజుగారు, చుక్కా రామయ్యగారు, చంద్రశేఖర్ రావుగారు ప్రధానంగా ఇన్ని కళాశాలలు ఉన్నాయని వారి వారి అభిప్రాయాన్ని, ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కళాశాలలకు సంబంధించి ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, సరియైన మౌలిక సౌకర్యాలు లేకపోవడం, ఏ.ఐ.సి.టి.ఇకి అనుగుణంగా బోధనా విధానం లేకపోవడం జరగుతుంది. అలాగే ఒక్కొక్క మేనేజ్‌మెంట్ కింద మూడు, నాలుగు కళాశాలలు ఉన్నాయి. దీనివల్ల ఒక కళాశాలలోని అధ్యాపకులు ఇంకొక కళాశాలలో పనిచేస్తున్నారనే తికమక పడే పరిస్థితి కూడా ఏర్పడిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల నవ్వులు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ఉప ముఖ్యమంత్రిగారు ఉన్నది ఉన్నట్లు మాట్లాడారు.

శ్రీ కె.నాగేశ్వర్ : వాస్తవాలు ఒప్పుకున్నందుకు మంత్రిగారిని అభినందించాలి.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, నిజమన్నది దాగదు. ఎప్పటికైనా అంగీకరించాలి. ఏ విధంగా సరిచేయగలమనే మార్గాల గురించి వెతకాలి. ప్రమాణాలు పడిపోవడంవల్ల ఉద్యోగ అవకాశాలు కూడా 15 శాతం మాత్రమే ఉంటోంది. అంటే ఉద్యోగాలకు 85 శాతం అవకాశమే లేని పరిస్థితి. కేంద్ర యాక్ట్ ద్వారా ఏ.ఐ.సి.టి.ఇ ఏర్పడింది. ఏ.ఐ.సి.టి.ఇ వారి ఇష్టానుసారం వాళ్ళు కళాశాలలకు అనుమతులు ఇస్తున్నారు. మేము ఉత్తర్వులు ఇవ్వాలే గానీ దానికి వ్యతిరేకంగా వెళ్ళడానికి వీలులేదు. దానివల్ల ప్రస్తుతం 707 కళాశాలలు మన రాష్ట్రంలో ఉన్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని మెరుగైన పద్ధతిలో ప్రమాణాలు పెంచడానికి తగిన నిర్ణయం కొరకు సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు, ఉపకులపతి జె.ఎన్.టి.యు, మెంటర్ టెక్ ప్రకాశరావుగారితో కలిపి ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. త్రిసభ్య కమిటీ 29 సిఫారసులు చేసింది. చదవమంటే అన్నీ చదువుతాను లేక కాపీ ఇవ్వమంటే ఇస్తాను.

(సభ్యులు శ్రీ బి.మోహన్ రెడ్డి, శ్రీ కె.నాగేశ్వర్ తదితరులు కాపీ ఇవ్వమని కోరారు)

SRI C. DAMODARA RAJA NARASIMHA : Chairman Sir, with your permission I will circulate a copy. ప్రభుత్వం ఈ సిఫార్సులను పరిశీలించి 1982 ఎడ్యుకేషన్ యాక్ట్‌లో అవసరాన్ని

బట్టి చట్ట సవరణ తీసుకువచ్చే అవసరం ఉంటే ఆ దిశగా కూడా ప్రభుత్వం కృషి చేస్తుంది. సాంకేతిక విద్య సిఫార్సులకు అనుగుణంగా ఒక్క ఇంజనీరింగ్ విద్యార్థికి నలుగురు పాలిటెక్నిక్ విద్యార్థులు ఉండాలి. కానీ మన రాష్ట్రంలో నలుగురు ఇంజనీర్లు, ఒక పాలిటెక్నిక్ విద్యార్థి ఉంటున్నారు. అది మంచి పద్ధతి కాదు. ఈ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేసి టీచింగ్ ప్రమాణాలు పెంచడానికి, ప్రయోగశాలలు ఏర్పాటు చేయడానికి వచ్చే విద్యా సంవత్సరంలోపు తగు నిర్ణయం తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : ఇ.ఎస్.ఐ గురించి తెలియజేయండి.

శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి ( నామినేటెడ్ ) : అధ్యక్షా, ఇన్‌స్పెక్షన్స్, కరప్షన్స్ వల్ల డెఫిషియన్సీ కూడా కవరప్ అయ్యి రెమిడియల్ మెజర్స్ రావడంలేదు. ఇన్‌స్పెక్షన్స్‌లో విపరీతమైన కరప్షన్ ఉంది. I am aware of that and I don't want to go into it. త్రిసభ్య కమిటీ సిఫార్సులను వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలులోకి తెస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఎంత త్వరగా అమలులోకి తెస్తే డెఫిషియెన్సీ కవర్ చేయడానికి, ఇన్‌స్పెక్షన్‌లోని కరప్షన్ తగ్గుతుందనేది నా సూచన.

డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ( స్థానిక సంస్థలు ) : మన రాష్ట్రంలో అవసరానికి మించి ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చాయనేది అందరూ అంగీకరించిన విషయం. ఇటువంటి పరిస్థితులలో 2012-13 సంవత్సరానికి కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు పెట్టుకోవడానికి అప్లికేషన్స్ వచ్చాయా? ఏ.ఐ.సి.టి.ఇ వాళ్ళు అనుమతి ఇచ్చాక మనమేమీ చేయలేమని మంత్రిగారు అంటున్నారు. కొత్త అప్లికేషన్స్ వస్తే ఇప్పుడున్న పరిస్థితి మరింత ఇబ్బందికరమవుతుంది కాబట్టి విషయాన్ని ఏ.ఐ.సి.టి.ఇ వారి దృష్టికి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి కొంత కాలం ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతి ఇవ్వరాదని, ప్రభుత్వం ఒక ఫర్మ్ డెసిషన్ తీసుకుని, దానికి సంబంధించిన కార్యచరణ చేస్తే మంచిదని నా అభిప్రాయం.

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఉన్నత విద్యాశాఖామంత్రిగారు లోపాలు ఉన్నాయని స్వయంగా ఒప్పుకోవడమేకాదు, వాటిని సరిచేయడానకి కూడా ముందుకు రావలసిన అవసరం ఉంది. రీయంబర్స్‌మెంట్ కోసం కొంపల్లిలో ఒక కళాశాల లేకపోయినా బోర్డుపెట్టి దానితోనే నడిపిస్తున్నారనే విషయాన్ని పెద్దగా దినపత్రికలలో వచ్చింది. ఆ విషయం వాస్తవమైతే ఏమి చర్యలు తీసుకున్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ తిరిగి చెల్లించారా? ఈ విధంగా రాష్ట్రంలో ఎన్ని కళాశాలలు ఉన్నాయి? డిగ్రీ కళాశాలలకన్నా ఎక్కువగా ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. చాలా కళాశాలలలో ప్రిన్సిపాల్స్‌గా పదవీవిరమణ చేసిన వ్యక్తులను పెడుతున్నారు. వాళ్ళ సామర్ధ్యం ఎంతవరకు పనిచేస్తుంది. అలాగే పదవీవిరమణ చేసినవారిని ప్రొఫెసర్లుగా, లెక్చరర్స్‌గా నామినల్‌గా ఏర్పాటుచేసి కళాశాలలు నడిపిస్తున్న

మాట వాస్తవమా? కాదా? కమిటీ చేసిన 29 సూచనలు ఎప్పటిలోగా సవరించి విద్యా ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటారు? జూన్‌లోగా కొత్తగా ఇంజనీరింగ్ కళాశాలలకు వర్తించే విధంగా సంస్కరణలు చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మంత్రిగారు మా నియోజకవర్గంలో జె.ఎన్.టి.యు కళాశాలకు వచ్చినందుకు అభినందిస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : అధ్యక్షా, ప్రపంచీకరణలో సాంకేతిక రంగాలలో వచ్చిన మార్పుల దృష్ట్యా ఈ రాష్ట్రంలో ఎంతమంది ఇంజనీర్ల అవసరం పడుతుందని అంచనా వేశారా? ఏమైనా అనాలసిస్ చేశారా? ఎంత మంది ఇంజనీర్లను తయారుచేస్తున్నాము? ఎంతమంది కావలసి ఉంది. దీనిని రేషనలైజ్ చేయడం కోసం మీరేమైనా ప్రణాళికలు రూపొందించారా?

డాక్టర్ కె.నాగేశ్వర్ ( నామినేటెడ్ ) : అధ్యక్షా, మంత్రిగారిని ముందుగా అభినందిస్తూ ఒక చిన్న సూచన. ఏ.ఐ.సి.టి.ఇ అనుమతులిస్తున్నారు మనమేమీ చేయలేమని మంత్రిగారు అంటున్నారు. కానీ యూనివర్సిటీ అఫిలిషేయన్ ఇవ్వాలి. యూనివర్సిటీ అఫిలీయేషన్ ఇవ్వకపోతే ఆ కళాశాలగానీ, కోర్సుగానీ నడవదు. మన యూనివర్సిటీలు ఎందుకు అఫిలియేషన్ ఇస్తున్నాయి? మీకు ఒక్క ఉదాహరణను చెప్తాను. 700 పైగా ఇంజనీరింగ్ కళాశాలలు ఉంటే అందులో 450 కళాశాలలు జె.ఎన్.టి.యు హైదరాబాద్‌కు మాత్రమే అఫిలియేటెడ్. ఈ 450 కళాశాలల అఫిలియేషన్ రెన్యూ చేయాలంటే జె.ఎన్.టి.యు ఫ్యాకల్టీకి మెంబర్స్‌కు చదువు చెప్పడం సాధ్యమే కాదు ఇన్‌స్పెక్షన్ చేస్తూనే ఉండాలి. పెద్దలు పాలడుగు వెంకట్రావుగారితో కలసి ఈ విషయాన్ని జె.ఎన్.టి.యు వైస్ ఛాన్సలర్‌గారిని ఓపెన్‌గా అడిగితే వారు రిజెక్ట్ చేశారు. ఇష్టం వచ్చినట్లు అఫిలియేషన్ ఇస్తున్నారు దానిని రెగ్యులేట్ చేయండి. కొత్తగా కళాశాలలు పెట్టవద్దని అంటున్నారు. ఎవరైనా మంచి ప్రమాణాలతో కళాశాల పెడతానంటే ఎందుకు ఆపాలి? మీరు నాణ్యత పెంచరు. ప్రమాణాలు అలాగే ఉంటాయి. కొత్త కళాశాలలు ప్రమాణాలతో రావద్దంటారు. మా నాణ్యతలేని కళాశాలలో పిల్లలు చదవాలని చెప్పడమేంటి? మీరు కొత్తగా అనుమతి ఇవ్వండి ఉన్న వాడు ఉంటాడు లేనివాడు వెళ్ళిపోతాడు.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, అడ్మిషన్స్ ఆలస్యం కావడం వల్ల మన రాష్ట్రం నుండి ముప్పై నుండి యాభై వేల మంది ప్రక్క రాష్ట్రాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. దీనివల్ల మన రాష్ట్రంలో యాభై వేల సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. దీనివల్ల ఖచ్చితమైన తేదీ జూన్ 15, జులై 15 అలా వీలైనంత త్వరగా పెడితే మన రాష్ట్రంలో చదువుకోవడానికి అవకాశం కలుగుతుంది. అలాగే మన రాష్ట్రంలోని మిగిలిన సీట్లను ఇతర రాష్ట్రాలవారు చదువుకోవాలనే ఉత్సుకత చూపిస్తే వారికి అవకాశం కల్పిస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 10.50

శ్రీ ఎం. సుధాకర్ బాబు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, కర్నూలులో రాయలసీమ యూనివర్శిటీ ఉంది. అందులో ప్రభుత్వం ద్వారా పేదలకు ఒక ఇంజనీరింగు కళాశాలలను నెలకొల్పినట్లయితే ఉపయోగంగా ఉంటుందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు ః అధ్యక్షా, నేను అడిగిన సప్లిమెంటరీలో ఈఎస్ఐకి సంబంధించి కనీస వేతనాల పై మంత్రిగారు సమాధానం చెప్పలేదు...

మిస్టర్ ఛైర్మన్ ః కనీస వేతనాలు, కనీస ప్రమాణాలు...

శ్రీ సి.దామోదర్ రాజనర్శింహ ః కనీస స్టాఫే కరువయ్యింది, ఇక కనీసవేతనాలకు మనం ఎక్కడికి పోతాం కానీ...

(శ్రీ పి.జె. చంద్రశేఖరరావు నుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీ పి.జె. చంద్రశేఖరరావు గారు విన్నారు కదా...

శ్రీ సి. దామోదర్ రాజనర్శింహ ః గౌరవ సభ్యులకు అందరికీ తెలుసు. ప్రశ్న వేయాలి, ప్రశ్న వేసి జవాబు తీసుకోవాలి, ఆ జవాబు ఆచరణలోకి రావాలి. ఆ దిశగా మనమందరం కృషి చేయాలి. సుమారు 707 ఇంజనీరింగు కళాశాలలకు సంబంధించి ఏఐసిటిఇ నిబంధనల ప్రకారం టీచింగ్ కెపాసిటీ ఆ స్టాండర్డ్స్‌లో ఉండాలి. కానీ, కొన్ని ఇంజనీరింగు కళాశాలలో ఆ టీచింగ్ స్టాండర్డ్స్ గానీ, ఎటువంటి ఫెసిలిటీలు గానీ ఉండడం లేదు. ఇది వాస్తవం. దీనిని దృష్టిలోపెట్టుకునే సభ్యులు డా. రాయపాటి శ్రీనివాస్ గారు అవసరాన్ని బట్టి మనం కాలేజీలను ఏర్పాటు చేయాలని అడిగారు. I have always mentioned it AICTE is governed by the Parliament of India. The Parliament is higher than the State and they can issue the Orders. It is a mandatory on the part of the State Government to implement it.

Dr. K. NAGESWAR : Affiliation...

SRI C. DAMODAR RAJANARSIMHA : No, we have to give affiliation also because it is a mandatory. Since the Parliament is superior to the State.

డా. కె. నాగేశ్వర్ ః కానీ, స్టాండర్డ్స్ లేకపోతే అఫిలియేషన్ ఇవ్వరాదు... I am also a Professor of the University.

శ్రీ సి. దామోదర రాజనర్శింహ ః ఇవ్వలేదు. Otherwise, they will question us. We can't violate the Parliamentary norms. We have to call them. If you give a complaint then we will write again to the AICTE. ఈ కాలేజి, ఈ రకంగా వ్యవహరిస్తున్నది...

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, మంత్రిగారిని కరెక్టు చేసుకోమనండి... స్టాండర్డ్సు లేకపోతే, అఫిలియేషన్ ఇవ్వరాదు. ఏ కేంద్ర ప్రభుత్వం కానీ స్టాండర్డ్సు లేకుండా అఫిలియేషన్ ఇవ్వమని ఏ యూనివర్శిటీకి నిర్దేశించరాదు. It is against the Law you had.

MR. CHAIRMAN : Mr. Nageshwara Rao they can point out the defects.

Dr. K. NAGESWAR : Yes, they can point out. Affiliation is not mandatory Sir. I am also a Professor of the University.

SRI C. DAMODAR RAJANARSIMHA : The State Government has every right to enquire into the affairs of the Colleges and write a report to the AICTE. Inturn, AICTE will take an action but not by the State Government.

(Interruption)

MR. CHAIRMAN : No, Discussion...

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, మీరు దయచేసి అఫిలియేషన్ ...

(అంతరాయం)

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ ః అధ్యక్షా, క్రొత్త కాలేజీలకు సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం సెకండ్ షిఫ్టుకు పర్మిషను ఇవ్వకూడదని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ఇకపోతే, క్రొత్త కళాశాలలకు సంబంధించి AICTE has got every right to sanction fee reimbursement. కాలేజి లేదు, అయినా ఫీజు కలెక్షన్ చేశారు అంటే, ఆ ఇష్యూని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు రిఫర్ చేస్తాము. అంతేగాకుండా విద్యార్థుల అడ్మిషన్లకు సంబంధించి ఖచ్చితంగా ఒక నిర్దిష్టమైన తేదీ అంటూ ఉండాలని, ఆ తేదీ ప్రకారం అడ్మిషన్లు జరగాలని గౌరవ సభ్యులు శ్రీ రుద్రరాజు పద్మరాజు గారు చెప్పారు. సప్లిమెంటరీకి కూడా మనం అవకాశం ఇస్తున్నాము కనుకనే కొంత జాప్యం జరుగుతోంది. ఈ విషయాన్ని కూడా కమిటీకి రిఫర్ చేయడం జరిగింది. ఈ అంశానికి సంబంధించి కమిటీ కూడా రికమెండ్ చేసింది. దానికితోడు నాన్ టీచింగ్ స్టాఫ్, ఈఎస్ఐ మొదలైన అంశాలకు సంబంధించి గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా, మనమందరం, ప్రభుత్వం కూడా అంగీకరిస్తున్నది, మీరందరూ కూడా ఏకీభవించే విషయం ఏమిటంటే ఇంజనీరింగు కళాశాలలో టీచింగ్ ఫెసిలిటీ చాలా తక్కువగా ఉంది. 707 ఇంజనీరింగు కళాశాలలు ఉంటే, ఏఐసిటిఇ ప్రమాణాల ప్రకారం టీచింగ్ ఫెసిలిటీలు ఉండాలి. అది కూడా లేదు. వాటిని పెంచే దిశగా మన ప్రయత్నాలు ఉండాలి. దానికితోడు టీచింగు, నాన్ టీచింగుకు సంబంధించి యు.జి.సి. స్కేల్సును వారికి అందించాలి. వీటన్నింటిని పరిగణనలోనికి తీసుకుని, కమిటీ సిఫారసు చేసినదానిని ప్రభుత్వం అధ్యయనం చేసిన తరువాత మేలైన పద్ధతులలో ప్రమాణాలను

పెంచేదిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది. అవసరమైతే మీ అందరి అభిప్రాయాలు సేకరిస్తామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN : Question No.6290 (102), postponed at the request of the Member. Now, Question No.6028 (81).

**బోదకాలు వ్యాధి నిర్మూలన**

ప్రశ్న నెం. 6028 (81)

సర్వశ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి, శ్రీ కె.ఆర్.అమోస్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని చాలా జిల్లాలలోను గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో తీవ్రంగా ఫైలేరియా వ్యాధి వ్యాప్తి చెందిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఫైలేరియా నివారణకు చేపట్టిన చర్యలు ఏమిటి;

ఇ) కేంద్ర ప్రభుత్వం నుండి అందిన సహాయం వివరాలు, ఏ అవసరం కొరకు వాటిని ఖర్చు చేశారు?

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

**శాసనపరిషత్తు ప్రశ్న నెం.6028 (సి) ఖండానికి సమాధానం ః**

**2011-12 ఆర్థిక సంవత్సరం కోసం ఆమోదించిన పిఐపి కార్యకలాపాలు**

| వరుస సంఖ్య | అంశం | ఆమోదించిన మొత్తం లక్షలలో |
|---|---|---|
| | **లింఫాటిక్ ఫైలేరియాసిస్** | |
| 1. | రాష్ట్ర టాస్క్‌ఫోర్సు, రాష్ట్ర సాంకేతిక సలహా కమిటీ సమావేశం, ఫారంలు/రిజిస్టర్ల ముద్రణ, సమీకర / మద్దతు, జిల్లా సమన్వయ సమావేశం, మీడియా మున్నగువాటిని చైతన్యపర్చడం, మార్‌బిడిటి మేనేజ్‌మెంట్, రాపిడ్ రెస్పాన్స్ టీముల కోసం పర్యవేక్షణ, సమీకరణ మద్దతు, లింఫోడిమా కేసుల కోసం హైడ్రో సెలక్టమీ వినూత్నత | 57.50 |
| 2. | మైక్రో ఫైలేరియా సర్వే | 8.00 |
| 3. | వైద్య కళాశాలలు (ప్రభుత్వ, ప్రైవేటు) / ఐసిఎంఆర్ సంస్థల ద్వారా ఎండిఏ తదనంతర మదింపు | 1.50 |
| 4. | పెరిఫెరల్ ఆరోగ్య వర్కర్లతోపాటుగా డ్రగ్ డిస్ట్రిబ్యూటర్లు, ఐఎల్ఎఫ్ జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ/చైతన్యపర్చడం | 162.00 |
| 5. | విహెచ్ఎస్‌సి/జికెఎస్‌తో పాటుగా రాష్ట్ర, జిల్లా, పిహెచ్‌సి, ఉప కేంద్రం, గ్రామ స్థాయిలోని నిర్దిష్ట ఐఇసి/బిసిసిలలో ఎండిఏ సమయంలో 85 శాతం అవసరమైన డ్రగ్ అమలు వర్తింపును సాధించడానికి సామాజిక, సమీకరణ యత్నాలు | 37.00 |
| 6. | ఎంజిఏలో నిమగ్నమైన ఆశ, సూపర్‌వైజర్లతోపాటుగా డ్రగ్ డిస్ట్రిబ్యూటర్లకు గౌరవ వేతనం | 184.00 |

| | |
|---|---|
| మొత్తం లింఫాటిక్ ఫైలేరియాసిస్ | 450.00 |

---

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, మంత్రిగారు బోదకాలు వ్యాధి గురించి లేదని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణ పేట, కొడంగల్, దామరగిద్ద మూడు మండలాలలో ఈ వ్యాధిబారిన పడినవారు చాలామంది ఉన్నారు. దీనిగురించి మైక్రో సర్వే నిర్వహించామని మంత్రిగారు చెప్పారు. ఈ సర్వేలో ఈ ప్రాంతాల గురించి రాలేదా అని మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. అదేవిధంగా, ఈ మండలాలు ఉన్నట్లయితే, వీటిని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి ( మైదుకూరు ) ః అధ్యక్షా, ఈ మైక్రో సర్వే ఖచ్చితంగా జరిగింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా గైడ్‌లైన్సు ఏమిటంటే, నేషనల్ ఫైలేరియా అరాడికేషన్ ప్రోగ్రాములో less than one percent ఉంటే, అది ఎలిమినేషన్ అనేదాని క్రిందకు వస్తుంది. ఈ సర్వేలో కూడా -1 శాతం వచ్చింది; అయినా కూడా మేము నెగ్లెక్ట్ చేయడం లేదు. Mass drug Administration అని ప్రతి సంవత్సరం మేము పెద్ద ఎత్తున ఇస్తున్నాము. ఇందులో రెండు భాగాలు ఉన్నాయి. అందులో ఒకటి warmతో వచ్చేది, రెండవది carrier వచ్చేది అంటే, దోమకాటు వలన వస్తుంది. ఈ దోమలను ఎలా ఎలిమినేట్ చేయాలి? ఇందుకు సంబంధించిన వాటన్నింటికీ ట్రీట్ మెంట్ కూడా చేయడం జరుగుతోంది. వీటికి సంబంధించి సర్వే కూడా జరిగింది. సర్వేకి సంబంధించిన 16 జిల్లాలను కూడా గుర్తించడం జరిగింది. ఈ జిల్లాలకు సంబంధించి ఎలిమినేషనుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి ః మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు మండలాలు ఉన్నాయా ...

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి ః అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లా కూడా ఉంది. ఈ 16 జిల్లాలో మహబూబ్ నగర్ కూడా ఉంది కానీ, less than one percent మాత్రమే ఉంది. 1999 నుండి 2010 వరకూ సాధారణంగా ఒక శాతం తక్కువగా ఉంటే, అంటే, ప్రస్తుతం అక్కడ 0.016 శాతం ఉంది.

శ్రీ కె.ఆర్. అమోస్ ః అధ్యక్షా, మంత్రిగారు ఎలిమినేషన్‌కు చర్యలు తీసుకుంటామన్నారు. కానీ, ఈ వ్యాధి విస్తృతంగా అన్ని జిల్లాలలో ఉన్నదనే రిపోర్టులు ఉన్నాయి కాబట్టి, దీనిని మొత్తం జిల్లాలలో ఎలిమినేట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? ఎప్పటిలోగా చేయగలరు అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి ః గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యుద్ధ ప్రాతిపదికన 2015 లోపల ఎలిమినేట్ చేయాలనే ఒక టార్గెట్ పెట్టుకుంది. దానిప్రకారం అవగాహనా కార్యక్రమం కల్పించడం గానీ, అలానే Mass Drug Administration గానీ, దాదాపు 10 చర్యలను టోటల్ ఎలిమినేషన్‌కు సంబంధించి

తగిన చర్యలు తీసుకుంటున్నాము. ఈ చర్యలు తీసుకోవడం వలన 1999లో 1.94 శాతం ఉంటే, ఈ రోజు అది 0.16 శాతానికి వచ్చింది.

MR. CHAIRMAN : Next three Questions i.e. 6255, 6298, 6402 (70, 69, 109) are postponed at the request of the Member. Two questions are listed in the name of the Minister for Revenue.

SRI RUDRARAJU PADMARAJU: Sir, the Whip has gone to the Legislative Assembly and he is on that job Sir.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, స్పీకర్‌గారు, ముఖ్యమంత్రిగారితోనూ, ఆయన అందరితో కూర్చున్నారు...

మిస్టర్ చైర్మన్ ః ఆయన నాకు చెప్పారు, ప్రశ్న నెం. 1 మరియు 4 వ ప్రశ్నలు తరువాత తీసుకోమని... Then who will answer to the questions. The Question Nos. 6036 and 6138 (87,110) are clubbed together. I have already said that the Minister for Revenue will come and answer to the questions. What is this ?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ప్రశ్న ఇచ్చిన తరువాత ప్రభుత్వం నుండి సమాధానం తెలుసుకోవాలి. ఇది మన సభ్యులకు ఉండే హక్కు. ఆ హక్కును కాపాడడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలకు ప్రభుత్వం నుండి తగినటువంటి బాధ్యతాయుతమైన స్పందన లేదు. మీరు అవకాశం ఇచ్చినా, taken for granted లాగా లెజిస్లేటివు కౌన్సిలు తీసుకుంటే మాత్రం మన హౌజ్ దానికి అంగీకరించకూడదన్నది నా అభిప్రాయం.

***ఉ.11.00***

MR CHAIRMAN: Question Nos.1&4 (Question No.87 and 110) are listed in the name of the Revenue Minister. He said that he will come and answer. అయినా రాకపోతే ఎలా?

శ్రీ కొండ్రు మురళీమోహన్ ( రాజాం ) : అధ్యక్షా! అసెంబ్లీలో ఈ రోజు డిస్కషన్ ఉంది. ప్రధాన ప్రతిపక్షం వాళ్ళు నిన్నటి నుంచీ అల్లరి పెట్టడం వల్ల అక్కడ కూర్చున్నారు. తమరు ఎక్స్‌క్యూజ్ చేయాలి.

SRI MVS SHARMA: We are not happy. వారు సభకి రావాలి. ఈ సభకు గౌరవం లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! ఇక్కడ క్వశ్చన్ ఉన్నప్పుడు ఇక్కడ ఉండాలి తప్ప. . . .

SRI MVS SHARMA: This is not the way we expect the Government to respond.

శ్రీ ఏరాసు ప్రతాప రెడ్డి: అధ్యక్షా! అసెంబ్లీలో జరుగుతున్న చర్చకు వారు సమాధానం చెప్పేది ఉంది కాబట్టి ఆలస్యం అయింది తప్ప, ఇంకొకటి కాదు. మిగతా ప్రశ్నలు అయిపోయేలోపు మంత్రిగారు తప్పకుండా వచ్చేస్తారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! ఇక్కడ ఉండాల్సిన మంత్రిగారు అక్కడ. . .

SRI ERASU PRATHAP REDDY: There are two more questions. Let us complete them Sir.

MR CHAIRMAN: Other Members gave letters seeking the postponement of the questions. I have already announced that next three questions are postponed at the request of the Members. It seems you didn't hear.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు: అధ్యక్షా! ఒక చిన్న అబ్జక్షన్. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం అల్లరి పెడుతున్నారు అన్న మాట గౌరవ మంత్రిగారు వాడవచ్చా. నాకు తెలియక అడుగుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీమోహన్: సార్, వాళ్ళు గత ఐదు రోజులనుంచీ . . . .

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు: అల్లరి కాదు, చర్చ కోసం పట్టుపడుతుండవచ్చు. అల్లరి పెట్టడం ఏంటి సార్.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! మంత్రిగారు ఆలస్యంగా వస్తారు, ప్రశ్నలను తరువాత పోస్ట్ చేయండి అని కబురు పెట్టారు. తమరు దానిని అంగీకరించారు. మరి క్వశ్చన్ అవర్ అయిపోవస్తుంది. ఇంతవరకూ రాలేదంటే. . . ఏది ఏమైనప్పటికీ కౌన్సిల్ మీద మంత్రివర్గానికి చిన్నచూపు ఉంది.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : చిన్న చూపు లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: అసెంబ్లీకి ఉన్నంత ప్రయారిటీ మనకు లేకపోయినా పరవాలేదు, కానీ కనీస గౌరవం కూడా లేకపోతే ఎలా? సమస్య ఏదైనా ఉంటే, రావడానికి వీలు ఉందని కాని లేదని కానీ మెసేజ్ అయినా అందించాలి.

శ్రీ కొండ్రు మురళీమోహన్: అధ్యక్షా! ఈ సభ అంటే అందరికీ గౌరవమే.

మిస్టర్ ఛైర్మన్: గౌరవం అని అంటున్నారు. కానీ దానిని ఆచరణలో పెట్టమని అడుగుతున్నారు.

శ్రీ కొండ్రు మురళీమోహన్: ఈ సారికి ఎక్స్‌క్యూజ్ చేయండి సార్.

MR CHAIRMAN: Deputy Chief Minister garu, what to do? ఈ హౌజ్‌కు Leader of the House కూడా లేడు.

శ్రీ సి. దామోదర రాజనరసింహ: సార్. సంబంధిత మంత్రిగారు హౌస్‌కి రావచ్చు.

మిస్టర్ ఛైర్మన్: అదేనండీ, నాకు కూడా వస్తానని చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! మంత్రిగారి కోసం ఎదురు చూసే కంటే, టీ విరామం తరువాత ఆ రెండు ప్రశ్నలను టేకప్ చేయాలని కోరుతున్నాము. ఆలోపల మంత్రిగారు కూడా వస్తారు.

MR CHAIRMAN: Now shall we take-up Bills?

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! బిల్లులు రేపు తీసుకుందామన్నారు.

MR. CHAIRMAN: Now, tea-break for 15 minutes.

(The House then adjourned at 11.04 A.M. for 15 minutes Tea Break.)

12.00 Noon

(THE HOUSE REASSEMBLED AT 12.07 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

మిస్టర్ ఛైర్మన్ ః స్పెషల్ మెన్షన్ తీసుకుందాము, ఎందుకంటే క్వశ్చన్ అవర్ ముగిసింది కదా.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, టీ బ్రేక్ తరువాత క్వశ్చన్ అవర్ కంటున్యూ చేద్దామని తమరు ఇందాక చెప్పారు, దానికి సమాధానము చెబితే అయిపోతుంది. I always go for the consent of the House. (Addressing Dr N. Raghuveera Reddy) You give your consent.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, తమరు అనుమతిస్తే, నేను ముందుకెళ్తాను.

MR. CHAIRMAN: He is always ready. నేను అన్నాను, మీరు ఎప్పుడు వస్తానంటే అప్పుడే అని

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ( మడకసిర ) ః అధ్యక్షా, మొట్టమొదట నేను క్షమాపణలు కోరుతున్నాను. నేను అసెంబ్లీలో ఉండవలసిన పరిస్థితి వచ్చింది. అందు వలన మీతో కూడా మాట్లాడడం జరిగింది. అలాగే నేను సభలోకి ఆలస్యంగా వచ్చి మీ అందరికి అసౌర్యాన్ని కల్పించినందుకు నేను క్షమాపణలు కోరుతున్నాను.

MR. CHAIRMAN: There is no coordination between the House and the Ministers for transacting the Business. Somebody must come forward and take-up the issue. (Addressing Sri N. Raghuveera Reddy) You told me that the 1st and 4th Questions are listed in your name and I said, I will take them up at the end. There appears to be some gap because of poor coordination. The Business must go with coordination. Why don't you tell the Chief Minister to name the Leader of House, so that I can talk to him in such situations. In the previous Session, you were available here always. But, in view of the changed scenario, your presence is now required in Assembly too…You are a 'Trouble Shooter'…I am running the House with total consent of the Members. I am telling you with that confidence, in the true spirit, since this is elders' House. (Addressing Sri Dadi Veerabhadra Rao) You are going back from the Well, at my direction. (Again addressing Sri N. Raghuveera Reddy) if you extend little assistance and coordination, the things could be worked out. You being the Senior Minister, can also advise the Chief Minister in that regard…

SRI N. RAGHUVEER REDDY: O.K. Sir, as per your directions, I will talk to the Hon'ble Chief Minister in this regard.

12.10 p.m.

ప్రశ్న నెం . 6036…శ్రీ మహ్మద్ జాని, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన రెవెన్యూ, విపత్తు నిర్వహణ, పునరావాస, పట్టణ భూగర్భ పరిమితి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) మణికొండలోని 1755 ఎకరాల భూమిలోని అధిక మొత్తాన్ని ప్రభుత్వం వివిధ సంస్థలకు కేటాయించిందన్న విషయ వాస్తవమేనా ,

ఆ)అయితే, ఆ వివరాలేమిటి?

రెవెన్యూ, విపత్తు నిర్వహణ, పునరావాస, పట్టణ భూగర్భ పరిమితి శాఖామంత్రి(శ్రీ యన్.రఘువీరా రెడ్డి)

ఎ) అవునండీ

బి)

| సర్వే నెం . | విస్తీర్ణం | కేటాయింపు పొందిన వారి వివరాలు |
|---|---|---|
| 201 | 108.05 | ఎపిఐఐసి కి కేటాయించడమయింది. |
| 203/1 | 28.14 | |
| 203/1 | 72.00 | |
| 203/1 | 49.01 | |
| 210/1 | 198.02 | |
| 210/1 | 29.22 | |
| 211/1 | 213.21 | |
| 231 | 0.07 | |
| 241 | 1.08 | |
| 211/పి | 75.09 | |
| 212 | 124.31 | ఉర్దూ విశ్వవిద్యాలయానికి కేటాయించడమైంది. |
| 203/పి | 20.14 | టిఎన్‌జిఓలకు కేటాయించడమైంది. |
| 204/పి | 2.38 | |
| 205 | 1.08 | |
| 206 | 2.17 | |
| 207 | 1.12 | |
| 208 | 1.28 | |
| 209 | 1.29 | |

210 17.16

---

సర్వే నెంబర్లన్నీ చెప్పనవసరం లేదు గానీ ఎపిఐఐసి కి 698.25ఎకరాలు, ఉర్దూ యూనివర్శిటీకి 200 ఎకరాలు, ఆలాగే తెలంగాణా ఎన్‌జీఓ లకు 47.22 ఎకరాలు, వెరశి 1170.22 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగింది.

శ్రీ బి.మోహన్ రెడ్డిః ఉపాధ్యాయులకు భూమి ఇవ్వరా? ఎవరెవరికో ఇచ్చామంటున్నారు, ఉపాధ్యాయులకు కూడా భూమి ఇవ్వండి, వాళ్లు కూడా ఇళ్లు కట్టుకోనీయండి.

శ్రీ మహ్మద్ జానీ ( అసెంబ్లీ ) ః సార్, ఈ భూమి హు జరత్ హుస్సేన్ షా వలీ సాహెబ్ కుబ్లా, మణికొండ వాళ్లది. ఈ భూమి ప్రభుత్వానిది కాదు. మణికొండలో ఒక దర్గా వుంది, ఆ దర్గాకు సంబంధించిన భూమి ఇది. సార్, అవసరమైతే టీచర్స్‌కు ఇచ్చినా ఫర్వాలేదు, అందరికీ ఇచ్చారు కాబట్టి వాళ్లకు కూడా ఇస్తే తప్పు లేదు. అయితే నా క్వశ్చన్ ఏమంటే – ఇది వక్ఫ్ ల్యాండ్ అని నవంబర్ 23, 1958లో నోటిఫై చేయడం జరిగింది. ఇది వక్ఫ్ భూమి అని 1959లో హైకోర్టు ఆర్డర్ కూడా ఇచ్చింది. 1654 ఎకరాలు వక్ఫ్ భూమి అని హైకోర్టు తీర్పు ఇచ్చింది. రెండో విషయం ఏమంటే, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే ఈ ఎలాట్‌మెంట్ చేశారని నాకున్న సమాచారం . నేను అడుగుతున్నదేమంటే, ఇది వక్ఫ్ భూమి, ఈ భూమిని తిరిగి వక్ఫ్ బోర్డుకు ఇస్తారా లేదా? హైకోర్టు రికార్డులో వుంది, హైకోర్టు తీర్పు కూడా ఇచ్చింది. దీనికి సంబంధించి ల్యాంకో వాళ్లు హైకోర్టుకు వెళ్లారు. వాళ్లు రూ.408కోట్లు కట్టారు. అలాగే మిగతా వాళ్లు కూడా కోర్టుకెళతారా లేక వక్ఫ్‌బోర్డుకు ఇస్తారా? చెప్పమనండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ – ఎవరికి ఎలాట్ చేశారనే విషయం చెప్పారు. పెద్దలు ఏమన్నారంటే ఇది ప్రభుత్వ భూమే కాదు, వక్ఫ్ భూమి అంటున్నారు. ఇది జాగీర్‌కు సంబంధించింది, అయితే దీన్ని 1949లో ఎబాలిష్ చేయడం జరిగింది. సెప్టెంబర్, 1949లో ఈ భూములన్నీ ప్రభుత్వ భూములుగా తీసుకోవడం జరిగింది. ఆనాడున్న జాగీరు భూములన్నింటినీ కూడా ప్రభుత్వ భూములుగా తీసుకోవడం జరిగింది. ఆనాటి నుంచీ ఇవన్నీ ప్రభుత్వ భూములుగానే నమోదవుతూ వస్తున్నాయి. ఈ క్వశ్చన్ వచ్చిన తర్వాత నేను కూడా అధికారులతో వివరాలన్నీ తీయించాను. ఇవి ప్రభుత్వ భూములని ఈరోజు రికార్డుల్లో వున్నాయి. ఇది వక్ఫ్ భూమి, ప్రభుత్వ భూమి కాదంటూ ఎక్స్–ఎమ్మెల్సీ రెహ్మాన్ గారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ భూమిని వక్ఫ్‌బోర్డుకే ఇవ్వాలని వారు కోర్టుకెళ్లడం జరిగింది. ఇది ఈనాడు కోర్టులో వుంది. అడ్వకేట్ జనరల్‌గారే నేరుగా ఆర్గ్యుమెంట్స్ చేయడం జరిగింది. హైకోర్టు ఆర్డర్ కోసం దీన్ని పోస్ట్ చేసి వున్నారు. Let us see what will be the

outcome of the High Court. Wakf Tribunal లో దీనికి సంబంధించిన O.S. పెండింగులో వుంది. న్యాయస్థానంలో తుది తీర్పు వచ్చిన తర్వాత ఆ విషయాలన్నీ కూడా గౌరవ సభ్యులకు నేను తెలియజే స్తాను.

శ్రీ మహ్మద్ జానీః సార్, W.P.No.666 లో 1959లోనే ఈ భూమిని జాగీర్ నుంచి తప్పించి, ఇది వక్ఫ్‌బోర్డు భూమి అని హైకోర్టు తీర్పునిచ్చింది. ఆ తీర్పు కాపీ నాదగ్గర వుంది. 1654ఎకరాలు వక్ఫ్‌బో ర్డుకు చెందిన భూమి అని హైకోర్టు తీర్పునిచ్చింది. జాగీర్ అంతకు ముందే వుండేది, అయితే జాగీర్ నుంచి ఆ భూమిని తప్పించి వక్ఫ్‌బోర్డుకు ఇచ్చింది.

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly ) : Sir, as the Hon'ble Member Jani Saab was telling rightly, there is a Judgment of Hatiyath Court, passed in the year 1959, wherein, it was held that an extent of Ac.1654-00 of Darga Hazrath Hussain Shah Valli belongs to the Wakf Board. Subsequently, in the year 1959, the Hon'ble High Court of Andhra Pradesh in W.P. No. 666 of 1959 confirmed the said fact and this Writ Petition was not challenged till date, despite considerable time elapsed.

There are other areas, where I want to know the specific answer from the Hon'ble Minister. He says that the said lands were allotted to the APIIC, Infosys Company, Urdu University etc. My question is, whether the purpose for which, the lands were allotted was served, especially the allotment made to M/s Lanco Group of Companies, where the land was allotted for establishing Information Technology Sector to come up with Special Economic Zone? Did the Special Economic Zone come up there? Therefore, I feel, the land was not utilized for the purpose for which, it was allotted by the Government. In fact, the Residential Apartments have come-up on the said lands. Everyday, several Registrations are being taken-up, despite the orders passed by the Wakf Tribunal, Hyderabad to maintain status-quo. The Wakf Tribunal had barred either Registration, Mortgage, Leasing etc of these lands and directed that no such transaction should take place and the said status-quo orders are in force till date. Despite the orders of status-quo passed by the Wakf Tribunal, the Apartments are being registered, which are for residential purposes. Further, while entering into Agreement, M/s Lanco Group of Companies assured that more than 15000 jobs would come-up, but, nothing has been done. The investment to a tune of few thousands of Crores rupees was promised, but it was not done. However, in violation of the agreed terms, how can the allottee remain in the property, using it for the purpose other than for which, the land was originally allotted by the Government?

SRI S. INDRASAIN REDDY: Sir, the Hon'ble Member said M/s Lanco was allotted the land. But, nearly Ac.100-00 of land was purchased @ Rs.4 Crores per Acre by the Government. I want to know from the Hon'ble Minister, whether is it a fact that the Government got benefit out of this Rs.400 Crores deal?

12.20pm

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): صاحب! یہ منی کنڈہ وقف کی جو جائیداد ہے، اس کے اندر لکھا گیا ہے کہ یہ 79 اور 55 ایکڑ ہے۔ میں جاننا چاہتا ہوں کہ یہ زمین کب دی گئی، کہاں دی گئی، کس دورِ حکومت میں دی گئی، اور کس ریٹ پر دی گئی۔ ان چیزوں کی بھی تفصیلات معلوم ہونی چاہئے۔

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వ టైటిల్స్ ఉన్న భూమి జిల్లాలలో ఉన్నది, హైదరాబాదులో ఉన్నది. టీచర్లు కూడా అసోసియేషన్ పెట్టుకుని అడిగారు. వారికి ఇవ్వకుండా ఎవరెవరికో స్థలాలు ఇస్తున్నారు. దీనిమీద మంత్రిగారు స్పందించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, ప్రశ్న ఒకసారి సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మణికొండలోని 1755 ఎకరాల భూమిలో అధిక భాగాన్ని అనేక సంస్థలకు రాష్ట్రప్రభుత్వం కేటాయించిన విషయం వాస్తవమేనా, వాటి వివరాలేమి అని అడిగారు. అందుకు నేను చెప్పిన సమాధానం అవునండీ అని చెబుతూ, 1755 ఎకరాలలో 1170 ఎకరాలు అలాట్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. అందులో ఏపిఐఐసికి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఇచ్చింది. యూనివర్శిటీకి 200 ఎకరాలు, టిఎన్‌జివోలకు ఇచ్చిన సమాచారం కూడా చెప్పాను. 1959 వ సంవత్సరంలో జడ్జిమెంట్ వచ్చింది, 1961వ సంవత్సరంలో హైకోర్టు కన్‌ఫర్మ్ చేసింది అనే విషయాలను గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఆ వివరాలను నాకు ఇచ్చినట్లయితే, మా అధికారులకు పంపి దానిని పరిశీలించమని చెబుతాను. It is reserved for Judgment కాబట్టి, నాకు తెలిసినంతవరకూ ఆ వివరాలు కోర్టులో ఉండి ఉంటాయి. గౌరవ సభ్యులు ఏపిఐఐసి ద్వారా ఇచ్చిన భూములలో కొన్ని వయొలేన్స్ జరుగుతున్నాయని అన్నారు. తప్పకుండా ఏపిఐఐసి వారికి తగిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి క్రాస్ వెరిఫికేషన్ చేయమని చెబుతాను. అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏపిఐఐసికి ఇచ్చిన ట్రాన్సాక్షన్ గురించి అడిగారు, ఆ వివరాలు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ దగ్గర లేవు. నేను ఆ వివరాలను పంపించమని సంబంధిత శాఖకు చెబుతాను.

శ్రీ మహ్మద్ జానీః అసలు ప్రశ్న వేసింది నేను. నన్ను చాలామంది అడిగారు. అసెంబ్లీ స్టాఫ్ కూడా అడిగారు. M/s. Lanco Ac.198.00, M/s. Indian School Business Ac.250.00, M/s. Micro

Software Company Ac.54.00, M/s. Infro Technology Ac.50.00 and M/s. Wipro Company Ac.30.00 of total 1270 acres. ఈ విధంగా పలు సంస్థలకు స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఈ కంపెనీలు ఆ ప్రాపర్టీస్‌ను అనుభవిస్తున్నాయి. వాటికి సంబంధించిన డబ్బును వక్ఫ్ బోర్డుకు ఇవ్వండి. మణికొండ ల్యాండ్‌ను వక్ఫ్‌బోర్డుకు ఇవ్వండి. పేదలు చాలామంది ఉన్నారు. ఆ డబ్బు తీసుకొని పేదవాళ్లకు ఇళ్లు కట్టించి ఇవ్వండి.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వం వివిధ ఏజెన్సీలకు ప్రభుత్వ భూమిని అప్పగించడం జరిగింది. ఏపిఐఐసి, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హౌసింగ్ బోర్డు, డెల్ కంపెనీలకు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఇన్‌టర్న్ వారు వివిధ పరిశ్రమలకు, సెజ్‌లకు వేరే పర్పస్‌లకోసం కేటాయించారు. వారు కేటాయించిన అగ్రిమెంట్లు అమలు జరుగుతున్నాయా లేదా , వయొలేషన్స్ జరుగుతున్నాయా అని చూడడంలో ఆయా సంస్థలు విఫలమవుతున్నాయి. ప్రతి విషయాన్ని సభలోకి తీసుకువచ్చి మాట్లాడే పరిస్థితి నేడు వచ్చింది. రెవెన్యూ శాఖ కూడా ఒకసారి వారికి ఇచ్చేశాము కదా, ఇక It is their headache అనేటటువంటి పద్ధతి కరక్ట్ కాదు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కూడా ఇందులో ఇంటర్‌ఫియర్ అయి ఏఏ ఏజెన్సీలకు భూములు ఇచ్చారో, అవి సక్రమంగా జరుగుతున్నాయా లేదా, ఏమైనా వయొలేషన్స్ ఉన్నాయా అనేది చూడవలసిన అవసరమున్నది. లేదంటే, ఆ భూములను వెనక్కి తీసుకోండి. అంతేకాదు, వారిదగ్గర ఇంకా అదనంగా ల్యాండ్ ఉన్నది. ఇప్పుడు కూడా అదే పద్ధతి కొనసాగుతోంది. There is no change. అన్‌లైన్ పెట్టి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. Revenue Department is not aware of it. అసలు ప్రభుత్వ భూమిలో వారి మేనేజ్‌మెంట్ ఏమిటి? ఇందులో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. మనం చూస్తూ ఊరుకునే పరిస్థితి ఉండకూడదు. అసలు ఎవరెవరికి అలాట్ చేశారు, ఆ భూములు సక్రమంగా వినియోగించబడుతున్నాయా, లేదా? ఏమైనా వయొలేషన్లు జరుగుతున్నాయా అనేది చూడాలి. అటువంటి పరిస్థితి ఉన్నప్పుడు ప్రభుత్వం వాటిని టేకోవర్ చేయాలి. అలాట్ చేయని భూములపై ప్రభుత్వ అజమాయిషీ పెట్టుకోకపోతే ఎలా? వారు అటానమస్‌గా ఉండి ఇండిపెండెంట్‌గా పెత్తనం చలాయిస్తున్నారు. వారికి అకౌంటబిలిటీ, రెస్పాన్సిబిలిటీ ఏమీ లేవు సార్. వాళ్లని మానిటర్ చేస్తే తప్ప ఈ భూములు సద్వినియోగపడవు. మంత్రిగారు దానిమీద చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను. వక్ఫ్ భూములు కూడా దుర్వినియోగం జరిగాయి. వక్ఫ్ భూములను కూడా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించింది అనుకుని ఎవరికో ఇచ్చారు. అవి అగ్రిమెంట్ ప్రకారం జరిగిందా లేదా? అది కూడా జరగలేదు. దానిని రియల్‌ఎస్టేట్ వ్యాపారం కోసం వాడుతున్నారు. మరి దానిని ఎందుకు రద్దు చేయరు? అలాట్‌మెంట్‌ని రద్దు చేసి దానిని ప్రభుత్వమే అమ్మే పరిస్థితి తీసుకురండి. కొనుక్కున్నవారు ఎవరైతే అగ్రిమెంట్‌ను వయొలేషన్ చేసి, మిస్ యూజ్ చేశారో దానిని రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు నిర్దాక్షిణ్యంగా వెనక్కి తీసుకునే చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఒక మంచి ప్రశ్న ఉత్పన్నమయింది. ఇవాళ కౌన్సిల్‌లోఈ ప్రభుత్వం ముందుకు ఒక మంచి అవకాశం వచ్చింది. This is the best time for you to say that గతంలో జరిగిన తప్పులను మేము సరిచేసుకుంటాము. గతంలో ఏపిఐఐసి ద్వారా ఇచ్చిన స్థలాలను స్క్రూటిని చేసి మిగతా స్థలాన్ని మేము తీసుకుంటాము, ప్రభుత్వం ఇకమీదట ఎక్కడా తప్పు పడము అనే పాలసీని చెప్పవలసిన సమయమిది. You kindly inform the people of Andhra Pradesh లేకపోతే ఏపిఐఐసి అంటేనే భయం వేస్తోంది. అందులో ఎన్ని వందల కోట్ల రూపాయల ఫ్రాడ్ జరిగిందో మనందరకూ తెలుసు. వాళ్లు ఇరుక్కుంటున్నారు. అందుకని you come with the statement that you are going to be the clean....... అలాచెప్పకపోతే ఇదే విధంగా ఉంటుంది.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, the Hon'ble Minister has already stated that the matter related to the title is Sub-Judice and the case is between the Government and the Wakf Board. As per the Hon'ble High Court's orders which I have just now quoted that it was confirmed that it's a Wakf Property and why can't the Government come out and give back the land to the rightful owner. The main dispute is not between the Private Company and the Wakf Board. But, the dispute is between the Government and the Wakf Board. Further, I would like to know as to why the minorities are subjected to all these issues. Let the Hon'ble Court may decide this issue.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, ఇది 1949 నుండి ప్రభుత్వ రికార్డుల్లో ఇది ప్రభుత్వ భూమిగా ఉన్నది. కానీ, ఇంతకుముందు గౌరవ సభ్యులు 1959 లోనే ఇది వక్ఫ్ భూమి అని ఉన్నది, తరువాత దానిని 1961 లో ఇదే విషయాన్ని హైకోర్టు లో కనఫర్మ్ చేశారని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఆ వివరాలు నాకు ఇవ్వమని నేను అడగడం జరిగింది. It is reserved for judgment. ఇంతకు మించి నేను మాట్లాడడం కూడా కరక్ట్ కాదు. జడ్జిమెంట్ వచ్చినతరువాత వివరాలను గౌరవ సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. రెండవ విషయమేమంటే – మోహన్ రెడ్డిగారు టీచర్లకు సంబంధించి అలాట్‌మెంట్ గురించి అడిగారు. బీదవారికి ఏ విధంగా పట్టాలు ఇస్తున్నారో, అదే విధంగా ప్రభుత్వంలో పనిచేస్తున్న వారికి ఇళ్లు లేని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలనేది ప్రభుత్వ పాలసీ. సుప్రీంకోర్టులో కూడా కేసు పెండింగ్‌లో ఉన్నది. దాదాపు నాకు తెలిసి 70, 80 ఎంప్లాయిస్ అసోసియేషన్లు ఫామ్ అయ్యాయి. ప్రభుత్వం కూడా ల్యాండ్ ఐడెంటిఫై చేసి వాళ్లకు స్థలం ఇవ్వాలని ఉన్నాము గానీ, సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నది. అది రిజాల్వ్ అయిన తరువాత సంబంధిత చర్యలు చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మ. 12.30

రాష్ట్రంలో భూముల కేటాయింపు గురించి ప్రధానంగా ప్రతిపక్ష నాయకులు, సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావుగారు ప్రస్తావించడం జరిగింది. ఒక న్యూ లాండ్ అలాట్‌మెంట్ పాలసీను ఈ రాష్ట్ర

ప్రభుత్వం తీసుకుని రావడం జరుగుతుంది. ఇప్పటికే ఈ పాలసీపై పెద్ద ఎత్తున చర్చించడం జరిగింది. ప్రతిపక్ష నాయకులను కూడా సమావేశపరచి ఈ విషయం గురించి మాట్లాడడం జరిగింది. ఈ విషయం ప్రస్తుతం ముఖ్యమంత్రిగారి పరిశీలనలో ఉన్నది. ఈ సమావేశాలు ముగిసేలోపుగానే ఈ విషయంలో శాసన సభలో మరియు శాసన పరిషత్తులో ఒక పాలసీను ప్రవేశపెట్టడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : (మంత్రిని ఉద్దేశించి) వేరే విషయంలో ఏదో ఒక జాయింట్ కమిటీని నియమిస్తామని చెప్పారు?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : లేదు సర్. ప్రభుత్వ భూములకు సంబంధించి ఏవిధమైనటువంటి ఒక క్రొత్త భూముల కేటాయింపు పాలసీని తీసుకురావాలి అనే ఆలోచనతో ఒక పారదర్శకమైనటువంటి విధానాన్ని తయారు చేయడం జరిగింది. అతి త్వరలోనే ఆ పాలసీను తీసుకు రావడం జరుగుతుంది. ఈ పాలసీ ప్రకారం భవిష్యత్తులో ఇవ్వబోయేటటువంటి లాండ్ అలాట్‌మెంట్ ఎవరి ఇష్టానుసారం కాకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయించిన ప్రకారం ఒక శాస్త్రీయ పద్ధతిలో ఎటువంటి భూములు కేటాయించాలి, ఎంత భూమిని కేటాయించాలి, ఏ యాక్టివిటీకి ఎటువంటి భూమిని కేటాయించాలి, లీజుకివ్వాలా లేక ఎంత ధరకు యివ్వాలనేది మొత్తం ప్రొసీజర్ అంతా పారదర్శకంగా ఉంటుంది. పెద్దలు యిచ్చినటువంటి సలహాలన్నీ ఈ పాలసీలో క్రోడీకరించడం జరిగింది. అదే విధంగా గతంలో యిచ్చినటువంటి భూములు అన్యాక్రాంతమైనా, వయోలేషన్స్ చేసినా, పర్పస్‌కు ఉపయోగించకపోయినా వాటిని కూడా రెవ్యూ చేయడం జరుగుతుంది. వీటన్నింటికి కూడా పెద్దలు సూచించినట్లు ఏ శాఖకు ఇష్టమొచ్చినట్లు ఆ శాఖ చేయకుండా, సి.సి.ఎల్.ఏ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తరువాత సీనియర్ మోస్ట్ ఆఫీసర్ కాబట్టి సి.సి.ఎల్.ఏను ఛైర్మన్‌గా నియమించి, ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అథారటీని మేము కాన్‌స్టిట్యూట్ చేయడం జరుగుతుంది. లాండ్ యుటిలైజేషన్, ల్యాండ్ అలాట్‌మెంట్, ల్యాండ్ అతిక్రమణలు మొదలగు వాటిపై ఛైర్మన్‌కు సంపూర్ణమైనటువంటి అధికారాలు యివ్వడం జరుగుతుంది. వీలైనంత త్వరలో అంటే పది రోజులలోగా అటువంటి పారదర్శక విధానాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ ఆస్థులను రక్షించడానికి అన్ని రకాల చర్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

(ట్రెజరీ బెంచీల నుంచి చప్పట్లు)

శ్రీ మహ్మద్ జాని: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తానికి ఏదైనా పాలసీ తీసుకురండి. ఫర్వాలేదు. కానీ, ఈ విషయంలో రెవెన్యూ శాఖ మరియు వక్ఫ్ బోర్డు కలిసి చర్చించుకుని ఒక ఒప్పందానికి రమ్మని చెప్పండి.

శ్రీ టి. భాను ప్రసాద రావు : అధ్యక్షా, ప్రభుత్వ భూముల కేటాయింపు గురించి జాయింట్ కమిటీని నియమిస్తామని స్పీకర్‌గారు ప్రామిస్ చేశారు, హామీని కూడా యివ్వడం కూడా జరిగింది. కానీ జరిగిందేమిటంటే, కేవలం అసెంబ్లీకి సంబంధించినటువంటి కమిటీని మాత్రమే నియమించారు. ఆ కమిటీలో శాసనపరిషత్తు సభ్యులెవరూ లేరు. శాసన పరిషత్తునుంచి కూడా సభ్యులను ఆ కమిటీలో నియమించవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ జాని: అధ్యక్షా, రెవెన్యూ శాఖ మరియు వక్ఫ్ బోర్డు కలిసి కూర్చుని చర్చించమనండి. వీలు కాకపోతే వక్ఫ్ బోర్డుకు పైసలివ్వండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, పెద్దలకు అన్ని విషయాలు తెలుసు. సభ్యులు శ్రీ మహ్మద్ జానీ మా కంటే చాలా సీనియర్ సభ్యులు, మంత్రిగా కూడా పనిచేశారు. మిగిలిన శాఖలు కలసినపుడు నేనేదో ఒక హామీని యివ్వడం సరికాదు. ఈ విషయం కోర్టులో ఉంది. కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ఆ విషయం కమ్యూనికేట్ చేయడం బాగుంటుంది. కోర్టులో పెండింగ్ ఉన్న ఆ విషయంపై నేను యిక్కడ మాట్లాడడం సరికాదు. జాయింట్ హౌజ్ కమిటీ అనేది ప్రభుత్వ పరిధిలో లేదు. తమరు, స్పీకర్‌గారు కలిసి ఈ విషయంలో నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది.

MR.CHAIRMAN: I have already announced in the House that they were calling names from this August House.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : కమిటీ వేశారని ప్రెస్‌లో వేశారు. ప్రతిపక్ష సభ్యులు చాలా తక్కువమంది ఉన్నారని అక్కడేదో జరిగింది.

MR.CHAIRMAN: It’s a serious issue.

శ్రీ మహ్మద్ జాని: అధ్యక్షా, ఇంతకు ముందు మీరు రూలింగ్ యిచ్చారు, మీరు హామీ యిచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ : రెవెన్యూ మంత్రిగారూ, కమిటీ వేశారా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, పెద్దలందరికీ తెలియనిది కాదు. జాయింట్ హౌజ్ కమిటీ అనేది ప్రభుత్వ పరిధిలో ఉండదు.

మిస్టర్ ఛైర్మన్ : ఆ ప్రస్తావన మాకు యిక్కడకు కూడా వచ్చింది. They were also calling the names.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, తమరు మరియు స్పీకర్‌గారు ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోండి. మీ నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాము.

మిస్టర్ ఛైర్మన్ : నాతో సంప్రదించి కమిటీ సభ్యులను తీసుకుంటానని స్పీకర్‌గారు కూడా చెప్పారు. No problem, I will speak with the Hon'ble speaker.

SRI JUPUDI PRABHAKARA RAO: Sir, if they are not at all interested to consider the issues of this August House. మీరు ఒక కమిటీని ఈ సభలో కాన్‌స్టిట్యూట్ చేయండి. ఈ సభలో కమిటీలు లేకపోతే మనం వేద్దాము. శాసనసభ్యులు చైనా వెళుతున్నారు. మనం జపాన్ పర్యటనకు వెళదాం. మనం కూడా చర్చ చేద్దాము. పెద్దల సభను గౌరవించవలసినరీతిలో అసెంబ్లీ కన్సిడర్ చేయకపోతే మనమంతా ఈ సభను జస్ట్ లైక్ లాఫింగ్ క్లబ్‌లా నడిపిస్తే కష్టం. ఒక మంత్రిగారు రాకపోతే క్వశ్చన్ అవర్‌ను వాయిదా వేసి మళ్లీ మనం చర్చ జరుపుతున్నటువంటి సంప్రదాయం గతంలో ఉన్నదా ? ఈ హౌజ్ కమిటీ విషయం చాలా సీరియస్ విషయం. ఈ హౌజ్‌ను కూడా కన్సిడర్ చేసి జాయింట్ హౌజ్‌గా పరిగణించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی(Sri Syed Altaf Hyder Razvi) : صاحب! میں نے آپ کو آرڈر کی ایک کاپی بھیجی ہے۔ آپ بھی اس کو پڑھئے۔

O.S. No.7 of 2011 it's a Status Quo Order" on all kinds of sales, lease, rent.

صاحب! وہاں پر روزانہ registrations ہورہے ہیں، اور لوگ فلیٹس کو occupy کررہے ہیں۔ حکومت کو وہاں فوراً جاکر کورٹ کے آرڈر کو implement کرنا چاہئے۔ زمینوں کو جو بیچا جارہا ہے، ان کے registrations کو stay کروانا چاہئے۔ وہاں کام کو فوری بند کروانا چاہئے۔

Otherwise, it will attract to various litigations and some other parties might enter into this case. Therefore, I kindly request the Hon'ble Minister to stop the works of registration as of today and we want clear assurance from the Hon'ble Minister in this regard.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : కొన్ని వందల మంది విక్టిమ్స్ అవుతున్నారు. కాబట్టి దానిపై ప్రభుత్వం సీరియస్ చర్య తీసుకోవాలి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని విషయాలు నా దృష్టి కి తీసుకు రావడం జరిగింది. వారిదగ్గరున్న కోర్టు డైరక్షన్‌కి సంబంధించిన సమాచారాన్ని నా చేతికివ్వమనండి. తప్పకుండా మా అధికారులకు ఈ విషయంలో ఆదేశాలివ్వడం జరుగుతుంది. వేరే శాఖలతో కూడా వారు కోఆర్డినేట్ చేస్తారు. Government will certainly take necessary steps in this regard.

جناب ابراہیم بن عبداللہ مسقطی (Sri Ibrahim Bin Abdullah Masquati): صاحب! یہ کام اگر شروع کیا جائے تو ساری اوقافی جائیدادوں کا تحفظ ہوسکتا ہے، ورنہ اگر اسی طرح ٹال مٹول سے کام لیا جائے، تو ساری اوقافی جائیدادیں تباہ ہوسکتی ہیں۔

మ.12.40

**అనావృష్టికి గురైన మండలాల్లోని రైతులకు నష్టపరిహారం**

ప్రశ్న నెం.6183 (110)

సర్వశ్రీ దాడి వీరభద్ర రావు, పోట్ల నాగేశ్వర రావు, నిమ్మకాయల చినరాజప్ప, ఎం.ఎల్.సి.లు,

**గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

ఇ) అనావృష్టి మండలాలుగా ప్రకటించిన మండలాలలోని రైతులకు విస్తరింపచేసిన సహాయ కార్యకలాపాలేమిటి;

ఈ) అంచనావేసిన నష్టాలతోపాటు గత 7 సంవత్సరాలలో సంభవించిన అనావృష్టి, తుపాను, ప్రకృతి వైపరీత్యాలు మున్నగు వాటి వివరాలేమిటి;

ఉ) రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరిన సహాయం, ప్రతి విపత్తుకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొత్తాల వివరాలేమిటి?

**(సమాధానం)**

**గౌరవనీయ రెవెన్యూ శాఖ మంత్రి**
**(శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి)**

ఇ) * మొత్తం 878 మండలాలను అనావృష్టి పీడిత మండలాలుగా ప్రకటించడమయింది.

* 51.54 లక్షల సన్న / చిన్నకారు (48,33,108), ఇతర రైతులకు (3,20,559) చెందిన 34.24 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలోని వ్యవసాయ పంటలు సాధారణ దిగుబడిలో 50 శాతానికి మించి దెబ్బతిన్నాయి.

* 34,161 మంది సన్న / చిన్నకారు, ఇతర రైతులకు చెందిన 45,912 హెక్టార్ల విస్తీర్ణంలోని ఉద్యానవన పంటలు సాధారణ దిగుబడిలో 50 శాతానికి మించి దెబ్బతిన్నాయి.

* ప్రభుత్వం 12-01-2012 తేదీన కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖకు విజ్ఞాపనను సమర్పించి, ఉత్పాదక సబ్సిడీగా రూ.753.79 కోట్ల మొత్తంతోసహా ప్రస్తుతమున్న ప్రభుత్వ ఆర్థిక సహాయ ప్రమాణాల (2005-10) ఆధారంగా రూ.2584.42 కోట్ల మొత్తానికి కేంద్ర సహాయాన్ని కోరింది.

* ఎన్‌డిఆర్‌ఎఫ్ (జాతీయ విపత్తు స్పందన నిధి) నుండి అందే ఆర్థిక సహాయానికి సంబంధించిన అంశాలు, ప్రమాణాలను కేంద్ర ప్రభుత్వం 16-01-2012 తేదీ నుండి సవరించినందున, ఉత్పాదక సబ్సిడీ నిమిత్తం రూ.1128.74 కోట్ల మొత్తంతోసహా రూ.3006.41 కోట్ల మేరకు కేంద్ర సహాయానికిగాను ప్రభుత్వం 15-02-2012 తేదీన సవరించిన ప్రతిపాదనలను సమర్పించింది. 9 మంది సభ్యులతో కూడిన ఒక వివిధ మంత్రివర్గాల కేంద్ర బృందం 2012, ఫిబ్రవరి మొదటి వారంలో అనావృష్టి పీడిత మండలాలను సందర్శించింది.

ఆ), ఇ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనసభ ప్రశ్న నెం. 6183 లోని (బి), (సి) ఖండాలకు సమాధానం

**2004-05 నుండి 2010-11 వరకు కేంద్ర ప్రభుత్వం నుండి కోరిన నిధులు, ఎన్ సి సి ఎఫ్ / ఎన్ డి ఆర్ ఎఫ్ నుండి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి, విడుదల చేసిన మొత్తం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అయ్యే అదనపు భారం**

| సంవత్సరం | విపత్తు | మెమోరాండం ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుండి కోరిన నిధులు | ఎన్ సి సి ఎఫ్ / ఎన్ డి ఆర్ ఎఫ్ నుండి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం | ఎన్ సి సి ఎఫ్ / ఎన్ డి ఆర్ ఎఫ్ నుండి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం | అన్ని విపత్తుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అయ్యే అదనపు భారం |
|---|---|---|---|---|---|---|
| 2004-05 | సునామి | 317.00 | 117.88 | 117.88 | 541.37 | 423.49 |
| | **మొత్తం** | **317.00** | **117.88** | **117.88** | **541.37** | **423.49** |
| 2005-06 | 2005, సెప్టెంబరులో వరదల కారణంగా పెను తుఫాను, భారీ వర్షాలు | 2470.37 | 100.00 | 100.00 | 529.36 | 429.36 |
| | **మొత్తం** | **2470.37** | **100.00** | **100.00** | **529.36** | **429.36** |
| 2006-07 | అనావృష్టి | 536.06 | 56.56 | 56.56 | **672.43** | |
| | 2006, సెప్టెంబరులో తుఫాను / వర్షాలు / వరదలు (రూ.1200.85 కోట్లు + 115.17) | 1316.02 | 207.96 | 207.96 | | |
| | తుఫాను, వర్షాలు / 2006, ఆగష్టులో వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా నదులకు వరదలు | 3455.23 | | | | |
| | 2010, మేలో ఒగ్ని' తుఫాను | 415.59 | | | | |
| | **మొత్తం** | **5722.90** | **264.52** | **264.52** | **672.43** | **407.91** |
| 2007-08 | 2007, జూన్ లో అనుకోని ఆకస్మిక వరదలు / భారీ వర్షాలు | 396.39 | 0 | 0 | **409.37** | **409.37** |
| | 2007, నవంబరులో భారీ వర్షాల కారణంగా వరదలు | 578.73 | 0 | 0 | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | మొత్తం | 975.12 | 0 | 0 | 409.37 | 409.37 |
| 2008-09 | 2008, మార్చి, ఏప్రిల్ లో భారీ వర్షాలు, వడగళ్ళ వానలు | 105.16 | 29.82 | 29.82 | 444.95 | |
| | 2008, ఆగష్టులో భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు | 344.39 | | | | |
| | మొత్తం | **449.55** | **29.82** | **29.82** | **444.95** | **415.13** |
| 2009-10 | 2009లో అనావృష్టి | 9747.42 | 572.91 | 465.15 | 627.68 | 162.53 |
| | 2009లో కర్నూలు వరదలు | 11707.86 | 606.88 | 427.99 | 908.81 | 480.82 |
| | మొత్తం | **21455.28** | **1179.79** | **893.14** | **1536.49** | **643.35** |
| 2010-11 | 2010లో లైలా తుఫాను | 1357.41 | 74.78 | 64.28 | 327.04 | 262.76 |
| | 2010లో నైఋతి రుతుపవనాలు | 5093.88 | 264.54 | 227.41 | 162.39 | -65.02 |
| | 2010లో జల్ తుఫాను | 1585.53 | 172.23 | 148.06 | 363.7 | 215.64 |
| | 2010, డిసెంబరులో వాయుగుండం | 1207.72 | 224.1 | 192.64 | 659.51 | 466.87 |
| | మొత్తం | **9244.54** | **735.65** | **632.39** | **1512.64** | **880.25** |
| | వెరశి మొత్తం | **40634.76** | **2427.66** | **2037.75** | **5646.61** | **3608.86** |

**గమనిక :** i) 2009లో అనావృష్టి, 2009లో వరదల కారణంగా ఉన్నత స్థాయి కమిటీ (హెచ్ ఎల్ సి) ఆమోదించిన రూ.1179.79 కోట్లకుగానూ విపత్తు సహాయ నిధి (సి ఆర్ ఎఫ్)లో లభ్యంగా ఉన్న రూ. 286.65 కోట్ల మిగులును సి ఆర్ ఎఫ్ ప్రమాణాల ప్రకారం తక్షణమే విపత్తును తగ్గించడానికి మినహాయించడమయింది. మిగిలిన రూ.893.14 కోట్లను మూడు వాయిదాలలో (అంటే., 2009-10లో రూ. 500.00 కోట్లు, రూ. 185.81 కోట్లు, 2011, మార్చి నెలలలో రూ. 207.33 కోట్లు ) విడుదల చేయడమయింది.

ii) 2010-11లో సంభవించిన నాలుగు ప్రకృతి విపత్తుల కారణంగా హెచ్ ఎల్ సి., ఆమోదించిన రూ. 735.65 కోట్లకుగానూ తక్షణమే విపత్తు నివారణ కోసం లభ్యంగా ఉన్న రూ. 103.26 కోట్లను మినహాయించడమయింది. మిగిలిన రూ. 632.39 కోట్లను రెండు వాయిదాలలో (అంటే., సిఆర్ ఎఫ్ ప్రమాణాల ప్రకారం లైలా తుఫాను కోసం రూ. 74.78 కోట్లు, 2010-11 లో అడ్వాన్సుగా రూ.300.00 కోట్లు, 2011-12, జూన్ నెలలో మిగిలిన రూ. 257.61 కోట్లు) విడుదల చేయడమయింది.

iii) 2010-11 లో సంభవించిన విపత్తుల విషయంలో 15-2-2012 వరకు చేసిన విడుదలలను చూపడమయింది..

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఎప్పుడూ లేనంతటి కరువుకు 878 మండలాలు గురైతే, పూర్తిగా నష్టపోయిన పంటలను పరిశీలన చేయడానికి వీలులేని సమయంలో, అంటే ఐదు, ఆరు నెలలు ఆలస్యంగా కేంద్ర ప్రభుత్వం తాలూకు కమిటీ వచ్చి ప్రభుత్వం ఇచ్చిన ఫోటోల మీద ఆధారపడి అసెస్‌మెంట్ చేయడం దురదృష్టకరమైన విషయం. కేంద్ర కమిటీ సకాలంలో ఇక్కడకు రావడంలో ఎందుకు జాప్యం చేసింది? అది వారితప్పా లేక వారిని రప్పించడంలో మనం సరియైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యామా? మంత్రిగారిని అడుగుతున్నాను.

అలాగే రైతుల లోన్‌లను రీషెడ్యూల్‌మెంట్ చేస్తున్నట్లు గతంలో చెప్పారు కానీ ఇప్పటివరకు చేయలేదు. వడ్డీలు కూడా పేరుకుపోయాయి. ఈ రబీ నుండి వడ్డీలేని రుణం ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే రైతుకు బకాయి ఉండకూడదనే నిబంధన విధించారు. రైతులు వడ్డీ పూర్తిగా

చెల్లించి ఉంటేనే ఇది వర్తిస్తుంది. కానీ రైతులు వడ్డీ చెల్లించలేని పరిస్థితిలో ఉన్నందున కొత్తగా లోన్ తీసుకోవడం ఉండదు. అలాగే వడ్డీలేని రుణాల్ని ఇచ్చే పరిస్థితి ఉండదు. రీషెడ్యూల్‌మెంట్ చేయకపోయినా రబీ వరకు అప్రూవ్ అయిన వడ్డీని మాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుందా? ఆ విధంగా మాఫీ చేసినట్లయితే వడ్డీలేని రుణం రైతులందరికీ వర్తిస్తుంది కనుక వడ్డీని మాఫీ చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా?

ఇన్‌పుట్ సబ్సిడీని గానీ, నష్టపరిహారం గానీ ఇంతవరకు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగినా వారు సకాలంలో సహాయం చేసే పరిస్థితి లేనందువల్ల, కనీసం రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఆ విధంగా ఎందుకు చర్యలు తీసుకోలేదు? అదేవిధంగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నాము.

గతంలో కరువు వచ్చినప్పటికీ రైతులకు విత్తనాలను సగం రేటుకు గానీ, సబ్సిడీ రేటుకు గానీ ఇచ్చే పరిస్థితి ఉండేది. ఈసారి ఆ విధంగా కూడా చేయలేదు. విత్తనాల సరఫరా చేయడంలో కూడా విఫలమయ్యాము. ఒకపక్క ఎరువుల ధరలు విపరీతంగా రెండు, మూడు రెట్లు కూడా పెరిగిపోతున్న పరిస్థితులు ఉన్నాయి. రైతు నడ్డి విరిగిపోయిన పరిస్థితిలో ఏదో ఒక సహాయం చేసి చూపించాలి. విత్తనాల సరఫరాలో కూడా తగిన చర్యలు ఎందుకు తీసుకోలేదు? అదే విధంగా ఎరువుల రేట్లు తగ్గించకపోతే రైతు నిలబడే పరిస్థితిలేదు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ తగ్గించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువులపై కొంతవరకైనా సబ్సిడీ ఇప్పించాల్సిన అవసరం ఉంది కనుక ఆ విధంగా చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ః అధ్యక్షా, ఈ సంవత్సరం 878 కరువు మండలాలుగా, 2009-10 సంవత్సరంలో దాదాపుగా 900 కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. అలాగే జల్, లైలా తుఫాన్ల వల్ల వచ్చిన నష్టాల నుండి రైతాంగాన్ని ఆదుకోవడానికి 2010-11 సంవత్సరంలో కిరణ్‌కుమార్‌రెడ్డిగారి నాయకత్వంలోని ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకు సహాయం అందజేయడం జరిగింది. వర్షాభావం తక్కువగా ఉండడంవల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోవడంతోబాటు ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగింది. రైతులకు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే కార్యక్రమంగానీ, లేదా ఇన్స్యూరెన్స్‌కు సంబంధించిన నష్టపరిహారం చెల్లించే కార్యక్రమంగానీ ప్రభుత్వం ఎంత త్వరగా చర్యలు తీసుకునేది తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, తుఫాన్లు, అధిక వర్షాలు, అనావృష్టి, కరువు, ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు, గ్రామాలు ఇబ్బందులపాలవుతున్న పరిస్థితి ఉంది. ఈ ఏడు సంవత్సరాలు జరుగుతున్నది ఒక ఎత్తు అయితే ఈ సంవత్సరం ప్రకటించిన 878 మండలాలలో ఇంతవరకు సహాయక చర్యలు ఏ మాత్రం

లేవు.  ఆలస్యంగా వచ్చిన కేంద్ర బృందం కూడా ఫోటోలు, ఎగ్జిబిషన్‌లకే పరిమితమైంది.  ఇప్పటికే త్రాగునీటి సమస్య పెద్ద ఎత్తున వచ్చింది.  మనుష్యులకే కాదు, పశువులకు, పశు గ్రాసానికి కూడా త్రాగునీటి సమస్య వచ్చింది.  దానిమీద ఏం చర్యలు తీసుకున్నారో తెలియజేయవలసిందిగా  మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః  అధ్యక్షా,  అమౌంట్ రిలీజ్ చేసినట్లుగా  సంఖ్య ఉంది  కానీ,  ఎంత ఖర్చు పెట్టారనే వివరాలు లేవు.  అకాల వర్షాలు, వడగళ్ళ వానలు పడి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించారా?  ఉదాహరణకు మా నల్గొండ జిల్లాలో రు.85 లక్షలు  మంజూరు అయితే ఇప్పటిదాకా అందించలేదు.  డి.డి.ఆర్.సిలో  మేము మాట్లాడితే పదిహేను రోజులలో అందజేస్తామని జానారెడ్డిగారు అన్నారు.  కానీ ఇప్పటిదాకా అందించలేదు కారణమేమిటి?  ఎప్పటిలోగా అందజేస్తారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాము.

మ. 12.50

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః  అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం గత సీజనులో వచ్చిన కరవు పరిస్థితుల దృష్ట్యా అనగా ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యానికి సుమారు 55 లక్షల టన్నుల ఆహార ఉత్పత్తుల దిగుబడికి గండి పడింది.  దానికి మీరు ఏం చర్యలు తీసుకుంటున్నారు.  అలాగే మంచినీటి సరఫరాకు సంబంధించి గ్రామాలలో  పగటి పూట విద్యుత్తు ఉండడం లేదు.  రాత్రి పూట కూడా మీరు కేవలం 2, 3 గంటలు మాత్రమే కరెంటు ఇచ్చే పరిస్థితి ఉండడం వలన మంచి నీటి సరఫరా జరగడం లేదు.  ఈ కరవుకు సంబంధించి ఏం చర్యలు తీసుకుంటున్నారు?  మరొక విషయం ఏమిటంటే, గత ఆరు సంవత్సరాలలో కేంద్ర నుండి సుమారు రూ.40,000 కోట్ల సహాయం అడిగారు.  మీకు కేంద్రం నుండి వచ్చింది మాత్రం కేవలం రూ,2,000 కోట్లే.  దీనికి సంబంధించి మీరు కేంద్రం మీద అదనపు ఒత్తిడి తీసుకు వచ్చి, అదనంగా కరవు సహాయం తీసుకురావడానికి ప్రభుత్వం చేసినటువంటి ప్రయత్నాలు ఏమిటో తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః  అధ్యక్షా, వరుసగా సంభవించినటువంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చింది.  కాకపోతే, ఒక ప్రత్యేకమైన ఉదాహరణను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తాను.  తూర్పుగోదావరి జిల్లాలోని కడియం మండలంలో రైతులకు నష్టపరిహారం ఇచ్చారో, వారికి ఇచ్చిన చెక్కులు ఎలా ఉన్నాయంటే, రూ.15/-లతో ఒక చెక్కు, రూ.20.00లతో ఒక చెక్కు, ఏదైతే రూ.25.00లతో మరొక చెక్కును ఇచ్చారు.  ఈ రకమైన చెక్కులను రైతులకు ఇవ్వడం ద్వారా వారిని అపహాస్యం చేసే పరిస్థితి కన్పించింది.  ఆ చెక్కులను పంచడానికి మేము వెడితే, మా ఎదురుగానే వారు ఆ చెక్కులను చింపివేసిన సంఘటనలు కూడా జరిగాయి.  ఇది ఎందుకు

జరిగింది? స్థానికంగా ఉన్నటువంటి వారు ఏ రకమైన చర్యలు తీసుకున్నారని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ బృందం సకాలంలో వచ్చి చూసినట్లయితే, నష్టం ఏ మేరకు జరిగిందన్నది తెలుస్తుంది. దయచేసి ఈ పాలసీని ఛేంజ్ చేసుకునే అవకాశం కనుక ఉంటే, ఈ ప్రభుత్వం పెద్దల సభగా, రెవెన్యూ శాఖామాత్యుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఇంత విపరీతమైన కరవు ఎన్నడూ సంభవించలేదు. మా ఖమ్మం జిల్లాలోనే సుమారు 878 మండలాలు మొత్తం జిల్లా అంతా కరవుగా డిక్లేర్ చేయబడిన విషయం. కరవు అయిపోయిన తరువాత ఎప్పుడో ఆరు నెలలు దాటిన తరువాత కేంద్ర ప్రభుత్వం వారు వచ్చి చూడడంపై చాలామంది విమర్శిస్తున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వారు సకాలంలో వచ్చి, సుమారు రూ.3,000 కోట్లు పై చిలుకు సాయం కోరిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇతోధికంగా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఆయన పరిధిలో ఉన్నంతవరకూ చేయవలసిన ఆర్థిక సహాయాన్ని చేశారు. వాటికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా ఇతోధికంగా సాయం అందించాలని మీ ద్వారా కోరుతూ, కేంద్ర ప్రభుత్వ బృందం రాబోయే రోజులలో అయినా సకాలంలో విజిట్ చేయాలని కోరుతున్నాను. భగవంతుని దయవలన అటువంటి పరిస్థితులు రాకూడదని కోరుకుంటున్నాము. ఒక వేళ అటువంటి విపత్తులు కనుక వచ్చినట్లయితే సకాలంలో స్పందించే విధంగా ఈ పాలసీని మార్చాలని మీ ద్వారా కోరుతున్నాము.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన ప్రశ్న. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, ప్రతిపక్ష సభ్యులు శ్రీ దాడి వీరభద్ర రావు గారు ఆందోళన చెందినట్లుగా కేంద్ర ప్రభుత్వ బృందం ఆలస్యంగా రావడం వలన మనకు నష్టం జరుగుతోందని...

మిస్టర్ ఛైర్మన్ ః సకాలంలో రాలేదని ...

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః సకాలంలో రాలేదు. దానికి ప్రధానమైన కారణం ఏమిటంటే, ఇది కేంద్ర ప్రభుత్వానిది తప్పు కాదు, అటు కమిటీది తప్పు కాదు, ఈ ప్రభుత్వానిదీ తప్పు కాదు, పరిస్థితి ...

శ్రీ చేరుపల్లి సీతారాములు ః జనాలది తప్పు...

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః పూర్తిగా వింటే కదా, కామ్రేడ్. అంత తొందరపడితే ఎలా? అధ్యక్షా, వీటికి సంబంధించి ఎన్యూమరేషన్ చేయాలి. కరవు రావడంతోనే ఇబ్బందులు ఏర్పడ్డాయన్న తక్షణమే మేము ఎన్యూమరేషన్ చేయమని ఆదేశాలు ఇచ్చాము. కొన్ని జిల్లాలలో ఎన్యూరేషన్ జరిగింది. మరి కొన్ని జిల్లాలలో ఎన్యూమరేషన్ జరిగే పరిస్థితులు ఆ రోజుల్లో లేవు. అందుకు కారణం సకల జనుల సమ్మె.

పరిస్థితి ఇలా ఉంటే, కేంద్ర ప్రభుత్వానికి ఏ విధంగా నివేదిక పంపాలి? కొన్ని జిల్లాలలో ఎన్యూరేషన్ జరిగి, కొన్ని జిల్లాలలో జరగకపోవడం వలన వారికి ఏ విధంగా ఆ నివేదికను పంపాలి? అందువలనే ఆ ఎన్యూమరేషన్ పూర్తిగా అయ్యేంతవరకూ మేము కేంద్ర ప్రభుత్వానికి పూర్తిగా నివేదికను పంపలేకపోయాము. అందువలనే కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపించడంలో ఆలశ్యం జరిగింది. అంతేగాకుండా, అధికారులు కూడా ఎవరూ లేరు. వి.ఆర్.ఓ.లు కానీ, వ్యవసాయ శాఖ అధికారులు మొదలైన వారు ఎవరూ కూడా క్షేత్రస్థాయికి వెళ్ళి నివేదిక ఇచ్చే పరిస్థితి లేదు. Let's not go too much into that subject. అందువల్లనే మనం ఇవన్నీ ఎన్యూమరేషన్ చేసి, మండలాలను డిక్లేర్ చేసి, ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపడానికి ప్రధానమైన కారణం. మనం నివేదికను పంపిన వెంటనే కేంద్ర ప్రభుత్వ బృందం వచ్చారు. అంతకు తప్పితే, వారికి ఎటువంటి ఉద్దేశ్యాలూ ఆపాదించవలసిన అవసరం లేదు. ఏది ఏమైనప్పటికీ...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః భవిష్యత్తులో అయినా...

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః భవిష్యత్తులో అటువంటి అవరోధాలు రాకూడదని కోరుకుందాము. ఏది ఏమైనా, ఆ ప్రయత్నాలను మనమందరము కలిసి చేద్దాము. మనం ఎప్పుడు కోరితే, అప్పుడు కేంద్ర ప్రభుత్వం వస్తుంది. మరొక విషయం రీ-షెడ్యూల్ మెంట్ జరగడం లేదని అన్నారు. గత సంవత్సరం రీ-షెడ్యూల్‌మెంట్లు జరిగాయి. 2, 3 రోజులలో ఎస్.ఎల్.బి.సి. కూడా ఉంది. ఈ విషయమై ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలోనే ఎస్.ఎల్.బి.సి. ఇదే జూబ్లీ హాలులో జరుగుతుంది. తప్పకుండా బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడు ఈ కరవు దృష్ట్యా ఇవన్నీ రీ-షెడ్యూల్‌మెంట్ జరగవలసిందే. వడ్డీ లేని ఋణాలను వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ప్రతి రైతుకు అందించాలనే స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతోంది.

అదేవిధంగా, ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి కోరడం జరిగింది. ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి కేవలం ఒక హెక్టారుకు రూ.1500లు ఉంటే, ఈ రోజు రూ.6,000లకు ఇన్‌పుట్ సబ్సిడీని పెంచడం జరిగింది. దాదాపు రూ.1800 కోట్ల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీని ఈ రోజున సుమారు 34 లక్షల హెక్టార్లలో నష్టపోయిన రైతాంగానికి ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. నేను గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే, ఇప్పటికే మా డిపార్టుమెంట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ నుండి ఫైనాన్స్‌కు వెళ్ళింది. నేను ఫైనాన్స్ మినిస్టరుగారితో కూడా మాట్లాడాను. ముఖ్యమంత్రిగారితో కూడా ఈ విషయం మాట్లాడాను. అంతేగాకుండా, ఖరీఫ్ పంట పెట్టే లోపల వారికి ఇన్వెస్ట్‌మెంట్ కావాలి కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ద్వారా వాటిని తెప్పించే ప్రయత్నాలు చేద్దాము. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆలశ్యం అయినట్లయితే, రైతులకు పెంచిన వాటి ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ ప్రకారం దాదాపు రూ.1800 కోట్ల

రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడీని అందించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మరొక సభ్యులు మాట్లాడుతూ, సబ్సిడీ సీడ్ ఇవ్వలేదన్నారు. కానీ, అది కరెక్టు కాదు. దయచేసి ఈ అంశాన్ని గౌరవ సభ్యులు గ్రహించాలి. మొన్న రబీ లోనే సబ్సిడీ సీడ్ ఇచ్చాము. ఖరీఫ్‌లో కూడా చాలా పెద్ద ఎత్తున రైతులకు ఇవ్వడం జరుగుతుంది.

అంతేగాకుండా, గౌరవ సభ్యులు పశుగ్రాస కేంద్రాలకు సంబంధించి అడుగుతున్నారు. ఇప్పటికే వాటిని ఐడెంటిఫై చేయమని చెప్పాము. దీనికి సంబంధించి మొన్ననే నేను కూడా రెవ్యూ చేశాను.

అదేవిధంగా త్రాగునీటికి సంబంధించి ఫైనాన్స్ డిపార్టుమెంటు మొన్ననే క్లియర్ చేస్తున్నారు. అదేవిధంగా అందరికీ "నరేగా" ద్వారా అందరికీ పనులు కల్పించేవి ఇవన్నీ కూడా కేవలం అధికారులు చేయడమే కాకుండా, ఎం.ఎల్.ఏ.లు, ఎం.ఎల్.సి.లు, ఎం.పి.లు, మంత్రులందరూ కలిసి కృషి చేద్దాము. ఈ విషయమ్పై, నిన్ననే ముఖ్యమంత్రి గారు క్యాబినెట్‌తో కూడా మాట్లాడడం జరిగింది. అంతేగాకుండా, క్యాబినెట్ సబ్ కమిటీని కూడా కాన్‌స్టిట్యూట్ చేశారు. ఈ కరవు పరిస్థితులలో ప్రజలు వలసలు వెళ్ళకుండా అందరికీ పనులు కల్పించాలి. త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా పశుగ్రాసానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే, ఇప్పటికే పెద్ద ఎత్తున సుమారు 75 శాతం సబ్సిడీతో సీడ్ ఇవ్వడం జరిగింది. నరేగాలో చాలా పెద్ద ఎత్తున పెరీనియల్ గ్రాస్‌ను కూడా పెంచడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇవన్నీ పెద్దఎత్తున మానిటరింగ్ చేయడానికి ప్రజాపథం గానీ, మరొక పేరిట వచ్చే ఏప్రిల్, మే మాసాలలో తప్పకుండా మనమందరం గ్రామాలకు వెడదాము. క్యాబినెట్ సబ్ కమిటీలో నేను కూడా ఒక సభ్యుడిని. త్వరలోనే ఒక నాలుగు, ఐదు రోజులలో విధివిధానాలతోపాటు, వాటికి కావలసిన నిధులను కూడా ప్రభుత్వం ఇచ్చి, కరవు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు, పశువులకు ఇబ్బంది లేకుండా తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము. దానికి మీ అందరి సహకారాన్ని అర్థిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంజూరు అయిన మొత్తంలో ఎంత ఖర్చు అయిందని అడిగారు...

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : వారు అడిగింది, గత సంవత్సరాలలో రెండు ప్రశ్నలు అడిగారు. మీరు అడిగింది ఎక్కువ, కేంద్రం ఇచ్చింది కేవలం రూ.2,000 కోట్ల రూపాయలు చాలా తక్కువ ఇచ్చారని అడిగారు. ఇది అనాదిగా వస్తున్నదే. గత ప్రభుత్వాలలోనూ, ఏ ప్రభుత్వామైనా కేంద్రం నుండి మొత్తం నష్టాన్ని అడుగుతుంది. అంతా కేంద్ర ప్రభుత్వం ఇవ్వదు. ఒక్క సునామీ వచ్చినప్పుడు మాత్రమే మొత్తం నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. కానీ, గతంలో ఏ సందర్భంలోనూ ఇవ్వలేదు. భవిష్యత్తులో కూడా వారు అంతా ఇస్తారని నేను అయితే అనుకోవడం లేదు. కానీ, వీలున్నంత ఎక్కువగా మనం తెచ్చుకునే

ప్రయత్నాలు చేద్దాం. మొన్ననే మా కమీషనర్‌గారికి కూడా చెప్పాను. ఏప్రిల్ మొదటి వారంలో కేంద్రానికి వెళ్ళి అక్కడ మంత్రులను కోరతాము. అదేవిధంగా శ్రీ పి. సుధాకర్ రెడ్డి గారు కూడా ఢిల్లీలో ఉంటారు కాబట్టి, ఆయనను కూడా తీసుకుని, మన ఎం.పి.లను అందరిని తీసుకుని సహాయాన్ని కోరతాము.

ఖర్చు పెట్టే విషయంలో కూడా ఇంకా ఎక్కడైనా గతంలో మేము ఇచ్చినటువంటి డబ్బులు రైతులకు విడుదల కాకుండా ఉంటే, ఈ రోజే మేము వాటినన్నింటిని డిస్ట్రిబ్యూట్ చేయమని అధికారులకు ఆదేశాలు పంపిస్తాము. ఇప్పటికే అనంతపురం జిల్లాలో ఆన్ లైన్‌లో ఎక్కడ కూడా మధ్యదళారులకు అవకాశం లేకుండా చెక్కులు గానీ, డబ్బులు గానీ లేకుండా, వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాము. అదేవిధానాన్ని రాష్ట్రంలో సుమారు 34 లక్షల హెక్టార్లలో నష్టపోయిన రైతాంగానికి ఆన్‌లైన్‌లోనే ఈ ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వడం జరుగుతుంది.

*మ.1.00*

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: అధ్యక్షా! కరువు ప్రాంతాల రైతులకు రూ.15, రూ.10, రూ.07లకు చెక్కులు వచ్చాయి అంటున్నారు. అవి ఎలా వచ్చాయో మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! మాజిల్లాలో 85 లక్షల రూపాయలు మంజూరు అయినప్పటికీ, ఇప్పటికీ కూడా ఒక్క పైసా ఇవ్వలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! టీం సకాలంలో రాకపోవడానికి కారణం ఒక ప్రాంతంలో జరిగినటువంటి సకల జనుల సమ్మె అని మంత్రిగారు అన్నారు. ఈ సమ్మె 42 రోజులు జరిగింది. ఒక ప్రక్క సకల జనుల సమ్మె జరుగుతుంది కాబట్టి ఎన్యూమరేషన్ జరగలేదు. కానీ పూర్తిగా ఎన్యూమరేషన్ జరిగిన సీమాంధ్ర ప్రాంతానికి టీంని ఎందుకు రప్పించలేకపోయారు. ఎక్కడైనా ఒక చోట పనిని ప్రారంభిస్తే, ప్రభుత్వానికి ఇంపాక్టు ఉంటుంది. జరిగినటువంటి నష్టాన్ని వారు కళ్ళారా చూసినట్లయితే, రాష్ట్రం ఏ పరిస్థితుల్లో ఉందో వారికి తెలుస్తుంది. మీరు ఇన్‌ఫ్లూయన్స్‌ని ఉపయోగించి వారిని (కేంద్ర బృందం) ఒప్పించాలి. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని మేము భావిస్తున్నాము. రీ-షెడ్యూల్‌మెంట్ జరిగిందని అంటున్నారు కానీ అలా జరగలేదు. మీరు ఎగ్జామైన్ చేసి, రీ-షెడ్యూల్‌మెంట్ జరిగేలాగా వెంటనే చర్యలు తీసుకోవాలి. వడ్డీని మాఫీ చేస్తామని ప్రకటిస్తారా, లేదా? అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా! నేను ఆర్గ్యుమెంట్ కోసం చెప్పడంలేదు. It is a fact. ఒక ప్రాంతంలో ఎన్యూమరేషన్ జరగకపోయినా, ఇంకొక ప్రాంతానికి టీంని పిలిపించాలని ప్రభుత్వం

భావించలేదు. రాష్ట్రమంతా సమానంగా భావిస్తున్నారు. నాలుగు రోజులు ఆలస్యం అయినా కూడా పూర్తి నివేదిక ఇవ్వాలనే ఆలోచన తోనే ఉన్నాము తప్ప వేరే ఉద్దేశ్యం మాకు లేదని తెలియచేస్తున్నాను. రీ-షెడ్యూల్ ఈ సంవత్సరంలో జరిగిందని నేను చెప్పడంలేదు. పోయిన సంవత్సరం సుమారు 600 మండలాలకు సంబంధించి అక్కడ రీ-షెడ్యూల్ జరిగింది. ఈ సంవత్సరం జరగవలసి ఉంది. రాబోయే ఎస్.ఎల్.బి.సి (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ) లో దానిని ప్రధానమైన అజెండాగా తీసుకొని, వారికి (బ్యాంకర్లకు) ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. రీ-షెడ్యూల్ చేయడం జరుగుతుంది. ఏదో రూ.10, రూ.20, రూ.50 లకు చెక్కులు ఇచ్చారు అని గౌరవ సభ్యులు చెపుతున్నారు. I will verify it. ఎందుకు ఆ విధంగా చెక్కులు వచ్చాయో నాకు కూడా అర్థం కావడంలేదు. ఆ వివరాలన్నీ తెప్పించుకొని, ఏమైనా పొరపాట్లు ఉంటేవాటిని సవరించుకుంటాము.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! కరువు ప్రాంతంలో రైతులకు జరిగినటువంటి నష్టానికి, సకాలంలో న్యాయం చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలమయింది కాబట్టి రైతు వ్యతిరేక విధానాల పట్ల నిరసన తెలియచేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

(సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, జెల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, పోట్ల నాగేశ్వర్, బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు ఆ సమయంలో సభనుంచి వాకౌట్ చేశారు)

MR CHAIRMAN: Now Special Mention by Dr K.Nageswar.

***డా కె.నాగేశ్వర్: అధ్యక్షా! రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయ అధ్యాపకులు హైదరాబాదు నగరానికి ర్యాలీగా వచ్చారు. వారి వయో పరిమితిని 65 ఏళ్ళకు పెంచాలనే దానిపై గతంలో మంత్రిగారు పరిశీలిస్తామని సభలో హామీ కూడా ఇచ్చారు. అలాగే వారికి అరియర్స్ ఇప్పటివరకు రాలేదు. సెంట్రల్ గవర్నమెంటు 80 శాతము ఇస్తుంది. మన స్టేట్ గవర్నమెంటు ఇవ్వకపోతే ఆ గ్రాంట్లు కూడా లాప్స్ అయ్యే అవకాశం ఉంది. ఆ అరియర్సు చెల్లించాలని, అలాగే బ్లాక్ గ్రాంట్ల ను విశ్వవిద్యాలయాలకు పెంచాలనీ, రిక్రూట్‌మెంట్ చేపట్టాలని అడుగుతున్నారు. ఈ అంశాలకు ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.***

MR CHAIRMAN: Now, Presentation of Petitions. Cherupalli Seetaramulu garu.

**<u>అర్జీలు:</u>**

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! గొర్రెల కాపరుల నాబార్డ్ రుణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం సుమారు రూ.140 కోట్లు ఇచ్చింది. వాటిని ఇప్పటివరకూ కూడా

అమలు చేయడంలేదు. ఏ బ్యాంకు వాళ్ళు కూడా రుణాలు ఇవ్వడం లేదు. ఐదు సంవత్సరాలు అయింది కాబట్టి, ఆ రుణాలు కేంద్రప్రభుత్వానికి వాపసు వెళ్ళే ప్రమాదం ఉంది. నేను వివిధ జిల్లాలకు వెళ్ళిన సందర్భంలో గొర్రెల కాపరులు మెమొరాండం ఇవ్వడం జరిగింది. అస్యూరెన్సు కమిటీ కోసం తిరుపతి వెళ్ళిన సందర్భంలో అక్కడ కూడా గొర్రెల, మేకల పెంపకం దారులు మాకు విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ఈ పిటీషన్‌ను మీకు సమర్పిస్తున్నాను సార్. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్ అందచేసారు)

డా కె.నాగేశ్వర్: అధ్యక్షా! మన హైదరాబాదు నగరంలో ఉన్నటువంటి 'సెరిన్ గ్లోబల్ సర్వీసెస్' అనే కంపెనీలో దాదాపు 700 మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఒక్కొక్కరి దగ్గర రూ.2 లక్షలు, అంటే మొత్తం సుమారు రూ.14 కోట్లు వసూలు చేశారు. ఇందులో చాల మంది ఆస్తులు తాకట్టు పెట్టి, అప్పులు చేసి ఉద్యోగాలలో చేరారు. చాలా మంది మన ప్రభుత్వంలో ఉన్న 'జవహర్ నాలెడ్జ్ సెంటర్ల' ద్వారా నియమించబడ్డారు. వీరు జూలై, 2011వ సంవత్సరంలో ఉద్యోగాలలో నియమించబడితే, ఆగస్టు, 2011 నుంచి జీతాలు ఇవ్వడంలేదు. వారికి జీతాలు లేవు, రూ.2 లక్షలు తీసుకున్నారు. మనం సి.ఐ.ఐ. పార్ట్‌నర్ షిప్ సమిట్‌లు పెడుతున్న హైదరాబాదు నగరంలో ఇలాంటి కంపెనీలు ఉండకుండా చర్యలు తీసుకోవాలి. వారు ఇచ్చిన రెండు లక్షల రూపాయలను తిరిగి వారికి ఇప్పించి, ప్రత్యామ్యాయంగా ఉపాధిని కల్పించాలని వారు ఇచ్చిన పిటీషన్‌ను తమరికి అందచేస్తున్నాను సార్.

(పిటీషన్ అందచేసారు)

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా! రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూళ్ళను ఏర్పాటు చేసింది. అందులో సుమారు 7100 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఆ నోటిఫికేషన్ గైడ్‌లైన్స్‌లో 10 వతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పి.జి వరకు నాలుగు లెవల్లలో కనీసం రెండు లెవల్లలో తప్పనిసరిగా ఇంగ్లీషు మీడియం చదివి ఉండాలని పెట్టారు. తెలంగాణా ప్రాంతంలో ఖమ్మం, అదిలాబాద్, వరంగల్ ప్రాంతాలలో తండాలో ఉన్న వారికి ఈ అవకాశం లేదు. ప్రిలిమినరీలోనే వారికి అవకాశం లేకుండా పోయింది కాబట్టి, ఈ టూ లెవల్ తీసేసి, సింగిల్ లెవల్‌లో ఇంగ్లీషు మీడియం పెట్టాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా 50% పాస్ మార్కులను పెట్టారు. ఎస్.సి., ఎస్.టి విద్యార్ధులకు 40% మార్కులు, బి.సి విద్యార్ధులకు 45% మార్కులు పెట్టాల్సిందిగా మీద్వారా కోరుతూ పిటీషన్‌ను అందచేస్తున్నాను.

(పిటీషన్ అందచేసారు)

శ్రీ పోట్ల నాగేశ్వర రావు: అధ్యక్షా! ఎపిట్రాన్స్‌కో మరియు డిస్కాములలో సుమారు 23,500 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు. వేజ్ డిస్పారిటీ కూడా కాంట్రాక్టు ఎంప్లాయికి, పర్మినెంటు ఎంప్లాయికి 300 రెట్లు తేడా ఉంది. కర్ణాటక, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు ఎంప్లాయిలను, పర్మినెంటు ఎంప్లాయిలుగా ఏవిధంగా అబ్జార్బ్ చేశారో, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంకూడా వారి పట్ల దయ చూపించి, డిపార్టుమెంటు నుంచి అబ్జార్బ్ చేసుకోవాలని తమద్వారా పిటీషన్‌ను ప్రభుత్వానికి పంపిస్తున్నాను అధ్యక్షా.

(పిటీషన్ అందచేసారు)

MR CHAIRMAN: Now petitions are over.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్: అధ్యక్షా! ఒక్క నిమిషం. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ని సభ ద్వారా ఒక్క సారి అభినందిస్తే బాగుటుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. పార్లమెంటు కూడా అభినందించింది అధ్యక్షా.

MR. CHAIRMAN: No, I won't allow. Item No.II - All the Papers are deemed to have been laid on the Table:

**<u>PAPERS LAID ON THE TABLE</u>**

1. A copy of the 1st Annual Report of the andhra Pradesh Gas Infrastructure Corporation Private Limited for the year 2009-2010, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy in each of the 30th Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2008-2009, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

Now, shall we take-up short discussion or Bills?

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! నిన్న షార్ట్ డిస్కషన్ అయిపోతే, ఇవాళ ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్‌మీద చర్చ, రేపు బిల్స్ అనుకున్నాము. మరి ఇవాళ ఎక్సైజ్ పాలసీమీద డిస్కషన్ పూర్తి చేసుకుంటే, రేపు బిల్స్ మీద చర్చించుకోవచ్చు. సోమవారం ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్‌మీద చర్చ పెట్టుకోవచ్చు.

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి: అధ్యక్షా! మంత్రిగారు కన్నా లక్ష్మీనారాయణ గారు వస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: ఇప్పుడు వెయిట్ చేయమంటారా.

శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి: కాదు సార్. రఘువీరారెడ్డిగారు ఉన్నారు కాబట్టి డిస్కషన్ కంటిన్యూ చేస్తే . . . .

మిస్టర్ ఛైర్మన్: రెవెన్యూ మినిస్టర్‌గారిని అడుగుదాము.

SRI N. RAGHUVEERA REDDY: I leave it to you Sir. మీరు ఏ సబ్జెక్టు తీసుకున్నా ప్రభుత్వం దానికి సిద్ధంగా ఉంది.

1.10 PM

SRI JUPUDI PRABHAKAR RAO: Sir, with your permission......

మిష్టర్ ఛైర్మన్ ః సబ్ ప్లాన్ గురించే కదా,

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, సబ్ ప్లాన్ మీద రెండు రోజుల నుండి....

మిష్టర్ ఛైర్మన్ ః నాకు తెలుసు మీరు చెబుతారని, హౌజ్‌లో మీరు కాకపోతే ఎవరు చెబుతారు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, ఈ విషయాన్ని గుర్తించినందుకు మీకు కృతజ్ఞతలు, రెండు కోట్ల మంది దళితుల సమస్య ఇది.

మిష్టర్ ఛైర్మన్ ః మొదలు పెట్టవా స్పీచ్.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, స్పీచ్ కాదు. ఇంత వరకు ఎవరు పట్టించుకోంది, మీ ద్వారా ఒక దశకు వచ్చింది. నిన్న వేరే విషయాల వల్ల పోస్టుపోను అయింది. మళ్లీ రేపు ఏదో బిల్స్ అంటున్నారు. కనీసం ఈ రోజు చర్చను ప్రారంభించగలిగితే బాగుంటుందని.

MR. CHAIRMAN: We are going by the agenda. It is already on the Agenda coming up for the last two days.

శ్రీ జూపూడి ప్రబాకర రావు ః అధ్యక్షా, ఈ రోజు ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ విషయమై లఘు చర్చను ప్రారంభించమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, తమరు ఇందాకనే చెప్పారు, లీడర్ ఆఫ్ ది హౌస్ నియామకము ఇంత వరకు జరగలేదని. పోయిన సారి కూడా మేము సభలో చెప్పినప్పుడు ఒక సీనియర్

మంత్రి గారు చెప్పింది ఏమంటే ముఖ్య మంత్రి గారితో చెప్పి వెంటనే నియామకము వచ్చేలా చేస్తామని చెప్పి హామీ ఇచ్చి వెళ్లిపోవడం జరిగింది. ఇప్పుడు శ్రీ రఘువీరా రెడ్డి గారు సి.ఎం. గారి దృష్టికి తీసుకు వెళ్తానని అంటున్నారు. అసలు దృష్టికి తీసుకురావటం అనడం ఏంటి సార్? హెడ్ ఆఫ్ ది హౌజ్ ని అపాయింట్ చేయాలి కదా? హౌస్ సమావేశాలు కూడా ముగియడానికి వచ్చాయి, ఇంకా వారం రోజులు మాత్రమే ఉంది. లీడర్ ఆఫ్ ది హౌస్ లేకుండా సమావేశాలు ముగిసే పరిస్థితి వస్తే, ప్రభుత్వానికి అవమానకరం మరియు సభకు సరి అయినటువంటి విధానము కాదు. దయచేసి మంత్రిగారు దీనిని ఎప్పుడు రిజాల్వ్ చేస్తారని మీ ద్వారా అడుగుతున్నాను?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మీరు అరగంట ముందే ముఖ్యమంత్రి గారితో మాట్లాడమని ఆదేశించారు. నేను కూడా ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతానని చెప్పాను, వెంటనే ఇక్కడ నేను నిర్ణయం ప్రకటించేది కాదు కదా. దయచేసి సంయమనం పాటించాలని కోరుతున్నాను.

SRI M.V.S. SARMA: You have given the direction at the beginning of the Budget Session....అప్పుడు కూడా we will come back అన్నారు, కాని they are not coming back.

మిష్టర్ ఛైర్మన్ : డైరెక్షన్ అవసరం లేదు, ఒక లేఖ పంపంచాలి అంతే.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, సమావేశాలు పూర్తి అయ్యేలోపలనైనా, నియామకము చేస్తామని మంత్రి గారిని చెప్పమనండి.

MR. CHAIRMAN: Now, short discussion on Excise Policy and ACB Raids. Rajendraprasad Garu, please continue.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఎక్సైజ్ విధానము, ఏ.సీ.బి రైడ్స్ మీద గతంలో ప్రారంభించినటువంటి చర్చని మళ్లీ పునః ప్రారంభించేటువంటి అవకాశం నాకు కలిగించినందుకు అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. గతంలోనే అనేక విషయాలు దీనిపైన స్పష్టంగా చెప్పడం జరిగింది. అసలు ఈ రోజున మన ఎక్సైజ్ విధానము ఈ దుస్థితికి రావడం, ఏ.సి.బి. రైడ్స్ ద్వారా మొత్తం ఎక్సైజ్, పోలీసు డిపార్ట్‌మెంట్ అదే విధంగా, రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలు అందరూ ప్రజల దృష్టిలో చులకనయ్యే విధంగా ఈ దుస్థితికి రావడానికి కారణం ఎవరనేది ఒక్క సారి ఆలోచించాలి. గత ఐదు సంవత్సరాల కాలంగా మా తెలుగుదేశం పార్టీ చెబుతూనే ఉంది. ఈ ఐదు సంవత్సరాల కాలంలో మద్యం విధానం మద్యం వ్యాపారం ప్రభుత్వానికి గాని అధికారులకు గాని పట్టులేని విధంగా విశృంఖలంగా అది చెలరేగి పోతోంది దీనిని అదుపు చేయాలి, బెల్ట్ షాపులు కానివ్వండి లేకపోతే ఎం.ఆర్.పి. విషయంలో కానివ్వండి వ్యాపారస్తులు సిండికేట్లుగా అయిపోయి, మద్యం మాఫియా లాగా మారిపోతున్నారని చాలా స్పష్టంగా ప్రతిసారి చెబుతూనే ఉన్నాము. కాని దానిని పట్టించుకోకుండా ప్రభుత్వం పెడ చెవిన పెట్టింది. కేవలం మద్యం

మీద వచ్చే ఆదాయముతోనే ఈ ప్రభుత్వాన్ని నడపాలనే ఉద్దేశంతో ఉంటున్నట్లుగా కనపడటం జరుగుతోంది. ఈ రోజున ఉన్నటువంటి పరిస్థితి ఏమంటే, ఎక్సైజ్ అధికారులను, పోలీసు అధికారులను, రాజకీయ పార్టీలను, రాజకీయ నాయకులను అలాగే ప్రభుత్వాన్ని గాని చూస్తే ఒక లిక్కర్ వ్యాపారి భయపడాల్సింది పోయి, ఆ లిక్కర్ వ్యాపారిని చూసి మనము భయపడేటువంటి పరిస్థితి వచ్చిందంటే దీనికి కారణం ఎక్కడుందీ? దీనికి మూలం ఎక్కడుందీ? అనేది స్పష్టంగా ఆలోచించాల్సినటువంటి అవసరం ఉంది. ఇది నైతికతకు సంబంధించినటువంటి విషయం. ఇప్పుడున్న వ్యవస్థ ఎలా తయారయిందంటే, రాజకీయ నాయకులంటే విలువ లేకుండా పోయే విధంగా ఉంది. అటువంటి పరిస్థితిలో ఒక లిక్కర్ వ్యాపారి మంత్రిగారికి నిధులు ఇచ్చానని చెప్పినప్పుడు దానిపైనా పెద్దలు మంత్రులు మాట్లాడుతూ, Confessional Report, Remand Report, లేకపోతే Accused అని లేదు అని technicalities చెప్పి తప్పించుకోవడానికి ప్రయత్నించడం జరుగుతోంది తప్ప, ఇది నైతికతకు సంబంధించినటువంటి విషయమని మంత్రి గారు గనుక భావించి ఉండి ఉంటే, ప్రభుత్వానికి పేరు వచ్చేది, వాళ్ల పార్టీకీ పేరు వచ్చేది. కాని అలా లేకుండా కేవలం technicalities ని అడ్డుపెట్టుకొని తప్పుకు పోవడమనేది చాలా విచారకరం. ఇందాకనే మంత్రిగారు మాట్లాడుతూ ఏ చర్చకైనా సిద్ధమే అని చెప్పడం జరిగింది. చాలా సంతోషం అధ్యక్షా. కాని మేము ఏ చర్చను లేవదీసినా, ఏ సమస్యలు చెప్పినా సరే, వాటికి జవాబులు చెప్పకుండా ఎదురుదాడే లక్ష్యంగా చేసుకొని మాట్లాడటం వల్ల మనము ఎంత చర్చించుకున్నా ఉపయోగపడడం లేకుండా పోతుంది. (ఈ సందర్భంలో శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు లేచి నిలబడగా వారిని ఉద్దేశించి) అప్పుడే మొదలు పెట్టారు అధ్యక్షా.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఎదురుదాడి ఏమి కాదు, దయ్యాలు వేదాలు వల్లిస్తుంటే.....

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, ఇది ఎదురు దాడి కాకుంటే ఏమవుతుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, దయ్యాలు, దయ్యాలుగా, వేదం పఠించే-వారు వేదం పఠించే విధంగా ఉంటే ఈ ఇబ్బంది ఉండదు. దయ్యాలు వేదాలు వల్లిస్తుంటే అటోమెటిక్‌గా మన చరిత్ర చప్పాల్సి వస్తుంది.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, సబ్జెక్టు ఏమిటీ, గౌరవ సభ్యులు ఇక్కడ ఏమి మాట్లాడుతున్నారు?

(ప్రతిపక్ష మరియు అధికార పక్ష సభ్యులు పరస్పరం ఆరోపణలు చేసుకోసాగారు.)

MR. CHAIRMAN: House is not in order. Nothing will go on record.

1.20 pm.

సార్, నేను చాలా స్పష్టంగా, చాలా సాఫ్ట్‌గా మాట్లాడుతుంటే కూడా మంత్రిగారు అలా ఎదురు దాడి చేయడం సమంజసం కాదు. ప్రభుత్వం గాంధేయవాదాన్ని నమ్ముకుని, మద్యాన్ని దశల వారీగా నియంత్రించి, మద్య నియంత్రణ వైపు కాదు మద్య నిషేధం వైపు తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. దాన్ని అమలు చేయవలసిన బాధ్యత వారి మీద వుందా లేదా? వీళ్లు అధికారంలోకి వచ్చి ఇన్ని సంవత్సరాలైనా, అమలు చేయకపోగా, ప్రభుత్వంయొక్క చర్యలు ఎలా వున్నాయంటే మద్యాన్ని ప్రోత్సహించే విధంగా స్టేడియాల్లో, క్రీడా ప్రాంగణాలలో బ్రాందీ, బీరు, విస్కీ, వైన్ అమ్ముకోవచ్చని 02-09-2012 నాడు జీఓ నెం .20ను జారీ చేయడం జరిగింది. ఇది మద్య నియంత్రణ క్రిందకు వస్తుందా? అలాగే మద్యం తయారు చేస్తామంటే యస్.వి. డిస్టిల్లరీస్‌కు హైదరాబాదుకు 30 కిలోమీటర్ల దరిదాపుల్లో వున్న మెదక్ జిల్లాలో ఎకరం రూ.2.50లక్షల చొప్పున 30 ఎకరాలు కేటాయించడం జరిగింది. అది ఏమి అభివృద్ధి కోసం? అది మద్యం నియంత్రణ క్రిందకు వస్తుందా? ఏ ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆ భూముని కేటాయించడం జరిగింది? కొత్త డిస్టిల్లరీస్‌కు మంజూరు ఇచ్చారు, ఉన్న డిస్టిల్లరీస్‌కు ఉత్పత్తి కెపాసిటీ పెంచుకోవడానికి అనుమతులివ్వడం జరిగింది. ఈ విధంగా యువత నిర్వీర్యమయ్యే విధంగా మొత్తం ఇంటింటికీ మద్యం పంపిణీ పథకమని చెప్పే విధంగా బెల్ట్ షాపులు తీసుకొచ్చి మొత్తం కుటుంబాలకు కుటుంబాలే ఛిద్రం అయ్యే విధంగా, కుటుంబ వ్యవస్థను నాశనం చేసే విధంగా, సమాజాన్ని మద్యం మత్తులో నింపేసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం జరుగుతోంది. దీని వల్ల గృహ హింస పెరిగింది, నేరాలు పెరిగాయి. చిన్నా చితక మధ్య తరగతి కుటుంబాలు బజారుపాలు కావడం జరుగుతోంది. బజారు పాలైన కుటుంబాల, వ్యక్తుల ఉసురు ఈ ప్రభుత్వానికి .
తగులుతుంది

అధ్యక్షా, కేవలం మద్యంపై వచ్చే ఆదాయం మీదే ఆధారపడి ప్రభుత్వాన్ని నడపడం దారుణం . మద్య నిషేధ శాఖను మద్య ప్రోత్సాహక శాఖగా మార్చేయడం జరిగింది. మద్యం విషయంపై మాట్లాడదామని ఒక చిన్న ఎంక్వైరీ చేస్తే - డిస్టిల్లరీ కంపెనీ వాళ్లు రూ.400లకు 12 బాటిల్స్ వుండే కేసును ప్రభుత్వానికి అప్పజెప్పితే, దానిపై 85 శాతం ఎక్సైజ్ పన్ను వేసి రు.340లు కలుపుతున్నారు. అదే విధంగా 70శాతం వాణిజ్య పన్ను వేసి రూ.518 కలుపుతున్నారు. 28శాతం కార్పోరేషన్ లాభం కలుపుకుని రూ.352కలుపుతున్నారు. కార్పోరేషన్ లాభంపై 70 శాతం మళ్లీ వాణిజ్య పన్ను వేసి రూ.246లు కలుపుతున్నారు. దాంతోబాటు 12.5శాతం కార్పోరేషన్ లాభం రూ.92లు కలిపి - రూ.400ల ఒక కేసును వ్యాపారస్తులకు కార్పోరేషన్ రూ.1949లకు ఇవ్వడం జరుగుతోంది. వ్యాపారస్తులు, బార్, వైన్ షాపుల వాళ్లు ఆ రూ.1949లపై 70శాతం లాభం వేసుకుని అమ్ముకుంటే అది మొత్తం రూ.3400లు అవుతుంది. ఒక కేసు బ్రాందీ గానీ, విస్కీ గానీ రూ.3400లకు అమ్ముకుంటున్నారంటే ఇంతకంటే అన్యాయం, దోపిడీ

ఇంకా ఎక్కడైనా ఉంటుందా? పైగా దీన్ని డిస్కరేజ్ చేయడానికే ఈవిధంగా చేస్తున్నామని వాళ్లు చెప్పడం జరుగుతోంది.

ఇటీవల ఎసిబి వాళ్లు 350 షాపుల మీద రెయిడ్ చేసి,33 సిండికేట్ల మీద దాడి చేసి వాస్తవాలు బయటకు తీస్తే అందులో సుమారు రూ.15కోట్లు ముడుపులు అందాయన్నారు. ఆ లెక్కన 6600 షాపుల పైన, 6600 సిండికేట్లపై గనుక దాడులు చేస్తే మొత్తం రూ.15వేల కోట్ల ముడుపులు అందినట్లుగా కనబడుతుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః రూ.15వేల కోట్లని ఎవ్వరూ అనలేదు. అది కేవలం పత్రికలలో వచ్చినటువంటిదే.

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః (మైకు లేదు) మధ్య మధ్యలో మంత్రిగారు లేచి మాట్లాడడం ఏమిటి సార్? ఏదైనా చెప్పదలుచుకుంటే రిప్లైలో చెప్పమనండి.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః సార్, ప్రభుత్వ వైఖరి ఎలా వుందంటే – మూడు బ్రాందీలు, ఆరు విస్కీలు అన్న మాదిరిగా నడవడం జరుగుతోంది. ఒరిస్సాలో 19 మంది నాటుసారా తాగి చనిపోతే ఒరిస్సా మంత్రిగారు రాజీనామా చేశారు. మరి ఇక్కడ కృష్ణా జిల్లా , నందిగామాలో 17 మంది చనిపోతే మన మంత్రిగారు రాజీనామా చేయరా? 17 మంది చనిపోతే మంత్రిగారు రాజీనామా చేయవలసిన నైతిక బాధ్యత వుందా లేదా? అని అడుగుతున్నాను. ఎసిబి నివేదికను బయటపెట్టమంటే పెట్టకుండా మంత్రిగారో, ఇంకొకరో వేరే రకంగా దాన్ని అడ్డుకుని ఆ ఎసిబి నివేదికను తీసుకెళ్లి కోర్టు ముందు పెట్టామంటున్నారు. ఆ నివేదికను తీసుకొచ్చి ఈ సభ ముందు పెట్టవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. క్రిందటిసారి మంత్రి కన్నా లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ – ఖమ్మం జిల్లాలో పట్టుబడిన నున్నా రమణ, సిండికేట్ లీడర్, తెలుగుదేశం పార్టీ వ్యక్తని అన్నారు. తిప్పేస్వామి కూడా మళ్లీ అంటున్నారు. అతను తెలుగుదేశం పార్టీ వ్యక్తయితే కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఇలా పత్రికలలో యాడ్ ఇస్తారా? ఇందులో చూడండి.(సభలో తన దగ్గర వున్న పేపర్లను చూపిస్తూ)..... మా మిత్రులు, శ్రేయోభిలాషులు, నిగర్వి, నిరాడంబరుడు, రైతు బిడ్డ – ప్రమాణస్వీకారం చేస్తున్న శుభవేళ, వారి ప్రమాణస్వీకారానికి ..... కోరుకుంటూ, ఖమ్మం, వరంగల్ రైస్ మిల్లర్స్ .......... మీ నున్నా రమణ – అని ఇందులో ఫోటోలు ఇచ్చారు. వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారిది, శ్రీమతి సోనియా గాంధీ గారిది, రోశయ్యగారిది, ఎమ్మెల్సీ డి.శ్రీనివాస్ గారిది, రేణుకా చౌదరి గారి ఫోటోలతో యాడ్ ఇచ్చారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః దొంగ నోట్ల రామకృష్ణ, కోలా కృష్ణమోహన్ .. వీళ్లందరూ కూడా చంద్రబాబు నాయుడి గారి భుజం మీద చేయి వేసుకుని దిగిన ఫోటోలతో అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చారు. ఆరోజు చంద్రబాబు నాయుడుగారు ఏమన్నారంటే – ఎవరెవరో వస్తుంటారు రాజకీయాలలో, భుజాల మీద చేతులు వేసుకుని ఫోటోలు దిగుతుంటారు, ఈ లెక్కనైతే రాజకీయాలలో ఎవరూ ఉండరని అన్నారు. ఒక మంత్రి వెళుతుంటే ఎవరెవరో వస్తుంటారు, దానికి బాధ్యులెవరు? ఇటువంటి క్రిమినల్స్ రాజకీయాలను అడ్డం పెట్టుకుని..

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పోట్ల నాగేశ్వరరావు, బోడకుంటి వెంకటేశ్వర్లు తదితరుల నుంచి అంతరాయం)

చర్య తీసుకోబట్టే జైళ్లో పెట్టాం, బయట లేడు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః (మైకు లేదు) మంత్రిగారికి, మాకూ ఏమైనా తేడా వుందా? వాళ్లు చెప్పేది రిప్లైలో చెప్పవచ్చు కదా సార్.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః సార్, ఇక్కడ చాలా స్పష్టంగా ..

మిస్టర్ ఛైర్మన్ః ఏమి మాట్లాడుతున్నారు మీరు(శ్రీ పోట్ల నాగేశ్వరరావు నుద్దేశించి). రాజేంద్రప్రసాద్ గారికి మైకు వుంది. He is still on his legs. ఇంతలో మంత్రిగారు క్లారిటీ ఇచ్చారు. అసలు మీరెందుకు మాట్లాడుతున్నారు?

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః (మైకు లేదు) సార్, నేను తప్పు మాట్లాడితే మీకు క్షమాపణలు చెబుతాను. మంత్రిగారు పదేపదే లేచి ఎందుకు మాట్లాడుతున్నారు? రాజేంద్రప్రసాద్‌గారికి మైకు ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ః ఆయనకు మైకుంది. అది మీరు అడగాలా? దానికి ఇంతమంది లేస్తారా?

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః మంత్రిగారికి రిప్లై ఇచ్చే అవకాశం వుంది, మేము మాట్లాడుతున్నపుడే మంత్రిగారు మాట్లాడితే ఎలా?

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః సార్, నేనేమైనా controversy కి వెళ్లానా? మంత్రిగారి అబ్బాయి రూ.50లక్షల మద్యం తీసుకొస్తూ ఎయిర్‌పోర్టులో పట్టుబడ్డాడని నేనేమైనా అన్నానా? ఆ విషయం తెలిసినా నేనేమైనా అన్నానా? వాస్తవాలు చెప్పినా ...

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

I am not yielding Sir. ఇక్కడ మన శాసన మండలిలో వున్న సభ్యులు, పెద్దలు, గౌరవనీయులైన డి. శ్రీనివాస్ గారి బొమ్మ కూడా వేశారు.

మిస్టర్ ఛైర్మన్ః నువ్వు అనని మాట .. మరి ఆ మంత్రిగారి పేరెందుకు తీసుకుంటావు? అది అవసరమా? ఇది తెనాలి రామలింగడి బాపతు . నువ్వు అనలేదన్నపుడు ఎందుకు తీసుకుంటావ్ ఆ మాట? నువ్వు అనలేదు, ఆ మేటర్ ఎందుకు తీసుకుంటావు? పాత కథ గుర్తుకొస్తోంది తెనాలి రామకృష్ణునికి సంబంధించి. It is not good.

మ.130

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, అందుకనే నేను తెలుగు దేశం పార్టీని 'గాలి పార్టీ'అని అనేది. గాలి పోగు చేసి గొడవ చేస్తారు. ఇప్పుడు రు.24వేలు..

(సభలో అంతరాయం)

జనరల్‌గా పిల్లలు ఫారిన్ వెళ్లినప్పుడు తిరుగు ప్రయాణంలో అక్కడున్న వస్తువులను తీసుకువస్తుంటారు. రు.24వేల విలువ చేసే వస్తువులు తీసుకువస్తున్నప్పుడు పట్టుబడితే, దానిని రు.50లక్షల విలువ చేసేవి అని వార్తలు సృష్టించారు. దీనిని గాలి పోగుచేయడం కాక ఏమనాలి?

(తెలుగు దేశం సభ్యులు సర్వశ్రీ పోట్ల నాగేశ్వర్ రావు, బోడకుంటి వెంకటేశ్వర్లు తదితరుల నుండి అంతరాయం)

అధ్యక్షా, రికార్డులు నా దగ్గర ఉన్నాయి. వీటిని చూసి, ఇది కనుక తప్పు అయితే నేను అన్న మాట తప్పు అని అనండి. మీరు ఈ రికార్డులను చూడండి. రు.24వేలను రు.50లక్షలంటే గాలి పార్టీ అనక ఏమనాలి?

(తెలుగు దేశం సభ్యులు సర్వశ్రీ పోట్ల నాగేశ్వర్ రావు, బోడకుంటి వెంకటేశ్వర్లు తదితరుల నుండి అంతరాయం కొనసాగింపు)

గాలి మాటలు మాట్లాడవద్దని చెప్పండి. (తెలుగు దేశం సభ్యులను ఉద్దేశించి) ఊరికే నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ఎలా? మీ దగ్గర ఏమైనా ఏవిడెన్స్ ఉంటే చూపండి. ఎవిడెన్స్ లేకుండా నోటికి ఏది వస్తే అది మాట్లాడితే గాలి పార్టీ అనక ఏమంటారు? నూటికి నూరు శాతం తెలుగు దేశం పార్టీ గాలి పార్టీనే.

మిస్టర్ ఛైర్మన్ ః దయచేసి, అందరూ కూర్చోండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః వీలైనంతవరకు కూడా ఈ సబ్జెక్ట్‌ను పూర్తి చేసుకుందామని నిన్ననే మీరు చెప్పడం జరిగింది. ఇక్కడ ఎవరు ఎవరిని అంటున్నారని కాదు కాని మంత్రి గారు తెలుగుదేశం పార్టీని 'గాలి పార్టీ' అని అనడమన్నది సరైన విధానం కాదు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, ఈ గొడవ ఉంటుందనే సబ్-ప్లాన్‌ను తీసుకోమని చెప్పాం.

మిస్టర్ ఛైర్మన్ ః ప్రభాకర రావు గారూ మీరు ఏమి మాట్లాడుతున్నారు. విప్ గారు మాట్లాడారు. మంత్రి గారు మాట్లాడారు. లిక్కర్ మీద కంటిన్యూ చేయమన్నారు. మరల మీరు సబ్-ప్లాన్ అంటున్నారు. ఉచిత సలహాలు ఎందుకు? This is a very bad. ఏదో ఒకటి చెప్పాలని చెపుతున్నారు తప్పితే nobody is serious. సబ్-ప్లాన్ గురించి తీసుకోవాలని ఉంది. ఎక్సైజ్ పాలసీ మీద కంటిన్యూ చేసేదానికి శివరామి రెడ్డి గారు ప్రతి ఒక్కరితో మాట్లాడారు. మాట్లాడి చేసుకోవాలనుకున్నారు. తరువాతనే ఈ సబ్జెక్ట్‌ను తీసుకోవడం జరిగింది. తరువాత సబ్-ప్లాన్‌ను తీసుకుందామన్నారు. నేను చెప్పాను కదా. ఒక్కొక్కసారి అట్లనుకుంటే ఇట్లా అవుతుంది. అట్లా అనుకుంటే ఇట్లా అవుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఈ సబ్జెక్ట్ ఈరోజు పూర్తి కావడానికి మంత్రులు, ప్రభుత్వం సహకరించాలి. వాళ్లు ప్రొవోక్ అవ్వకూడదు. ప్రొవోక్ చేయకూడదు.

MR. CHAIRMAN: I am telling the Ministers and also to you. క్రికెట్ ఆడేటప్పుడు ఓపెనింగ్ ఎవరూ, వికెట్ కీపర్ ఎవరూ, బౌలర్ ఎవరనేది ముందుగా నిర్ణయించుకున్నట్లే సబ్జెక్ట్ వారీగా

ఎవరెవరు ఎప్పుడు మాట్లాడాలో ముందుగానే మీరు కాని, వారు కాని నిర్ణయించుకోవాలి. అప్పుడు ఏ గొడవా ఉండదు. ప్రతిసారీ అందరూ లేచి మాట్లాడితే ఎలా?

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, ప్రతిసారీ అటునుండి వర్షం పడి మ్యాచ్ వాయిదా పడుతుంది.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ : నేను చెప్పిందే శర్మ గారు చెపుతున్నారు. రామచంద్రయ్య గారూ, లక్ష్మీనారాయణ గారూ.. ఒక గేమ్ ఆడేటప్పుడు ఎవరెవరు ఎప్పుడు ఆడాలో ముందుగానే నిర్ణయించుకున్నట్లుగా ఎవరు ఎప్పుడు మాట్లాడాలనే దాని గురించి ఇరు పక్షాలు ముందుగానే నిర్ణయించుకోవాలి. యాదవ రెడ్డి గారూ.. ఒక్కొక్కరికి టెంపర్‌మెంట్ ఉంటుంది. దానిని కంట్రోల్ చేయలేం. కరెక్టేనా. మంత్రులలో కూడా కొందరు హార్డ్‌గా ఉండేవాళ్లు ఉన్నారు. రామచంద్రయ్య గారిలా కొంత సౌమ్యంగా మాట్లాడే వాళ్లు కూడా ఉంటారు. ఎవరు ఎప్పుడు ఎలా మాట్లాడాలో నేను వాళ్లతోనే మాట్లాడిస్తా. అటువైపు కాని, ఇటువైపు కాని హార్డ్‌గా ఉండే వాళ్లు, సౌమ్యంగా ఉండే వాళ్లున్నారు కాబట్టి సబ్జెక్ట్‌ను బట్టి ఎవరు మాట్లాడాలనే దాని మీద ముందే నిర్ణయించుకుంటే ఈ గందరగోళం ఉండదు. సభ జరుగుతున్నప్పుడు కొంత బ్రీఫింగ్ చేసుకొని రావాలి. శివరామి రెడ్డి గారు ఏమన్నారంటే.. అందరితో మాట్లాడాను. ఈ సబ్జెక్ట్ మీద అంటే ఎక్సైజ్ పాలసీ మీద మాట్లాడతామన్నారని చెప్పారు. రెవెన్యూ మంత్రి గారేమో సభకి వస్తుంటారు, పోతుంటారు.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ సబ్జెక్ట్‌ను కంప్లీట్ చేసిన తరువాత మిగతా సబ్జెక్ట్‌లకు వెళ్లవచ్చు కాబట్టి ఇది పూర్తి కావడానికి మంత్రి గారిని సహకరించమని చెప్పండి.

రెండవది, వారు తెలుగుదేశం పార్టీని గాలి పార్టీ అని అన్నారు. మాది గాలి పార్టీ కాదు, ఇది తెలుగు దేశం తుఫాను పార్టీ. ఈ తుఫానులో కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోవడం ఖాయం. గతంలో కొట్టుకుపోయింది. రేపు మరల కొట్టుకుపోబోతోంది. ఇది మామూలు గాలి కాదు, తుఫాను గాలి. తుఫాన్ గాలికి కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోక తప్పదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః మాటలతో ఎందుకండీ? మనమెందుకు గొడవ పడటం. నిర్ణయించే వాళ్లు బయట ఉన్నారు.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ ః బాబూ, ఇక చాలు. టైం గం.1.30లు అయింది.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, నన్ను మాట్లాడనిస్తే కదా.

మిస్టర్ ఛైర్మన్ ః గం.1.10 నుండి మాట్లాడుతూనే ఉన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఇందాకటి నుండి మంత్రి గారు మాట్లాడారు.

మిస్టర్ ఛైర్మన్ ః రాజేంద్రప్రసాద్ గారూ, కన్‌క్లూడింగ్ సెన్టెన్స్ మాట్లాడండి. సహకరించండి.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, మంత్రి గారు మొన్న ప్రకటించారు కాబట్టి దానికి గాను ఈ పేపర్ కటింగ్‌ను చూపిస్తున్నాను.

MR. CHAIRMAN: I am not allowing…

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, ఎందుకంటే.. ఇతనిని వేరే వాళ్ల రమణ అని అనుకుంటారని ' మీ నున్న రమణ' అని మా మిత్రుడు సుధాకర్ రెడ్డి గారి ఫోటో కూడా వేశారు దీనిలో కావాలంటే చూడండి. (పేపర్ కటింగ్‌ను చేతిలో పట్టుకున్నారు). వాళ్లు ఆ రమణ ఎవరనేది తెలియదంటున్నారు. దీనిని బట్టి ఇతను కాంగ్రెస్ వ్యక్తి అని స్పష్టంగా తెలుస్తుంది. దానిని ఇంతటితో వదలివేద్దాం. తరువాత..

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి చరిత్ర అంతా చెప్పమంటారా? ఫోటోలను నేను కూడా వేయిస్తాను. వాళ్లు ఏమి మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః సుధాకర రెడ్డి గారూ దయచేసి కూర్చోండి. రెవెన్యూ మంత్రి గారు మాట్లాడతారు. రెవెన్యూ మినిస్టర్ గారు లేచినప్పుడు సభ్యులు మాట్లాడవచ్చా?

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, మీ సలహా ప్రకారం, ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లితే, ముఖ్యమంత్రి గారు మీకు ఒక లెటర్ వ్రాసారు. దానిలో మీకు అడ్రస్ చేస్తూ. Sir, the contents of the Letter addressed by the Hon'ble Chief Minister reads thus – "I would like to inform that Sri C. Ramachandraiah, the Hon'ble Minister for Endowments is nominated as the Leader of the House in the A.P. Legislative Council."

(సభలో హర్షద్వానాలు)

( ఆ సందర్భంలో మంత్రి శ్రీ యన్. రఘు వీరారెడ్డి గారు రామచంద్రయ్య గారిని సభా నాయకుని స్థానంలో కూర్చోమని ఆహ్వానించారు. అప్పుడు శ్రీ సి. రామచంద్రయ్య గారు సభా నాయకుడి స్థానంలో కూర్చున్నారు.)

MR. CHAIRMAN: (Addressing Sri N. Raghuveera Reddy) This is a letter addressed to me. I must read it for the Hon'ble Members.

(సభలో నవ్వులు)

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, అప్పుడప్పుడు మీ పని మేము కూడా చేస్తాం.

మిస్టర్ ఛైర్మన్ ః చాలా సంతోషం. యాదవ రెడ్డి గారూ.. భారం తగ్గించడానికి నేను చెప్పగానే రఘు వీరారెడ్డి గారు వెళ్లి ఆ పని చేసుకువచ్చారు. Anyway, the House is grateful to you. వీరభద్రరావు గారు కూడా రెనెన్యూ మంత్రి గారు సభలోకి వచ్చినప్పుడే చూసి ఆ మాట అన్నారు. You know, you have taken-up a job and you have done it in no time. You know well, how to get the works done.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, అప్పుడప్పుడు కొందరు మంత్రులు బాగా పనిచేయగలరు. దానికి ఉదాహరణే మన రెవెన్యూ మంత్రి గారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారి దగ్గర విషయాన్ని తీసుకువచ్చి హామీని తీసుకురావడమే కాకుండా, చక్కగా అనౌన్స్‌మెంట్ చేయడమనేది జరిగింది. ఈ విషయంలో చాలా శ్రద్ధ తీసుకున్నందుకు వారిని అభినందిస్తున్నాం. అదే విధంగా, రామచంద్రయ్య గారు 'లీడర్ ఆఫ్ ది హౌస్‌గా' ఎంపిక కాబడినందుకు వారికి కూడా మా అభినందనలు తెలియజేస్తున్నాం.

(సభలో హర్షద్వానాలు)

1.40pm

మిస్టర్ ఛైర్మన్ః శ్రీ సి.రామచంద్రయ్యగారు సభానాయకులు అయినందుకు వారిని అభినందిస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, శ్రీ సి. రామచంద్రయ్యగారిని సభా నాయకులుగా నియమించిన నేపథ్యంలో మీ ద్వారా వచ్చిన ఈ అనౌన్స్‌మెంట్‌కు అభినందనలు తెలియచేస్తూ, ఎలాంటి విఘ్నాలు లేకుండా కౌన్సిల్ బిజినెస్ సక్రమంగా జరగాలని కోరుకుంటూ రామచంద్రయ్యగారికి బెస్ట్ విషెస్ చెబుతున్నాను.

(శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్‌గారు తమ స్థానంలో లేచి నిలబడ్డారు.)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, తమ అనుమతితో, ఫ్లోర్ లీడర్లు శ్రీ సి. రామచంద్రయ్యగారికి అభినందనలు తెలియచేసిన తరువాత శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్‌గారు మాట్లాడతారు సార్.

శ్రీ సి. రామచంద్రయ్యగారు నాకు గత 30 ఏళ్లుగా తెలుసు. పార్లమెంట్ సభ్యులుగా మంచి సర్వీసు చేసిన వ్యక్తి. ముఖ్యమైన కమిటీలకు కూడా ఆయన ఛైర్మన్‌గా, మెంబరుగా పార్లమెంట్‌లో పనిచేయడం జరిగింది. పెద్దలు శ్రీ ఎన్.టి. రామారావుగారి వద్ద 1985లో వారు నేను కలిసి ఒకే కాబినెట్‌లో పనిచేయడం జరిగింది. మినిస్టర్‌గా కూడా ఆయన చాలా సమర్థవంతంగా పనిచేశారు. కరువు ఎక్కువగా ఉన్న అప్పటి పరిస్థితులలో సంబంధిత శాఖను వారికి అప్పగించడం జరిగింది. దానికి అదనపు బాధ్యతలు తీసుకుని వారు చేయడం జరిగింది. వారు మంచి పార్లమెంటేరియన్. కౌన్సిల్‌లోకి వారు రావడమనేది కౌన్సిల్ తాలూకు గౌరవం ఇనుమడింపచేసేలా ఉంటుంది. సభానాయకుడిగా సభ యొక్క విలువలను పెంపొందించేందుకు వారు ప్రయత్నం చేస్తారని నేను భావిస్తున్నాను. వారు మంత్రి కావడం, సభానాయకులు కావడం మనందరికీ గౌరవప్రదమని తెలియచేస్తూ, వారికి మరోసారి అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ జల్లి విల్సన్ ః శ్రీ సి. రామచంద్రయ్యగారు ఏ పదవిలో ఉన్నా, ఏ పార్టీలో ఉన్నా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారనేది మనందరికీ అర్థమవుతున్న విషయం. చాలా కాలం తరువాతైనా మన సభకు నాయకులుగా ఆయన వచ్చినందుకు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఈ హౌజ్‌ను కనిపెట్టుకుని మెలగాలని, వారికి మేమందరమూ సహకరిస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః ఈ రోజు చర్చ జరిగిన మరుక్షణమే గౌరవనీయులు శ్రీ ఎన్. రఘువీరారెడ్డి గారు ప్రకటన చేయడం ద్వారా మనకు సంతృప్తి కలిగింది. ఈ హౌజ్‌కు చాలాకాలంగా లీడర్ లేకపోవడమే కాదు, అనేక రకాలుగా వివక్షతకు గురవుతున్నదనే చర్చ కూడా జరిగింది. ఏదైనా రామచంద్రయ్యగారికి, నాకు వ్యక్తిగత పరిచయం లేకున్నా, వారి గురించి నేను వినడం, వారి పనిని పరిశీలించడం జరిగింది. మన లీడర్‌గా వారు ఎన్నిక కావడం ఒక మంచి పరిణామంగా నేను భావిస్తున్నాను. వారు పెద్దల సభకు నాయకులుగా ఉన్నారు కాబట్టి, పెద్దల సభ సజావుగా నడిచే విధంగా చూడవలసిన బాధ్యత వారి మీద ఉన్నది. ప్రతి విషయంలో ట్రెజరీ బెంచెస్ వైపు నుండి జోక్యం చేసుకోకుండా నివారించే పని చేస్తే సభ సజావుగా నడుస్తుందని నేను భావిస్తున్నాను. వారు సభా గౌరవాన్ని ఇనుమడింపచేస్తారని భావిస్తూ, వారికి నా అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా, ఈ రోజు పెద్దలు శ్రీ సి. రామచంద్రయ్యగారిని లీడర్ ఆఫ్ ది హౌస్‌గా నియమించబడిన సందర్భంలో తెలంగాణా రాష్ట్ర సమితి తరపున నా యొక్క శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. అటువంటి శాంత స్వభావులను, మంచి ప్రజ్ఞావంతులను ఈ పెద్దల సభకు నాయకులుగా నియమించినందుకు వారిని అభినందిస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మః అధ్యక్షా, పెద్దలు శ్రీ సి. రామచంద్రయ్యగారిని సభానాయకులుగా ముఖ్యమంత్రిగారు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాను. ఈ పెద్దల సభ యొక్క హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడడం కోసం రామచంద్రయ్యగారు తీసుకునే రైట్ డైరెక్షన్‌లో ప్రతి అడుగును మా పార్టీ తరపున మేము సమర్థించి, మా సహకారం అందిస్తామని తెలుపుతూ, అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ సి. రామచంద్రయ్య అన్నగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. ఇప్పుడే మన మంత్రి శ్రీ ఎన్. రఘువీరారెడ్డి గారు ఇట్లా పోయి అట్లా ముఖ్యమంత్రిగారి దగ్గర నుండి ఆర్డర్స్ తీసుకువచ్చి సభానాయకుడిగా నియమించినందుకు అభినందనలు తెలియచేస్తున్నాము. రఘువీరారెడ్డి గారికి కూడా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మన కౌన్సిల్ గత నెల13నుండి మొదలయింది, అప్పుడే వారిని సభానాయకులుగా చేసుకుంటే చాలా బాగుండేది. గతంలో శ్రీ సి. రామచంద్రయ్యగారు ఎమ్.పిగా ఉన్నప్పుడు నేను కూడా వారి సహచర లోక్‌సభ సభ్యునిగా ఉన్నాను. వారి యొక్క పర్‌ఫామెన్స్ చాలా బాగా ఉండేది. చాలామంది వారిని అభినందించేవారు. కమిటీ ఛైర్మన్‌గా కూడా వారు రాణించారు. అటువంటి వారు మన కౌన్సిల్ నుండి ఏకైక మంత్రిగా ఉంటూ సభానాయకులుగా ఉన్నందుకు వారికి నా అభినందనలు తెలియచేస్తున్నాను. సభానాయకుని స్థానంలో మిగతా మంత్రులు కూర్చోకుండా నాయకుని స్థానం నాయకుడే ఉండేటట్లు విజ్ఞప్తి చేస్తూ, మరోసారి వారికి అభినందనలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః రఘువీరా రెడ్డి గారూ! హనుమంతుడు సంజీవని పర్వతం తెచ్చినట్లు మీరు  ఇట్లా పోయి అట్లా  ఆర్డర్స్ తెచ్చారట.

(సభ్యుల నవ్వులు)

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఇన్ని రోజులు మనకు నాయకుడు లేడంటే కొంత ఇబ్బందికరంగా ఉండేది.  ఖచ్చితంగా శ్రీ సి. రామచంద్రయ్యగారే సభానాయకులవుతారని నాకు ముందే తెలుసు.  అయితే అధికారికంగా  ప్రకటనచేయవలసిన అవసరమున్నది కాబట్టి ఇప్పుడు చేశారు.  అంతా ఊహించిన విషయమే ఇది.  మంచి వ్యక్తి నాయకుడుగా వచ్చినందుకు వారిని అభినందిస్తూ,  ఈ  సభా గౌరవాన్ని మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరుతున్నాను. గతంలో డా. కె. రోశయ్య గారు సభానాయకులుగా ఉండి మరింత ఉన్నత స్థానానికి వెళ్లడం జరిగింది. ఏదేమైనా,  రామచంద్రయ్యగారు ఈ సభ, సభ్యుల యొక్క గౌరవ ప్రతిష్టలు పెంచడానికి కృషి చేయాలని  తెలియచేస్తూ, అభినందిస్తున్నాను.

శ్రీ వై. శివరామిరెడ్డి ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా,  పెద్దలు శ్రీ సి. రామచంద్రయ్యగారు సభానాయకులు కావడం చాలా ఆనందించదగ్గ విషయం.  సీనియర్‌మోస్ట్ నాయకుడైనా ఇంతవరకూ ఎవరినీ దూషించకుండా, ఎవరి మనసూ నొప్పించకుండా అందరిలో మంచివాడుగా పేరు తెచ్చుకున్న వ్యక్తి.  అజాత శత్రువు.  ఇలాంటి వ్యక్తి సభానాయకులు కావడం హర్షించతగ్గ విషయం.  భవిష్యత్తులో మన సభలో అన్ని కార్యక్రమాలు మరింత హుందాతనంగా జరుగుతాయని ఆశిస్తూ, తప్పకుండా వారి నాయకత్వాన్ని అందరూ గౌరవిస్తారని భావిస్తున్నాను.  మంత్రివర్యులు శ్రీ ఎన్. రఘువీరారెడ్డి గారు కూడా వెంటనే  వెళ్లి ఈ నిర్ణయాన్ని తెలియచేసినందుకు వారిని కూడా అభినందిస్తున్నా ను.

మ.1.50

శ్రీ ఆర్.పద్మరాజు : అధ్యక్షా,  ఇంతకు ముందే గౌరవ ముఖ్యమంత్రిగారు యిచ్చిన ఉత్తర్వులను రాష్ట్ర  రెవెన్యూ శాఖా మాత్యులు  శ్రీ ఎన్.రఘువీరారెడ్డి గారు  చదివి వినిపించడం జరిగింది. మన శాసనపరిషత్తులో సభా నాయకుడిగా శ్రీ సి. రామచంద్రయ్యగారిని నియమించడం జరిగింది. ఇది చాలా సంతోషించదగ్గ విషయం. ఆయన చక్కని పార్లమెంటేరియన్ మరియు చాలా మంచి వ్యాఖ్యాత.  వారితో నాకున్న సంబంధం చాలా తక్కువైనా, వారిలో ఉన్నటువంటి ప్రగాఢమైన అవగాహన నన్ను ఖచ్చితంగా ఆకర్షించింది. పార్లమెంటు, శాసనసభ మరియు శాసన పరిషత్తుకు సంబంధించిన అన్ని వ్యవహారాలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి శ్రీ సి. రామచంద్రయ్యగారు. ఆయన బాగా చదువుకున్నటువంటి వ్యక్తి.

వారి నిరాడంబరత, సౌమ్యత, అనేక విషయాలపై వారి అవగాహన చూసి మేమెంతగానో ముగ్ధులయ్యాము. అన్ని విషయాలు కూడా కూలంకషంగా చర్చించి, అందరినీ సమదృష్టితో చూసి కాంగ్రెసు పార్టీకి, సభకు కూడా మంచి పేరు తెచ్చే వ్యక్తిగా ఆయనను నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను. రాబోయే రోజులలో శాసనపరిషత్తులో వారి మేధా సంపత్తిని రంగరించి ఈ సభను సమన్వయం చేయడంలో, అనేక విషయాలలో వారిచ్చే సూచనలు, సలహాలు శాసన పరిషత్తును మరింత విజయవంతంగా ముందుకు వెళ్లడంలో వారి పాత్ర ఉంటుందని ఆశిస్తూ వారికి నాహృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ఈ సభ పెద్దల సభ. ఈ హౌజ్‌కు మేము వచ్చినపుడు మాకు తమరు వ్రాసిన "Second Chamber of Legislature - A must" అనే పుస్తకం యివ్వడం జరిగింది. మేమందరం ఆ పుస్తకం చదివినపుడు ఏ స్టాండర్డ్స్ ఏ విధంగా ఉంటాయో మాకు అర్థమయ్యింది. ఈ సభ గందరగోళంగా ఉన్నప్పుడు, మీరు సభను నడిపించే విధానంలో చాలా హ్యూమరస్‌గా మరియు అవసరమయితే కఠ్ర పట్టుకుని నడిపించే విధానం కొనియాడదగిన విషయం. మీకు ఇంతవరకూ సహకరిస్తూ వస్తున్న లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గతంలో మంత్రిగా పనిచేసినటువంటి వ్యక్తి మరియు చాలా అనుభవశాలి అయిన శ్రీ దాడి వీరభద్రరావు గారు ఈ సభలో మీకు తోడుగా ఉండడం జరుగుతుంది. ప్రస్తుతం శ్రీ సి. రామచంద్రయ్యగారు He is a man with some standards and he has got wonderful knowledge in English language. మీరు అడిగిన వెంటనే ముఖ్యమంత్రిగారు, రెవెన్యూశాఖా మంత్రిగారు ఈ సభానాయకుడిగా శ్రీ సి. రామచంద్రయ్యగారిని నియమించడం, నిజంగా పార్లమెంటులో అనుభవం ఉన్న వ్యక్తి మన పెద్దల సభలో లీడర్ ఆఫ్ ది హౌజ్‌గా రావడం చాలా ఆనందించదగ్గ విషయం. రాబోయే కాలంలో నేను ఆశిస్తున్న విషయమేమంటే ఈ పెద్దల సభ ఇంకా గౌరవంతో నడవాలి. శాసనసభలో వీలుకాని, చర్చకు రానటువంటి విషయాలు, ప్రజా సమస్యలు ఈ పెద్దల సభలో చర్చించడం కోసం మీ ముగ్గురి సమన్వయంలో ఈ సభ విజయవంతంగా జరగాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ సింగం బసవ పున్నయ్య ( అసెంబ్లీ ) : అధ్యక్షా, శ్రీ సి. రామచంద్రయ్యగారు ఈ సభానాయకుడిగా రావడం చాలా సంతోషంగా ఉంది. దానికి సంబంధించి నేను ఆయనను అభినందిస్తున్నాను. నాకు మరో సంతోషకరమైనటువంటి విషయం ఏమిటంటే, ప్రోటెం ఛైర్మన్‌గా, శాసనపరిషత్తు సభ్యులుగా ఆయనతో ప్రతిజ్ఞ చేయించింది నేను. నేను ప్రతిజ్ఞ చేయించిన అలాంటి పెద్ద మనిషి ఈ సభానాయకుడిగా ఎన్నిక కావడం నాకెంతో ఆనందంగా ఉందని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ లక్ష్మి దుర్గేష్ ప్రసాద్ కందుల : అధ్యక్షా, మూడు దశాబ్దాల సుదీర్ఘమైనటువంటి రాజకీయ జీవితంలో పరిణతి చెందిన రాజకీయవేత్తగా ఎదిగిన శ్రీ సి. రామచంద్రయ్యగారు ఈ రోజు ఈ సభా నాయకుడిగా ఎంపిక కావడం, అత్యద్భుతమైనటువంటి కంఠం ఉన్న శ్రీ ఎస్.రఘువీరారెడ్డి గారు వెంటనే

వెళ్లి ఆ ఉత్తర్వులను తీసుకుని రావడం, ఆ విషయం మీ ద్వారా మేము తెలుసుకోవడం, అదే విధంగా మెటాలిక్ వాయిస్ ఉన్న శ్రీ సి.రామచంద్రయ్యగారు ఈ శాసన పరిషత్తు నాయకుడిగా ఈ సభకు మళ్లీ రావడం, శాసనసభలో శ్రీ ఎన్.రఘువీరారెడ్డి గారు, శాసన పరిషత్తులో శ్రీ సి. రామచంద్రయ్యగారు అన్నట్లుగా మంచి వాయిస్ ఉన్న వ్యక్తులు ఉండడమనేది ఒక ప్రత్యేకమైనటువంటి విషయంగా భావిస్తున్నాము. ముఖ్యంగా సభానాయకుడిగా శ్రీ సి. రామచంద్రయ్యగారికి ఈ సందర్భంగా ఒక్క విషయం మనవి చేయదలచుకున్నాను. ఈ సభ కొన్ని సందర్భాలలో సరైనటువంటి గౌరవాన్ని పొందలేకపోతుందనే ఒక అపప్రద ఉందనే విషయం వాస్తవం. మీరే ఆ విషయాన్ని చాలా సందర్భాలలో చెప్పారు.

Mr. CHAIRMAN: No, No.

శ్రీ లక్ష్మి దుర్గేష్ ప్రసాద్ కందుల : ఆ అపప్రదను అధిగమించడానికి మీరు చాలా ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలో మీకు వారు సహకరించాలనీ, రాబోయే రోజులలో పెద్దల సభ, పేరులో మాత్రమే పెద్దల సభగా కాకుండా ఆచరణలో కూడా పెద్దలసభగా ఉండడానికి మీకు సంపూర్ణమైన సహకారాన్ని సభానాయకులు అందించాలనీ, ఇక్కడ అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించడానికి ఆయన చొరవ తీసుకోవాలని తద్వారా ఆయన రాజకీయ పరిణతిని చూపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సభ యింకా హుందాగా ముందుకు వెళ్లాలి, మంత్రులకుగానీ, సభ్యులకుగానీ మన చర్చల ద్వారా ఈ పెద్దల సభ గౌరవం, స్టేటస్ పెరగాలని నేను చెప్పుకుంటూ వస్తున్నాను. ఈ సభకు గౌరవం తక్కువ ఉందని కాదు. ఈ సభకు ఉన్న గౌరవాన్ని యింకా పెంచమని నేను సభ్యులందరకీ చెబుతూ వస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఈ రోజు ఈ సభానాయకుడిగా ఎంపికైన శ్రీ సి. రామ చంద్రయ్యగారు సౌమ్యుడు, మంచి విద్యా వేత్త. ఒక ఆడిటర్ గా జీవితం ప్రారంభించి రాజకీయాలలోకి వచ్చి ఏ పార్టీలో ఉన్నా, ఆ పార్టీ కోసం కమిట్‌మెంట్‌తో పనిచేస్తూ, తాను చేస్తున్నటువంటి ఏ పనినైనా గత 30 సంవత్సరాలుగా ఎంతో బాధ్యతతో పనిచేస్తున్నటువంటి శ్రీ సి. రామచంద్రయ్యగారు ఒక పరిణతి చెందిన రాజకీయవేత్తగా ఎదిగారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఈ సభా నాయకుడిగా ప్రకటించడం చాలా అభినందించదగిన విషయం. నాకు గత పాతిక సంవత్సరాలుగా ఆయనతో అనుబంధం ఉంది. స్నేహానికి గానీ సమాజానికి గానీ చాలా విలువలతో కూడిన వ్యక్తి శ్రీ సి.రామచంద్రయ్యగారు. అటువంటి మంచి వ్యక్తిని ఈ రోజు ఈ సభా నాయకుడిగా నియమించినందుకు, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు.

మరియు సభ్యులందరికీ కూడా ముఖ్యమంత్రిగారి నిర్ణయాన్ని గౌరవించినందుకు వారి తరపున మరొక్కసారి సభకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI C. RAMACHANDRAIAH ( Assembly ) : Chairman Sir, I am very much happy. Moreover, I think today it's a memorable day in my life. At present, I am honestly saying that today I am very much happier than I took charge of the Ministry. Winning the laurels of all the Hon'ble Members of this august House irrespective of their Party affiliations. It's a very unusual privilege that has been conferred on me. I bow down my head to all the Hon'ble Members who have showered applauds. I may not be that much competent than my predecessors who have occupied this position earlier. But, still I will try to live-up to the expectations of all the Hon'ble Members and all the Hon'ble Members have been appreciated across their parties. Especially, Leader of the Opposition is my friend, but he is in opposition. I had the experience of being a parliamentarian for 10 ½ years and I will try to uphold the dignity of the august House with the co-operation of all the Hon'ble Members and as usual I will be more impartial in addressing all the issues. With the kind cooperation of all the Hon'ble Members and as per the people's expectations we will carryout the proceedings of this august House very smoothly and effectively. Lastly I would like to convey my thanks to the Hon'ble Chief Minister, Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council for nominating me as Leader of the House. While, discussion is taking place my colleague Sri N. Raghuveera Reddy, Minister for Revenue gone to the Andhra Pradesh Legislative Assembly and obtained a copy of letter from the Hon'ble Chief Minister. At last I am very much thankful to each and every Member of this August House.

MR.CHAIRMAN: I wish you all the best in your new assignment.

మ.2.00

శ్రీ వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ ః అధ్యక్షా, రఘువీరారెడ్డిగారిని ఏమి అడిగినా నేను రెడీ... రెడీ... ఎవరెడీ బ్యాటరీ అని చెప్పడం జరుగుతోంది. మద్యం మాఫియా లోతుల్లోకి చర్చ వెళ్తుంటే చాలా చక్కగా విషయాన్ని దారి మళ్ళించడం మా రఘువీరారెడ్డిగారి జాణతనం. ఏది ఏమైనా హౌజ్ లీడర్ రామచంద్రయ్యగారికి మేము కూడా అభినందనలు తెలియజేస్తున్నాము. ఏమైనా ఆయన మా తెలుగుదేశం పార్టీ ప్రోడక్ట్.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః మీ నాయకుడే మా ప్రోడక్ట్.

శ్రీ వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ ః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో, మంత్రుల గుండెల్లో నిద్రపోతానని మా చంద్రబాబు గారు అప్పుడప్పుడు అంటుంటారు. ఆయనెట్లా నిద్రపోతారా అని నాకు అనుమానం వచ్చేది. అయితే ఇప్పుడు స్పష్టంగా తెలుస్తోంది. ఏం మాట్లాడినా వాళ్ళు ఉలిక్కిపడి ఆయన పేరు ఎత్తుతుంటారు.

రాజకీయ వ్యవస్థ, అధికార వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థ, రాజకీయ నాయకులకు ఇవాళ సమాజంలో విలువ లేకుండా పోయింది. రాజకీయ నాయకులకు మద్యం వల్ల విలువలేకుండా పోయింది. ఉత్తరాంధ్ర జిల్లాలకెళ్తే తెల్లకార్డు ఉండి, పూరిగుడిసెల్లో ఉన్న వాళ్ళు కూడా కోటి, రెండు కోట్ల రూపాయలు పెట్టి మద్యం షాపులు పాడుకున్నారు. ఇది ఎలా సాధ్యమవుతుంది? ఇవన్నీ కూడా ప్రజల దృష్టిలో మనల్ని చులకన చేస్తున్నాయి. మనం ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్నదీ, లేనిదీ, కొలమానంగా తీసుకోవడం జరుగుతోంది. ఇవన్నీ అడుగుతుంటే మా మిత్రులు భానుగారు లాంటి వాళ్ళు మీరెందుకు మద్యనిషేధం ఎత్తి వేశారని అడగవచ్చు. అవును, మేము నియంత్రించకపోవడం వల్ల ఎత్తివేశాము. మీరు అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలైనందున మీరైనా చేయాలి కదా? మీ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో కూడా ఉంది. మీరైనా నియంత్రించవచ్చు కదా అని మేము అడిగితే, మీ తెలుగుదేశం పార్టీ వాళ్ళు కూడా చేస్తున్నారని శివరామిరెడ్డిగారు లాంటి వాళ్ళు అంటున్నారు. అవును చేస్తున్నారు. అన్ని పార్టీల వాళ్ళు ఉన్నారు. ఎవరు తప్పుచేసినా సరే ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలి. ఆ అధికారం ఈ రాష్ట్ర ప్రజలు మీకు అప్పజెప్పారు. ఎలుక మీద, పిల్లమీద చెప్పి తప్పించుకోవడం తప్పు అని మీకు స్పష్టంగా చెప్తున్నాము. ఆ రకంగా కఠినమైన చర్యలు తీసుకోకపోతే దోషి, ముద్దాయి రెండూ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వమే అవుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు కనుక ఎ.సి.బి రిపోర్టును బయటపెట్టాలి. ఇందులో ఉన్న దోషులందర్నీ కూడా కఠినంగా శిక్షించాలని చెప్పి మా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది.

చివరగా వైన్ మాఫియా, మద్యం మాఫియా, మద్యం సిండికేట్లు గురించి చెప్పాలంటే, ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వైన్ మాఫియా, మైన్ మాఫియా, ల్యాండ్ మాఫియా, శ్యాండ్ మాఫియాలే పరిపాలన చేస్తున్నట్లుగా ఉంది. వీటన్నింటికీ తల్లి వేరు అంటే మదర్ మాఫియా కాంగ్రెస్ మాఫియా. ఈ కాంగ్రెస్ మాఫియాను రూపుమాపితేనేగానీ వైన్ మాఫియా, మైన్ మాఫియా, ల్యాండ్ మాఫియా, శ్యాండ్ మాఫియాలు రూపుమాపబడవని స్పష్టంగా తెలియజేస్తున్నాను. మొత్తంగా ఈ కాంగ్రెస్ మాఫియాను ప్రజలు బంగాళాఖాతంలో కలిపే రోజు వస్తుంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీ టి.భాను ప్రసాదరావు, శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామిరెడ్డి తదితర సభ్యులందరూ లేచి నిలబడి అభ్యంతరం వ్యక్తం చేశారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఈ మాఫియాలకన్నింటికీ కూడా మూలం తెలుగుదేశం పార్టీనే. ఆ మూలాన్ని పెకలించడంలో మా శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాము. ఈ రాష్ట్రంలో దొంగ సారాయి అమ్ముతున్న మా పార్టీ నాయకులని చెప్పి రాష్ట్ర శాసనసభలో లిస్ట్ పెట్టిన చరిత్ర

తెలుగుదేశానికి ఉంది. ఏం యాక్షన్ తీసుకున్నావని అప్పుడు ప్రశ్నిస్తే నేను టికెట్స్ ఇస్తాను నువ్వు ఓడించమన్నాడు.

మద్యం ముడుపుల వల్ల రాష్ట్రానికి రావలసిన ఆదాయం రు.600 కోట్లు దెబ్బతిందని విజిలెన్స్ రిపోర్టు ఇస్తే అప్పటి ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. నారా చంద్రబాబునాయుడుగారి సంతకం కూడా ఉంది. అప్పుడు విజిలెన్స్ రిపోర్టును ఒప్పుకుని ఏమి చర్యలు తీసుకున్నారు?

(అంతరాయం)

(సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు, శ్రీ జల్లి విల్సన్‌లు మాట్లాడడానికి అవకాశమివ్వమని కోరసాగారు)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మిగిలిన పార్టీలు కూడా మాట్లాడితే అయిపోతుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ఎక్సైజ్‌కు సంబంధించిన కుంభకోణాలు, దాడులు, సిబిఐలు, ఏసిబిలు అనే దానిమీద.......

మిస్టర్ ఛైర్మన్ ః ఏదైనా సూచన చేయండి. Mr. Chandrasekhar Rao, you come with a constructive direction or a suggestion.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః అధ్యక్షా, మీరు ఎప్పుడూ నాలుగు నిమిషాల సమయమిస్తే రెండు నిమిషాలలోనూ, రెండు నిమిషాల సమయమిస్తే ఒకటిన్నర నిమిషంలోనూ మాట్లాడడం ముగించాను. దయచేసి నన్ను అలౌ చేయండి. నాకు ఎక్కువగా మాట్లాడే అలవాటు లేదు.

ఎ.సి.బి కారణంగానైనా, మరే కారణంగానైనా సరే ఈరోజు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులందరి నిజాయితీ, వారి స్థాయి మీద తీవ్రమైన మచ్చ పడిన నేపథ్యంలో ఎ.సి.బి నివేదికలు రాకముందు కూడా విజిలెన్స్ శాఖ ద్వారా ప్రభుత్వానికి సమాచారం అంది ఉండాలి. కానీ ఎ.సి.బి ద్వారానే విషయాలు ప్రభుత్వానికి తెలిసాయంటే, ఈ ప్రభుత్వం కళ్ళు మూసుకుని ఎ.సి.బి ద్వారానే పరిపాలన చేస్తున్నట్లు భావించాల్సిన పరిస్థితి వస్తోంది.

నిజాం పరిపాలన ప్రాంతంలో మద్యం పాలసీ అంటే కల్లు వ్యాపారానికి సంబంధించినదే గానీ బ్రాందీ, బీరుకు సంబంధించిన వ్యాపారం కాదు. కల్లు, కల్లు మీద ఆధారపడిన సొసైటీలు, కల్లు కార్మికుల జీవనానికి సంబంధించిన వాటిని పూర్తిగా బలి చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. బీర్లు,

బ్రాందీలు, మిగతా విషయాలతో కాకుండా, కల్లు మీద, కల్లు వ్యాపారం మీద, కల్లు గీసే దాని మీద, కల్లు సొసైటీల ద్వారా ఉన్నటువంటి లక్షలాది మంది జీవనాధారం, వ్యాపారం, వృత్తి కాపాడడానికి నూతన మద్యం పాలసీలో చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు కూడా బడ్జెట్‌కు సంబంధించి సమాధానం చెప్పినప్పుడు 'నీరా' అనే దానిని తయారుచేసి, పరిశ్రమ చేసి మద్యంలో భాగంగానే తీసుకువస్తామని చెప్పడం జరిగింది. మద్యం పాలసీ అంటే సిండికేట్లు, ఎ.సి.బిలే కాదు, ఈ వృత్తి మీద ఆధారపడిన వారు ఎవరైతే ఉన్నారో వారి భవిష్యత్తుకు సంబంధించిన విషయాల మీద కూడా సరియైన దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులు ఇంకొక మంత్రి మీద ఆరోపణలు చేస్తున్నపుడు, లేదా దినపత్రికలలో హెడ్‌లైన్స్‌లో మంత్రులు, వారి బంధువులకు చెందిన వ్యాపారాలు, లైసెన్స్‌లు, కాంట్రాక్టులకు సంబంధించినవి వచ్చినపుడు ప్రజలలోనైనా, సభలలోనైనాగానీ వాటికి సరియైన సమాధానం చెప్పాలి. లేకపోతే ఆరోపణ రుజువు అయ్యేంతవరకు ''మేము పక్కకు కూచుంటున్నాము ఇది తప్పుడు ఆరోపణ'' అని చెప్పే పద్ధతి అయినా ఉండాలి. చిన్న ఘటన జరిగితేనే రాజీనామా ఇచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రిగారులాంటి వారు కాంగ్రెస్ పార్టీ చెందిన వ్యక్తి. భారతదేశంలో మంత్రుల నైతిక విలువలకు ఉదాహరణగా లాల్ బహదూర్ శాస్త్రిగారిని చెప్పుకుంటారు. అటువంటి చరిత్ర కలిగిన పార్టీ అధికారంలో ఉంటూ, ప్రభుత్వాన్ని నడుపుతూ, ఎనిమిది మంత్రుల పేర్లు, అనేకమంది ఎం.ఎల్.ఏల పేర్లు బయటికి వస్తే, కోర్టులో రుజువైతే, చార్జిషీటు పెడితే అప్పుడు రాజీనామా చేస్తామని అంటే, వాళ్ళ చరిత్రను వాళ్ళే తక్కువ చేసుకునే విధంగా, వాళ్ళ కీర్తిని వాళ్ళే తక్కువ చేసుకునే విధంగా ఉంది.

మ. 02.10

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అసలు ఈ మద్యం వ్యాపారం విచ్చలవిడిగా పెరిగిపోతోంది. అసలు ఏ గ్రామానికి వెళ్ళినా ఉదయం పూట చాయ్ కన్నా మద్యాన్నే తీసుకునే వారు ఎక్కువ అయిపోయారు. సాధారణంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోనే మద్యాన్ని నియంత్రిస్తామనీ, కాలక్రమేణా తగ్గించడానికి ప్రయత్నిస్తామని చెప్పినప్పుడు చాలామంది సంతోషపడ్డారు. కానీ క్రమేణా మద్యం వ్యాపారం పెరుగుతోంది తప్ప తగ్గడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 1999లో రూ.2,583 కోట్ల మద్యం వ్యాపారం ఉంటే, అది ఈ రోజు సుమారు రూ.15,000 కోట్లు వరకూ ఆదాయం వస్తోందని లెక్కలు చెబుతున్నాయి. ఆ లెక్కలే కాకుండా ఈ సంవత్సరం సుమారు మూడున్నర కోట్ల విలువైన మద్యాన్ని తయారు చేయాలనీ, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 30 శాతం ఎక్కువగా అదనపు మద్యాన్ని తయారు చేయాలని ప్రభుత్వమే ఒక జీ.వో.ను ఇచ్చింది. ఇది చాలా దారుణమైన విషయం. మా బాధ

ఏమిటంటే, మద్యాన్ని క్రమేణా తగ్గించడానికి బదులు పెంచే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇది చాలా ఆందోళనకరమైన విషయం. అదేవిధంగా, ప్రభుత్వం 1544 కేసులను ఎం.ఆర్.పి. రేట్లకు ఎక్కువ అమ్మినవారి మీద కేసులు పెట్టారు. కానీ, ఏ ఒక్కరి పైనా తగిన చర్యలు తీసుకోలేదు. అంటే, 1544 కేసులు పెడితే, ఒకరి మీద అయినా చర్య తీసుకోవాలి కదా. అంటే, మద్యం మాఫియాకు సంబంధించి, ఎక్సైజు శాఖకు ఎంత బలంగా సంబంధాలు, ఏ విధంగా, ఎంత బలంగా ఉన్నాయో, ప్రభుత్వ సంఖ్యలను బట్టి అర్ధమవుతోంది.

మరొక విషయం ఏమిటంటే, ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని కాపాడాలి. కానీ, పేదల ఆరోగ్యాన్ని కాపాడకుండా, మద్యం వ్యాపారం మీదనే ఆదాయ వనరుగా చూసి, దాని మీదనే ప్రభుత్వ సంక్షేమ పథకాలని అమలు చేస్తామనే ఆలోచన మంచిది కాదు. అటువంటి ఆలోచనను ఉపసంహరించుకోవాలి. మద్యం ఆదాయాన్ని వాడడమనేది మంచిది కాదు. కాబట్టి ప్రభుత్వం ఆ విధమైన ఆలోచన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా, మద్యపాన నియంత్రణా పద్ధతులను పాటించాలి. ప్రజలను చైతన్యవంతులను చేయాలి. కానీ, వారిని చైతన్యవంతులను చేయడం లేదు. ఇప్పటికైనా వారిని చైతన్యవంతులను చేసి, తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సంస్థలు అందరూ ఐక్యంగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళే చొరవను ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను.

మరొక విషయం ఏమిటంటే, కల్లు గీత కార్మికుల వృత్తి దివాళా తీస్తున్నది. ఈ వృత్తి పెరిగిపోతోంది. అందుకే లక్షలాది మంది వృత్తి దారులు ఈ కల్లును నమ్ముకుని, ఆ కల్లు మీద జీవిస్తున్న పరిస్థితి కన్పిస్తున్నది. కాబట్టి అటువంటివారికి ప్రోత్సాహాన్ని ఇస్తూ, తగిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా, సారాని నియంత్రిస్తూ, కల్లు వృత్తిని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, ఆ విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ఎక్సైజ్ పాలసీకి సంబంధించి ప్రభుత్వం తన చేతులు, కాళ్ళను తానే కట్టేసుకునేటటువంటి ఒక విషాదకరమైన పరిస్థితిలో ఉంది. ఒక ప్రక్క మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆధారంగా బడ్జటును తయారు చేసుకుంటూ, రెండవ ప్రక్క ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఒక మంచి లక్ష్యం తమకు ఉన్నదని చెప్పుకోవడమనేది ప్రజలను మోసం చేయడమే కానీ, వేరొకటి కాదు. మద్యపాన నిషేధమనే ఆలోచనను మొదటగా నిర్ణయించి, దాని ఆధారంగా మద్యపానాన్ని డిస్కరేజ్ చేసే విధానాన్ని రూపొందించేలాగా బడ్జెటు ఉండాలి. మనం బడ్జెట్ సెషన్స్‌లో గత సంవత్సరం కంటే, మద్యం అమ్మకాల పెంపునకు టార్గెట్లు పెట్టుకుని, బడ్జెటులో అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎక్కువగా చూపించుకుని, మేము మద్యం పాలసీని అనౌన్స్ చేస్తున్నాము, దీని ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని

కాపాడతామంటే, it is a misleading direction. ఈ ఎక్సైజ్ పాలసీ ఏదైతే ప్రకటించారో అది ప్రజలను మభ్యపెట్టేదిగా ఉంది, దానిని మేము పూర్తిగా తిరస్కరిస్తున్నాము.

(అంతరాయం)

SRI REDDIVARI REDDAPA REDDYn (Nominated) : Chairman Sir, first of all we have to congratulate the Government for giving freedom to liquor agencies to export by syndicate. Because, no Government will do that since these syndicate mafia have been there since long time. నేను 1980లో సర్వీసులో ఉన్నప్పుడు కూడా ఈ మామూళ్లు, పర్సెంటేజులు ఉన్నాయి. కానీ, ఈ ప్రభుత్వానికి ధైర్యంగా స్వేచ్ఛ ఇచ్చి, ఆ ఏసిబికి ఎక్స్‌పోజ్ చేయడమూ, నూతన పాలసీకి పునాదులు వేసింది. అంతవరకూ మనం దీనిని అభినందించాలి.

(సభ్యుల చప్పట్లు)

ఎవరో కొందరు వ్యక్తుల పేర్లు చెప్పుకుంటూ, మీరు చేశారు, మేము చేశారు అంటే, కాంగ్రెస్‌లో ఉన్నప్పుడూ సిండికేట్లు, మాఫియాలు ఉన్నాయి. కాంగ్రెస్‌లో కూడా సిండికేట్లు, మాఫియాలు కంటిన్యూ అవుతున్నాయి. కానీ, ఈ ముఖ్యమంత్రి ఆ ఏజన్సీలకు స్వేచ్ఛను ఇచ్చి, ఇప్పుడు Now, the ACB Department is under the control of GAD. The G.A.D. is under the control of the Hon'ble Chief Minister. If the Hon'ble Chief Minister wants to suppress the liquor mafia he could have been done it. But, this would never been exposed. Today, Andhra Pradesh Government has laid the foundation for new Excise Policy that would bring institutional changes and permanently do away with all the business of M.R.P. and Belt Shops. Definitely, the Hon'ble Minister will come with a new policy with the earliest and we have to appreciate the Government for that. Further, we have to appreciate the ACB Officials of the State who have done wonderful and also impartial job. The liquor syndicates are not confined to a particular party. Secondly, we are the Law makers in the Legislature. We have to talk in the Legislative Assembly and also in the Legislative Council. We have to talk as a Law makers but, not as a ignorant people. రిమాండు రిపోర్టులో మినిస్టరు

పేరు ఉందని మనం ఎంతో సమయాన్ని వృథా చేశాము. What is the Remand Report Sir ? రిమాండు రిపోర్టులో మినిస్టరు పేరు ఉందంటే, the Remand Report is an application submitted to the Magistrate by producing the accused asking him to send him to the Judicial Custody for remand or to the Police custody for remand, so as to interrogate the accused person. We are saying that in the Remand Report the Minister name is there. It means Minister is already arrested and you are producing him before the Magistrate. In the Remand Report along with it they will furnish all the documents including documents of the accused where they will mention 101 names. The confession made by the accused before the Police Officer is not admissible evidence. Even if accused made an admission before the Magistrate, that is not admissible. There was a provision in the law that the accused again goes back to the Hon'ble Court with clean hands. Therefore, we are making fools of ourselves. When we talk of something we should talk with some bona fide facts and figures and we should fully inform what is in the Remand Report. Therefore, in the new Excise Policy, my appeal to the Government through you is that, Sir we are bringing institutional changes those are permanent in nature and we can say goodbye to the MRP and Belt Shops. Therefore, retail business also should go into the Government. It should not be in the liquor shops. మనం రిమాండు రిపోర్టులో మినిస్టరు పేరు ఉందనడమో, లా మేకర్సుగా ఉండి, ఈ లిక్కర్ షాపులన్నీ కూడా రిటైలు బిజినెసును గవర్నమెంటు టేకోవర్ చేసి, గ్రాడ్యువల్‌గా ఈ షాపులన్నింటినీ తగ్గిస్తూ, అదేవిధంగా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలి. Sir, most important aspect is mobilization of the poor people, mobilization of the Weaker Sections against the consumption of the liquor. We can compromise on some welfare measures but, we should not compromise on this policy of educating the people to wean away from the policy of consumption of liquor. Chairman Sir, I thank you very much for giving me this opportunity.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః అధ్యక్షా, ఏసిబివారు ఒక సర్‌ప్రైజు చెక్ ద్వారా కరీంనగర్‌లో ఒక వారంలో క్రెడిబుల్ ఇన్ఫర్‌మేషను ద్వారా రైడ్ చేసి, సుమారు రూ.3,62,640లను పట్టుకోవడం జరిగింది. ఎన్‌ఫోర్సుమెంటు వింగ్, ఎక్సైజు డిపార్టుమెంట్ వారు, వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించకుండా, మద్యం సిండికేట్ల ద్వారా రాష్ట్రంలో ఎం.ఆర్.పి. రేట్ల ప్రకారం అమ్మకుండా, ఎక్సైజు చట్టాలను వైలైట్ చేసి, అపహాస్యం చేస్తున్నాయనీ, ఆ రోజున పట్టుబడ్డటువంటి టీముల ద్వారా ఇంటరాగేషన్‌లో తెలుసుకున్న తరువాత, రాష్ట్రం మొత్తం మీద కూడా వీటన్నింటినీ చెక్ చేయడం జరిగింది.

*మ.2.20*

ఆ విధంగా రాష్ట్రం మొత్తం చెక్ చేసి, ఈ బలమైన సిండికేట్ల ఆక్షన్‌లో కానీ, ఆ తరువాత ఎం.ఆర్.పి వయోలేషన్ విషయంలో కానీ, ఎవరెవరికి ఎంతెంత బ్రైబ్స్ ఇచ్చారో ఆ ఎంట్రీలను బేస్ చేసుకొని రికార్డులు మొత్తం సీజ్ చేసే పరిస్థితి ఉంది. ఈ సందర్భంలో ఖమ్మంలో రామక్రిష్ణ అనే వ్యక్తి ఒక కన్ఫెషనల్ స్టేట్ మెంట్ ఇవ్వడం, అతన్ని అరెస్టు చేయడం, ఇవన్నీ జరిగిన పరిస్థితుల్లో, కన్ఫెషన్ రిపోర్టుకు, రిమాండ్ రిపోర్టుకు, ఎఫ్.ఐ.ఆర్‌కు తేడా తెలియకుండా పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా కొంత చర్చ కౌన్సిల్‌లో, అసెంబ్లీలో కూడా జరిగింది. ఈ ప్రభుత్వానికి, మన ముఖ్యమంత్రిగారికి నూటికి నూరు పాళ్ళు చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఈ కేసు ఇక్కడ దాకా వచ్చింది. వారికే చిత్తశుద్ధి లేకపోయినట్లయితే కరీంనగర్‌లో కేసు జరిగినపుడే, నాలుగు గోడల మధ్యలోనే సమసి పోయేది. మంచి లిక్కర్ పాలసీ ఇవ్వాలని ప్రభుత్వానికి ఉంది. ఇటువంటివి అరికట్టాలనే ఉద్దేశ్యంతోనే, ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి ఫ్రీ హ్యాండు ఇవ్వడం జరిగింది. అందువల్ల రాష్ట్రం అంతా నిర్భయంగా వారు దాడులు చేసే పరిస్థితి వచ్చింది. ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసిన తరువాత, ఎవరు బాధ్యులో తేలినపుడు, పార్టీలకు, పదవులకు అతీతంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

తెలుగుదేశం పార్టీ సభ్యులు తప్ప మిగిలిన గౌరవ సభ్యులందరూ కూడా వారియొక్క చక్కని సూచనలను ఇచ్చారు. కల్లుగీత కార్మికుల విషయాన్నికూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి, ఎక్సైజ్ పాలసీని తయారు చేసేటప్పుడు, గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సూచనలను పరిగణలోనికి తీసుకొని రాష్ట్రంలో మంచి ఎక్సైజ్ పాలసీని తీసుకువస్తామని తెలియచేస్తున్నాను. అసెంబ్లీలో, కౌన్సిల్‌లో ఇదే రకమైన చర్చ ఉంది. పెద్దల సభ కాబట్టి కౌన్సిల్‌లో తెలుగుదేశం పార్టీ స్టాండ్ డిఫరెంటుగా ఉంటుంది అనుకున్నాను. ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా తిట్టుకుంటూ బతకడమే తప్ప ఇది చేశామని చెప్పుకునే పరిస్థితి వారికి లేదు. ఎంత సేపూ ఇంకొకరిని తిట్టి బ్రతికే పరిస్థితి బాగా నేర్చుకున్నారు. 'ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేయడం మా జన్మ హక్కు, అన్నం తినడం మీ తప్పు' అనే సిద్ధాంతాన్ని, అలవరచుకొని, నరనరాల్లో జీర్ణించుకొని పనిచేస్తున్నటువంటి పార్టీ అది. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలకు గానీ,

ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ వారి చర్యలకు గానీ, మంచి సలహాలు ఇచ్చి ముఖ్యమంత్రిగారిని అభినందిస్తారు అనుకున్నాను. ఎందుకంటే మద్యం మాఫియా సిండికేట్లు చాలా బలమైనవి. ఇందులో అన్ని పార్టీలవారు, అన్ని రకాల వ్యక్తులు ఉన్నారు. సమాజంలో ఉన్నటువంటి కొన్ని శక్తులు వారు చేసే అసాంఘిక కార్యక్రమాలకు రాజకీయ పార్టీలను అడ్డం పెట్టుకోవడం ఇప్పుడు కాదు, మొదటి నుంచీ జరుగుతున్న విషయం. పేపర్లో ఇచ్చారని. . . ఒకప్పుడు కుళాయి చిట్టి అనే వ్యక్తి రెవెన్యూ మినిస్టరుగారి ఊరికి వస్తున్నారని డి.ఎల్.రవీంద్రారెడ్డిగారు అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారని, ఆ వ్యక్తిని రాజీనామా చేయించారు. కానీ తెలుగుదేశం గవర్నమెంటు రాగానే కుళాయి చిట్టిని, శ్రీశైలం దేవస్థానానికి ఛైర్మన్‌ని చేశారు. ఇవన్నీ కూడా నీతులు చెప్పడానికే తప్ప ఆచరించడానికి లేనట్లు ఉంది. ఎక్సైజ్ మినిస్టరుగారు ఖమ్మం వస్తుంటే, ఒక ఎడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారని. కృష్ణమోహన్ కానీ, దొంగనోట్ల రామకృష్ణగౌడ్ గానీ. . . వీరందరినీ భుజాల మీద చేతులేసుకుని తిరిగినపుడు అప్పుడొక నీతి చెపుతున్నారు, ఇప్పుడొక నీతి చెపుతున్నారు.

గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సూచనలను దృష్టిలో పెట్టుకొని కొత్త ఎక్సైజ్ పాలసీని ఈ రాష్ట్రంలో చాలా పకడ్బందీగా తీసుకువస్తామని మీ ద్వారా సభకు తెలియచేస్తూ, ఎసిబి రిపోర్టులో ఉన్న వ్యక్తులు ఎవరైనా, ఎంతటివారైనా, కోర్టు నుంచి తుది తీర్పు వెలువడగానే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు ఈ సభకు చెప్పమన్నారు అధ్యక్షా.

MR. CHAIRMAN: Now the House is adjourned to meet tomorrow at 10.00 a.m.

(Then the House adjourned at 02:28 P.M., to meet again at 10.00 A.M., On Wednesday, the 21st March, 2012.)